




సిపిఎం సమర భేరి

నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తూ సమరభేరీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం 31వ డివిజన్‌లో స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ 4వ తేదీ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం సమరభేరి ర్యాలీ, కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. కార్పొరేషన్ లోని 31 డివిజన్లో ప్రజా సమస్యలపై సంతకాలు సేకరణ, ప్రజా సమస్యలపై అర్జీలు వ్రాయిస్తూ వాల్ పోస్టర్లు అంటిస్తున్న కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కరెంట్ బిల్లులు దగ్ధం చేయటం జరిగింది. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి. రూరల్ కార్యదర్శి వర్గ, సభ్యులు కొండా ప్రసాద్. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎం సుధాకర్. ఎస్.కె మున్వర్. ఎం మనీ. వాక్మెన్. ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.



టిడిపిలో నిశ్శబ్ద యుద్ధం..!

టిడిపిలో నిశ్శబ్ద యుద్ధం కొనసాగుతోంది. యువగళంతో ఉత్సాహంగా కనిపించిన ఆపార్టీ నేతలు ఇప్పుడు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంగా కనిపిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉదయగిరి, కావలి, సూళ్లూరుపేట, వెంకటగిరి, కోవూరు నియోజకవర్గాల్లో టిక్కెట్లు కోసం కసరత్తు సాగుతోంది. ఇటీవల వైసిపి నుంచి వచ్చిన నేతలు అధికారికంగా పార్టీలో చేరలేదు. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రెండున్నర నెలలుగా పార్టీ కార్యాలయానికి దూరంగా ఉంటున్నారు. అనారోగ్య సమస్య ఉన్నప్పటికీ ఇదే కారణం కాదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయిలో నాయకులు కలిసి పనిచేస్తున్నారనే భావన కలగడం లేదు. ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అమెరికా వెళ్లారు. ఈనెల 6న జిల్లాకు రానున్నారు.

- ◆యువగళంతో ఉత్సాహం
- ◆నేడు అన్ని నియోజకవర్గాల్లో నిరుత్సాహం
- ◆ అజీజ్ పార్టీ ఆఫీసుకు దూరం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో నేతలు, కార్యకర్తల్లో నిరుత్సాహం కనిపిస్తోంది. ఇటీవల ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో నేతలంతా కలిసి పనిచేశారు. సుమారు నెలరోజుల పాటు సాగిన పాదయాత్రలో ఆపార్టీకి మంచి మైలేజ్ వచ్చింది. వైసిపి నుంచి వచ్చిన వెంకటగిరి,నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్ఎలు ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు టిడిపికి దగ్గరయ్యారు. పార్టీలో అధికారికంగా చేరలేదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయగిరి, కావలి, సూళ్లూరుపేట, వెంకటగిరి, కోవూరు నియోజ కవర్గాల్లో అభ్యర్థుల విషయం కొలిక్కిరాలేదని తెలుస్తోంది. ఉదయగిరిలో టిడిపి టికెట్ కోసం పోటీ నెలకుంది. మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కాకర్ల సురేష్ తమదంటే తమదేనంటున్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డితో ఆయన సోదరులు మాట్లాడారనే ప్రచారం సాగుతోంది. రాజారెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడవద్దని, మౌనంగా ఉండాలని రాజీ చేశారని ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో కావలి ప్రాంతానికి చెందిన కావ్య కృష్ణారెడ్డి తాను ఉన్నానంటూ కార్యకర్తలకు చెబుతున్నారు. ఇక్కడ ఎవరికి వారే అన్నట్లు నడుస్తున్నారు. కావలి నియోజకవర్గంలో ఎం. సుబ్బానాయుడు, కావ్యకృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్ రంగంలో ఉన్నారు. ఎవరికి వారు తామే అభ్యర్థులమంటూ



అబ్దుల్ అజీజ్



టిడిపి కార్యాలయం...

ప్రచారం చేసుకుంటున్నారు. యువగళంలో భారీ ఏర్పాట్లు చేసిన నేతలు ఇప్పుడు స్తబ్దతగా ఉన్నారు. ఆత్మకూరు యువగళంలో ఉత్సాహంగా పాల్గొన్న ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తుతం మౌనంగా ఉన్నారు. అక్కడ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఆయన రావడంతో ఎప్పటి నుండో పార్టీలో ఉన్న నేతలు గుంభనంగా ఉన్నారని తెలుస్తోంది. సూళ్లూరుపేట అభ్యర్థి విషయంలోనూ పలుపేర్లు ముందుకు వస్తున్నాయి. దీనిపైనా ఆపార్టీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. తమకెందుకులే అన్నట్లు అక్కడ నేతలు, కార్యకర్తలున్నారు. వెంకటగిరిలో మాజీ ఎంఎల్ఎ కె. రామకృష్ణ తనదే టిక్కెట్ అంటుండగా, ప్రముఖ వ్యాపారవేత్త , మైనార్టీ నేత తాను రంగంలో ఉన్నానని ప్రచారం చేసుకుంటున్నారు. ఐదు నియోజకవర్గాల్లో టిడిపిలో స్పష్టత కనిపించడం లేదు. అందుకే నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంగా కనిపిస్తున్నారు. నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ, సర్వేపల్లి, గూడూరు, నియోజ కవర్గాల్లో ఆయా ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అమెరికా వెళ్లారు. ఈనెల 6న జిల్లాకు రానున్నారు. వచ్చిన తర్వాత అందరినేతలను కలుపుకుపోతారని ఆపార్టీ నేతలంటున్నారు.

అజీజ్ పార్టీ ఆఫీసుకు దూరం...!

టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ టిడిపి పార్టీకి రెండున్నర నెలల నుంచి దూరంగా ఉన్నారు. యువ గళంకు ముందునుండే ఆయనకు అనారోగ్యం సరిగా లేదు. చెన్నైలో చికిత్స చేయించుకున్నారు. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీలోకి రావడం.. ఆయనకు టికెట్ ఆశ పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఉన్న నేతలంతా ఇప్పుడు శ్రీధర్‌రెడ్డితో తిరుగుతున్నారు. ఆరోగ్యం కుదుటపడినా జిల్లా పార్టీ కార్యాలయానికి రావడం లేదు. ఈ పరిణామాలను వైసిపి తనకు అను కూలంగా మార్చుకుంటుంది. అజీజ్‌తో మాట్లాడ తున్నామని, తమ పార్టీలో చేరతారని ప్రచారం చేస్తున్నారు. జిల్లా నేతలతోనూ అంటీ అంటనట్లు ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల జిల్లాకు వచ్చిన చంద్రబాబునాయుడు అజీజ్ ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి పి. నారాయణ అజీజ్‌ను జాగ్రత్తగా పట్టుకొస్తున్నారని తెలుస్తోంది. ఆదివారం నెల్లూరు నగరంలో జరిగిన సమావేశానికి నారా యణతో కలిసి అజీజ్ పాల్గొన్నారు. రాజకీ యాల్లో ఎప్పుడు ఏదైనా జరగొచ్చు. అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే వరకు ఆపార్టీలో నిరుత్సహం కొనసాగుతుందని తెలుస్తోంది.



విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి

విద్యుత్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విద్యుత్ కొరతపై ప్రతిపక్ష టిడిపి తప్పుడు ప్రచారాలు చేస్తోందని వ్యవ సాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తోటపల్లిగూడూరు మండలం మండపం పంచాయ తీలో విద్యుత్ ఉపకేంద్రానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత ఏర్పడితే ప్రత్యేకించి ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే విద్యుత్ కొరత వున్నట్లు టిడిపి రాద్ధాంతం చేస్తోందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో లో వోల్టేజి సమస్యలతో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్న మంత్రి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. నూతన సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల మండపం చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగు పడుతుందన్నారు. ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పిటిసి శేషమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, గంజి నీలమ్మ, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, సహకార బ్యాంక్ చైర్మన్ కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి, మాజీ జడ్పిటిసి చిరంజీవి గౌడ్‌టంగుటూరు పద్మనాభ రెడ్డి, దయాకర్ గౌడ్ జిల్లా పంచాయతీ ఆఫీసర్ సుస్మిత రెడ్డి, ఎంపీడీవో హేమలత, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కందుకూరులో వర్షం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతంలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు లేక పంటలు సాగు చేయడానికి రైతులు సీజన్ దాటిపోతుందనే ఆందోళనలో ఉన్న తరుణంలో వర్షాలు కురవడంతో రైతులు వ్యవసాయానికి సమాయత్తమవుతున్నారు. శనివారం రాత్రి కుండపోత వర్షం కురిసింది.ఆదివారం వర్షం పడింది.

జెవివి 17వ నగర మహాసభ

నూతన కార్యవర్గం ఎన్నిక



జెవివి నగర మహాసభలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శిలు విజయకుమార్, డాక్టర్ శ్రీనునాయక్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : జనవిజ్ఞాన వేదిక 17వ నెల్లూరు నగర మహాసభ ఆదివారం స్థానిక జెట్టి శేషారెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహిం చారు. గత కార్యక్రమాలు సమీక్ష చేసుకొని, భవిష్యత్ కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా జెవివి పోరాటం చేయాలని, ఆ సందర్భంగా సమావేశంలో తీర్మానించారు. నెల్లూరు నగరంలో విద్య, వైద్యం, పర్యా వరణం, అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడ ంతోపాటు, పోరాటాలు నిర్వహిం చాలని నిర్ణయిం చారు. జెవివిని నగరంలో బలోపేతం చేయడానికి కృషిచేస్తామని నేతలు ప్రకటించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జెవివి నెల్లూరు నగర నూతన కార్యవర్గం ఎన్నికైంది. జెవివి నగర గౌర వాధ్యక్షులుగా సీనియర్ వైద్యులు డాక్టర్ ఎమ్‌డి రఫీ, అధ్యక్షులుగా ఎ. విజయ కుమార్, కార్యదర్శిగా డాక్టర్ కె. శ్రీనునాయక్, కోశాధికారిగా సిహెచ్‌వి కృష్ణ ఎన్నికైయ్యారు. 13 మంది కార్యవర్గం, 35 మందితో నగర కమిటీ ఎన్నికైంది.

5న ఆశా వర్కర్ల నిరసనలు



కరపకత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : హర్యానాలో ఆశా వర్కర్లు తమ సమస్యల సాధన కోసం శాంతియుతంగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట ఆశాలు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గిరాల అన్నపూర్ణమ్మ తెలిపారు. ఆదివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ హర్యానా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో ఆశాలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని , వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 8వ తేది నుంచి సమ్మె బాట పట్టారన్నారు. ప్రభుత్వం ఈ సమ్మెను భగ్నం చేసే ప్రయత్నంలో నిర్బంధించడం దారుణమన్నారు. ధర్నా శిభిరంలోని ఆశాలను వాహనాల్లో ఎక్కించి సాయంత్రం వరకు త్రిప్పుతూ తీవ్రమైన మానసిక ఆందోళనకు గురిచేశారన్నారు. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ , హర్యానాలో ఆశాలు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి సంఘీ భావంగా ఆశా వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేయాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లా కమిటీ నుంచి హర్యాన ప్రభుత్వానికి మెయిల్స్ పంపించామన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, ఎస్. మధుశోదన, పి.భాగ్యరేఖ ఉన్నారు.

బాబుతోనే 'భవిష్యత్తుకు గ్యారంటీ'

మాజీ మంత్రి పి నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : చంద్రబాబునాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని మాజీ మంత్రి నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక గోమతి నగర్‌లో ఆయన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నగరంలోని 3వ డివిజన్ నుంచి 16వ డివిజన్ వరకు బూత్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తుకు గ్యారంటీ ప్రోగ్రాంపై ప్రొజెక్టర్ ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. బూత్ లెవెల్ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించి ఓటర్లను ప్రభావితం చేయాలని ప్రతినిధులు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతోన్న మాజీ మంత్రి పి. నారాయణ

ప్రజలకు భవిష్యత్తుపై నమ్మకం కలిగించాలని చెప్పారు. వైసిపి వైఫల్యాలను ఎండగడుతూ టిడిపి లక్ష్యాలను ప్రతి గడపకు చేరవేయాలని చెప్పారు. ప్రతి చోట ప్రజావేదికలు ఏర్పాటు చేసి భవిష్యత్తు కి గ్యారంటీ లక్ష్యాలను వివరించాలన్నారు. మొత్తం 45 రోజుల పాటు కార్యాచరణ రూపొందించుకుని పనిచేయాలని సూచించారు. అనంతరం డివిజన్ల వారీగా సేకరించిన డేటాను పరిశీలించిన నారాయణ పలు సూచనలు చేశారు. నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సంక్షేమం,అభివద్ధి అజెండాగా ముందుకెళుతున్నామని చెప్పారు. చంద్రబాబుకు ,నారాయణకు ప్రతిరూపంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్ళాలని చెప్పారు. మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రతి ఇంటికెళ్లి వివరాలను సేకరించడం ద్వారా ప్రజలకు ఏమి కావాలో తెలుసుకోవచ్చన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, అన్నదాతలకు అందే సాయం,నిరుద్యోగ యువతకు అందించే భతి వంటి పథకాలను కార్యకర్తలకు వివరించారు. బూత్ లెవల్లో ఎక్కడా నిర్లక్ష్యం కనిపించారాదని సూచించారు.ప్రభుత్వం ఆదాయం సష్టించే విధానాలపై దష్టి పెట్టలేదన్నారు. అందుకే రాష్ట్రం అప్పుల్లోకి వెళ్లిపోతోందని వ్యాఖ్యానించారు. సర్వేలు టిడిపి అనుకూలంగా ఉన్నాయన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మద్య తరహా పరిశ్రమల ఏర్పాటుతో పాటు సంబంధిత రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరు గ్రామంలో వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎంఎస్ఎంఈ పథకం కింద రూ. 8.27 కోట్లతో నిర్మించనున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ , విఎల్ షాపింగ్ మాల్ కు ఆదివారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో



మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు మరింత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనతో పాటు నైపుణ్యాభివద్ధిని పెంపొందించేలా కషి చేస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు సంబంధిత రంగాల్లో నైపుణ్యం ఉన్నప్పుడే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కాకుటూరు గ్రామంలో 8.27 రూ. కోట్లతో గార్మెంట్స్ తయారీ యూనిట్‌తోపాటు పాటు ఆ రంగంలో యువతకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అమలు జరిగేలా కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణం, తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా షాపింగ్ మాల్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. మంత్రి కామన్ ఫెసిలిటీ సెంటర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. జిల్లా పరిశ్ర మల శాఖ జీఎం సుధాకర్, వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వసంత లక్ష్మి, రవి కుమార్, వెంకటాచలం మండల మాజీ జడ్పిటిసి వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, వసంతలక్ష్మి ఛారి టబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : వలేటివారిపాలెం మండలం నూకవరం గ్రామానికి చెందిన మల్లె బోయిన మాలాద్రి , చిన్నమ్మాయి ల కుమారుడు వంశీ కష్ణ , లక్ష్మీ మౌనిక వివాహ వేడుక కందుకూరు పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్లో జరిగింది. నూతన వధూవరులను కందుకూరు నియోజ కవర్గం యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆశీర్వదించారు.

జిపిఎస్ ప్రతిపాదన విరమించుకోవాలి : యుటిఎఫ్



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు : వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు చేసిన హామీలల్లో భాగంగా సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలని, ప్రభుత్వం సూచించిన విధంగా జిపిఎస్ విధానాన్ని అమలు చేసే ఆలోచన విరమించుకోవాలని ఉపాధ్యాయ సంఘం యూటిఎఫ్ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని జిల్లా యూటిఎఫ్ కార్యాల యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలో యూటిఎఫ్ నిర్వహించిన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రక్కదారి పట్టించి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న పాఠశాల విద్యా కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్‌ను ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్యఅతిథి మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యూటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు ప్రారంభం అయ్యాయని, ఈ 50 సంవత్సరాలల్లో యుటిఎఫ్ అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించిందని ఈ సందర్భంగా సాధించిన విజయాలను గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగాన్ని పరిరక్షిం చుకొనేందుకు యుటిఎఫ్ దీర్ఘ కాలిక ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు అనుమతులు ఇవ్వకుండి అణివేసేం దుకు ప్రయత్నించడం సరికాదన్నారు.ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికి ప్రదాన కారణమైన జివో117,172లను తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యారంగాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మధ్యంతర కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సెల్‌ఫోన్లు నిషేదం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు భోదనేతర పనుల నుంచి ప్రభుత్వం మినహాయింపు నివ్వాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు ప్రభుత్వం చేపట్టి రెండు నెలలు పూర్తియినప్పటికీ తిరిగి మరలా అక్రమ బదిలీలలకు ప్రభుత్వం పాల్పడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో యూటిఎఫ్ గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎ.మురళీధరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి,జిల్లా కార్యదర్శిలు ఈ తిరుపతయ్య, కె.నాగిరెడ్డి, ఎన్.సురేంద్రబాబు, ఎస్కె ఖాజావల్లి, ఐ.మెహన్‌ప్రసాద్, ఈ.బాలరాగయ్య, ఎస్కె షాహీదా బేగం, రాష్ట్ర కౌన్సిలర్లు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు

చింతమాను చేను భూములను దళితులకు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు

వలేటివారిపాలెం మండలం రామ చంద్ర పురం రెవెన్యూ గ్రామంలోని అంక భూపాలపురంలోని సర్వేనెంబర్ 192,193 ,194 లలో ఉన్న 60ఎకరాల భూమిని 1984లో అప్పటి ప్రభుత్వం దళితులకు పట్టాలు ఇచ్చింది. ప్రస్తుతం ఆభూమిని గ్రామంలోని అగ్రవర్ణ రైతులు ఆక్రమించుకొని సాగు చేసుకున్నారని సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్‌ఛార్జి జివిబి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా అంక భూపాలపురం ఎస్సీ కాలనీలో సిపిఎం నాయకులు పర్యటించారు. కరపత్రాలను పంచారు. ఎస్‌సి కాలనీలో జెండా సెంటర్ వద్ద దళితులను ఉద్దేశించి కుమార్ మాట్లాడారు. సెంటు భూమి లేకుండా రెక్కల కష్టంతో బ్రతుకుతున్న దళితులకు 1984లో ప్రభుత్వ ఇచ్చిన భూములను అగ్రవర్ణ రైతులు ఆక్రమించుకొని, సాగు చేసుకుంటూ దళితులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యపై అనేక దఫాలుగా రెవిన్యూ అధికారులను కలిసి సమస్యను వివరించినా ఏమాత్రం సమస్య పరిష్కారం కాలేదన్నారు. సిపిఎం వలేటివారిపాలెం మండల నాయకులు దువ్వూరి జాన్ ,సాధు చెన్నకేశవులు,స్థానికులు అత్యాల యాకోబు, మల్లెల అంజయ్య, మంగి లాజర్, మంగి సురేష్,డొక్కా చిన నరసయ్య,మంగి కొండయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి జివిబి కుమార్

5న నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ వరకు జరగనున్నబ్రహ్మోత్సవాలకు రావాలని నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి వి గిరికష్ణ ఆదివారం నెల్లూరు ఎంపి కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానం పలికారు. దేవస్థానం అభివద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. 3వ తేదీ సాయంత్రం మహా శాంతి హోమం, మహా శాంతి అభిషేకం వంటి ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 4వ తేదీ ఉదయం యాగశాలలో విశేష హోమాలు, కుంభారాధన, మహా పూర్ణ ఆహుతి, మహా సంప్రోక్షణ, కుంభాభిషేకం, తీర్థ ప్రసాద వియోగం, మహాదాశీర్వాదం వంటి విశేష కార్యక్రమాలు, అంకురార్పణ ఉత్సవం వంటి ప్రత్యేక విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. 5వ తేదీ ఉదయం 5 గంటలకు ధ్వజారోహణకు సంబంధించి యాగశాల కార్యక్రమాలు, అదే రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10:00 వరకు తప్పర ఉత్సవం గిరి ప్రదర్శన ధ్వజారోహణ, శేషవాహన సేవ హంసవాహన సేవ, సింహవాహన సేవ, హనుమంత సేవ, గరుడు సేవ, కళ్యాణోత్సవం, గజవాహన సేవ, రథోత్సవం, చక్రస్నానం, చప్పర ఉత్సవం, గిరిప్రదర్శన, బలిహరణ, ధ్వజవరోహణ, పూర్ణఆహుతి, కుంభవాహన, ఏకాంతసేవ, వంటి ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వాలని దేవస్థాన ఛైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ మండలంలోని ప్రజలు, జిల్లాలోని స్వామివారి భక్తులు ఈ ప్రత్యేక ఉత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదులు పొంది స్వామి వారి కపకు పాత్రులు కావాలని కోరారు.



నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తున్న ఛైర్మన్ , ఇఒ

పలుచోట్ల 'భవిష్యత్తుకు గ్యారంటీ'

'కోటంరెడ్డి' సమక్షంలో చేరికలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్, నక్కలగుంట, ఏరుకులపాలెంలో బాబు షఢ్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిర్వహించారు. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా మహిళల ఆశీర్వాదం తీసుకోవడం అలవాటన్నారు. టిడిపి జెండా పట్టుకొని, సైకిల్ గుర్తుపై ఓటు వేయమని మీ ముందుకు వచ్చానని, అందరి ఆశీస్సులు ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడికి ఉండాలన్నారు. 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, చేజర్ల కవిత, దారా మల్లి, పోతురాజు రవి, అల్లం లక్ష్మి, కన్నయ్య, గంటా డేవిడ్, మాసా శ్రీనివాసులు, డేవిడ్ రాజా, నవీన్, బాల, హెచ్.ఎస్. రెడ్డి, వెంకటేష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు. 21వ డివిజన్, బి.వి. నగర్ సెంటర్లో బాబు షఢ్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కష్టకాలంలో నాకు అండగా ఇంతపెద్ద ఎత్తున విచ్చేసిన నా అక్క, చెల్లి, అన్న, తమ్ముడు వయసు ఉండే ప్రతి ఒక్కరికి చేతులు జోడించి మరియు నా తల్లి, నా తండ్రి వయసు ఉండే వారికి పాదాభివందనం చేస్తునన్నారు. 35వ డివిజన్ కు చెందిన తూమాటి ముని రెడ్డి, చీపినాపి రవి, దండూరి మణిరత్నం, షేక్ అన్వర్ ఆధ్వర్యంలో వారి మిత్రబందంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం


ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు -శింగరాయకొండ మధ్యలో ఉన్న మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలకు అతి సమీపంలో ఉన్న ఎస్ఆర్ పెట్రోల్ బంకు వద్ద శింగరాయకొండ నుంచి కందుకూరు వస్తున్న లారీ, కందుకూరు నుంచి సింగరాయకొండ వైపు వెళు తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో అక్కడికక్కడే బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు కందుకూరు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాంపౌండర్ గా పనిచేస్తున్న సాయి, మరొకరు సాయి మిత్రుడు అని తెలిసింది. గత రెండు రోజుల కిందట సాయి నూతన గహప్రవేశం చేశారని, వారి బంధువులు తెలిపారు. లారీ డ్రైవర్ అక్కడ నుంచి పరారైపోయారని బంధువులు తెలిపారు. మృతుల బంధవులు రోధనలు మిన్నంటాయి.



రాజేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూఫ్ సి కార్యదర్శిగా పి.రాజేష్, జిడిఎస్ కార్యదర్శిగా ఎన్.పెంచలయ్య ఎంపికయ్యారు. ఆదివారం నగరంలోని ఎన్‌జిఓ హోంలో ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ సి, జిడిఎస్ ద్వయ్ వార్షికోత్సవ మహాసభలు నిర్వహించారు.ఈ మహాసభలకు రాష్ట్ర, కేంద్ర స్థాయినాయకులు ఎపి ఎన్‌జిఓ కార్యదర్శి నాయుడు వెంకటస్వామి, మార్కం డేయులు, బిఎస్ఎన్ఎల్ నాయకులు ఆంజనేయులు, ఎఐపి ఈయు రాష్ట్ర నాయ కులు శ్రీధర్ బాబు, మురళీ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం నూతన కమిటీల ఎన్నిక నిర్వహించారు. ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ సి కార్యదర్శిగా రాజేష్, జిడిఎస్ కార్యదర్శిగా పెంచలయ్యలను నాయకులు ప్రకటించారు.



మాట్లాడుతున్న నాయకులు

వైసిపి కన్వీనర్‌గా ఓబుల్ రెడ్డి



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి వైసిపి మండల కన్వీనర్‌గా గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంఇఒ, మాజీ కొండాయపాలెం పంచాయతీ సర్పంచ్ గానుగపెంట ఓబుల్ రెడ్డిని నియమించినట్లు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కార్యాలయం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి పదవికి సహకరించిన నాయకులకు పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2024 ఎన్నికల్లో వైసిపి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మండలంలోని నాయకులను సమన్వయపరంకొని ముందుకెళ్తామన్నారు.

వలంటీర్ పోస్ట్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుకు అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ మల్లికార్జున పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొండయపాలెం పంచాయతీ గ్రామంలో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 లోపు వయసుగల వారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఇంటర్వ్యూలు ఎంపిడిఒ కార్యాలయంలో 7వ తేదీ నిర్వహించి అదే రోజు ఎంపిక చేస్తామన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులు 11వ తేదీ నుంచి విధులకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

నేడు ఆత్మకూరుకు కలెక్టర్ రాక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి కలెక్టర్ హరినారాయణ్ వచ్చి అర్జీలు స్వీకరిస్తారని ఆర్‌డిఒ సాయి కరుణాకర్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలు జిల్లా కలెక్టర్‌కు నేరుగా అందజేయవచ్చని తెలిపారు. సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు అందరూ స్పందనకు హాజరు కావాలన్నారు. ఆత్మకూరు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

'రమణీయం' ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : స్థానిక జవహర్ భారతి కళాశాల ఆవరణలోని ఎం.ఎం. హాలులో ఆదివారం జవహర్ భారతి డిగ్రీ కళాశాల మాజీ కరస్పాండెంట్ 'ఎన్.వి.రమణయ్య' స్మారక సంచిక "రమణీయం" ఆవిష్కరణ సభ నిర్వహించారు. సాహితీ మిత్రులు, విజయవాడ, సొసైటీ ఫర్ సోషల్ చేంజ్, కావలి వారు దీనిని సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిరాడంబరతకు, సామాజిక సేవకే రమణయ్య మారుపేరు అని గుర్తు చేశారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి "రమణీయం" పుస్తకాన్ని ఆవిష్కరించి, విశ్వోదయకు ఆయన చేసిన సేవలను వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ వారు ప్రచురించిన 'అక్షర', 'ఇయర్స్ ఆఫ్ విజన్', 'పరిశోధన', 'మధుమురళి', 'శంకరన్' పుస్తకాలు రమణయ్య సమాజానికి ఇచ్చిన ఆస్తి అని పేర్కొన్నారు. జవహర్ భారతి పూర్వ విద్యార్థి, విప్లవ రచయిత జి.కళ్యాణరావు ముఖ్య వక్తగా మాట్లాడుతూ జవహర్ భారతి అధ్యాపకులు చదువు మాత్రమే కాక, సమాజ సేవ, స్వతంత్ర ఆలోచనలు, ప్రశ్నించడం, అంకిత భావం నేర్పేవారని, అలాంటి వారిలో రమణయ్య మాస్టారు ముందు వరుసలో ఉండేవారని తెలిపారు. మరోవక్త 'లహరి' పత్రిక సంపాదకులు 'హెచ్.ఎస్.వి.కె. రంగారావు ప్రసంగిస్తూ, మన మధ్య నడిచిన మహానుభావుడు రమణయ్య అని గుర్తు చేశారు. రాధాకృష్ణమూర్తి, వకుళాభరణం రామకృష్ణ, కె.వి.కోటిలింగం పంపిన సందేశాలు విశ్రాంత అధ్యాపకుడు వి.వెంకయ్య చదివి వినిపించారు. రమణయ్య ద్వితీయ పుత్రిక రేణుక ఈ కార్యక్రమానికి విచ్చేశారు. కూనం తాతిరెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో జె బి జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తలారి పోతురాజు, డాక్టర్ రామ్ సెంటర్ ప్రెసిడెంట్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్, కూనం తాతిరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చాకలకొండ శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రథమ వార్షికోత్సవ పూజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరులో నిర్మించిన శ్రీ విజయ గణపతి పోలేరమ్మ, వంగాలమ్మ ఆలయంలో ఆదివారం శాస్త్రోక్తంగా ప్రథమ వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కత్తులపల్లి రామచంద్రారెడ్డి, పార్వతి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం నుంచి అభిషేకాలు, కలశ, శిఖర పూజలతోపాటు హోమాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న వారికి నిర్వాహకులు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులు పొంగళ్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొని పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేయించారు.

ప్రయివేటు ఉపాధ్యాయులకు సహకారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రయివేట్ విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి ఎంఎల్‌ఏగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణం లోని శ్రీధర్ గార్డెన్‌లో ఆత్మకూరు అపస్మా నియోజకవర్గ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అపస్మా ఎంఎల్‌ఎ చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కావలి డిప్యూటీ ఉప విద్యాశాఖ అధికారి రమణయ్య, ఆత్మకూరు విద్యాశాఖ అధికారి షేక్ నజీర్‌భాషా, అపస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రమణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈగ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.వెంకట సుబ్బయ్య, ఆత్మకూరు కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి పి.కోటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇసకపల్లి శంభుని పాలెం గ్రామంలో శివపార్వతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామస్థులు నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు ఆలయానికి విచ్చేశారు. అనంతరం గ్రామస్థులు శాలువాలతో కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిఎంఆర్ మాట్లాడుతూ ఇసకపల్లి శంభునిపాలెం గ్రామస్థుడు ఇక్కడ ఉన్న చెన్నారాయునిపాలెం గ్రామస్థుల మత్స్యకారులు అందరు కూడా వారందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగించిందన్నారు.

జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కావలి : జిల్లా షూటింగ్ బాల్ మెన్ అండ్ విమెన్ క్రీడా జట్ల ఎంపిక ఆదివారం కావలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సీనియర్ మెన్ 12 మంది సీనియర్ ఉమెన్ 13 మందిని ఎంపిక చేశారు. వీరు శుక్ర, శని, ఆదివారాలలో కావలిలో జరిగే స్టేట్ షూటింగ్ బాల్‌లో పాల్గొంటారు. ఈ క్రీడా జట్ల ఎంపిక నందు నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లావణ్య, సెక్రెటరీ పి.చిరంజీవి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల పీడీ ప్రసాద్ రెడ్డి, తదితరులున్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-కావలి : "విన్నారులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదువు ఒక్కటే మార్గం" అని డాక్టర్ కొత్త వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో సంయుక్త 'సేవాసంస్థ సంరక్షణలో ఉన్న 28 మంది పిల్లలను పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ వియ్యంకులు 'ఎస్‌ఆర్‌ఎ' సామ్ సదాన్షి, డాక్టర్ బెజవాడ రవి కుమార్ అల్లుడు డాక్టర్ కొత్త వంశీ కృష్ణ కుటుంబసిని సరదాగా వారితో కాసేపు ముచ్చటించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, సంస్థ సభ్యులు ఎం.వి.ఎన్. ప్రసాద్‌రావు, ఎమ్.అశోక్ బాబు, సెలూరు శివప్రసాద్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

దుకాణం ఏర్పాటులో చిన్నపాటి తగాదా..

- గొడవలో ఒకరు మృతి

ప్రజాశక్తి-కోవూరు : మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం గ్రామం పెన్నా పొర్లు కట్ట వద్ద ఉన్న శనీశ్వరుని ఆలయం వద్ద టెంకాయల దుకాణం ఏర్పాటు చేసుకునే విషయమై ఇరువురి మధ్య చిన్నపాటి గొడవ ఒకరి హత్యకు దారితీసింది. పోలీసుల స్థానికుల సమాచారం మేరకు.. శనీశ్వరుని ఆలయంలో ఇద్దరు పూజారులు వినోద్ వెంకయ్యలు పనిచేస్తున్నారు. ఆదే ఆలయం వద్ద పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రమణయ్య టెంకాయల అంగడి నిర్వహిస్తున్నాడు. గత మూడు నెలల క్రితం ఆలయ పూజారులైన వెంకయ్య వినోదుల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. పెద్ద మనుషుల సమక్షంలో ఆలయానికి ఒక్కొక్కరు 15రోజులు చొప్పున బాధ్యతలు చేపట్టాలని చెప్పారు. అదే ఆలయం వద్ద టెంకాయలు అంగడి పెట్టుకొని ఉన్న రమణయ్యకు ప్రత్యర్థి పూజారులైనా శివ వర్గ వెంకయ్య దుకాణం ఏర్పాటు చేశారు. అక్కడ మొదలైన గొడవ చిలికిచిలికి గాలి వానగా మారింది. శివకు మద్దతుగా సమీపంలో ఉన్న పైలెట్ గ్రామం వద్దపాలెంలో చెన్నెప్పగారి వెంకటేశ్వరపురం ప్రాంతానికి చెందిన పఠాన్ సంధాని భాషా (అలియాస్ పండు) (28) నెల్లూరుకు చెందిన రైల్వే భాషాలు ఆదివారం ఆలయం వద్దకు చేరుకున్నారు. రమణయ్యకు మద్దతుగా ప్రసాద్, రవి వచ్చారు. అక్కడ ఇరువురి వాదోపవాదాలు జరిగాయి. ఇద్దరు గొడవపడగా రమణయ్యకు మద్దతుగా వచ్చిన రవి, ప్రసాద్‌లు సంధాని భాషాపై రైల్వే సమీపంలో ఉన్న కర్రలు కట్టలతో దాడి చేశారు. సంధాని భాషాను చికిత్స నిమిత్తం ప్రథమ చికిత్స అనంతరం నెల్లూరు జిజిహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొన ఊపిరితో ఉన్న రైల్వే భాషా సంఘటన స్థలంలో పడి ఉన్నాడు. విషయం తెలుసుకున్న కోవూరు సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ రంగనాథ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న 108 సాయంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందారు. సంధాని భాషా మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొడవకు కారణమైన రమణయ్య, రవి, ప్రసాద్ పరారీలో ఉన్నారు. వారికోసం పోలీసులు గాలిస్తున్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, దానికి నిదర్శనంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది కార్మికులు ఉద్యమకారులు పోరాటాలు చేసి వారు హక్కులు సాధించుకున్నారని కార్మికుల హక్కుల సాధన సాధనకు నిరంతరం పోరాటాలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య అన్నారు. ఆదివారం స్థానిక డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఆడిటోరియంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎన్ రాజశేఖర్ అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. జిఒ నెంబర్ 70 కాంట్రాక్టర్ రెగ్యులేషన్ కోసం జిఒ నెంబర్ 71 సిసిఎ రెగ్యులేషన్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది ఇందులోనే అనేక క్లాసులు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇవి ఆర్‌టిసి ఉద్యోగులు తిమ్మిన దగ్గర శిక్షకు సిద్ధంకండి అనే విధంగా ఉన్నాయన్నారు. ఈ రెగ్యులేషన్స్‌తో రెగ్యులేషన్స్‌లోని రాజ్యాంగ వ్యతిరేక అంశాలను తొలగించాలని ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్య హక్కులను ట్రేడ్ యూనియన్ నిర్వహణ హక్కులను సమస్యలపై చిన్నపాటి ఆందోళన చేసిన వాటిని కూడా దుష్ప్రవర్తన కింద చూపుతూ రెగ్యులేషన్స్ రూపొందించడం, ప్రభుత్వ యాజమాన్య కార్మిక వ్యతిరేక చర్యల్లో భాగమేనన్నారు. ఆర్‌టిసిలో ఉన్న 1963 కాంటాక్ట్ రెగ్యులేషన్స్‌లోని రాజ్యాంగ వ్యతిరేక ఉద్యోగ కార్మిక వ్యతిరేక అంశాలను హైకోర్టులో నాడు ఎస్‌డబ్ల్యుఎఫ్ సవాల్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. డబ్బులిచ్చి పెన్షన్ కొనాలి అనే విధానానికి ఎస్‌డిఎఫ్ వ్యతిరేకమన్నారు. ఓడి పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మిక ఉద్యోగులలో కులమతాలు ఇచ్చి పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. నెల్లూరు డిపో రూ.14 కోట్ల ఆదాయంలో ఉందని ఆయన గుర్తు చేశారు. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం ఆయన తర్వాత డిపో మేనేజర్లు సూపర్ హీరోలుగా మారారని కార్మికులపై పెత్తనం చేస్తున్నారని తెలిపారు. ఈ ధోరణిని మార్చుకోకపోతే ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. వన్ బై 2019 రద్దుపై అన్ని కార్మిక సంఘాలతో సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు. న్యూ జనరేషన్ కమ్యూనిజంపై మొగ్గు చూపుతుందని, ఇది శుభపరిణామమని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌డి అభ్యర్థిగా గౌరవ అధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కృష్ణారావు, జిల్లా కార్యదర్శి ఏ కృష్ణయ్య, జోనల్ కార్యదర్శి ఎస్‌కె ఖాజావలీ, మహిళా కన్వీనింగ్ కమిటీ గౌరవ అధ్యక్షురాలు బి.భారతి, జిల్లాలోని అన్ని డిపోల ఎస్‌బిఐ నాయకులున్నారు.



మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

2024లోనూ రామిరెడ్డిని గెలిపించాలి

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఎంఎల్‌ఎగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి (మరో)మూడో సారి పోటీ చేయనున్నారని, చిన్న చిన్న మనస్పర్థలు ఏమైనా ఉంటే వాటిని పక్కన పెట్టి ఆయన గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజ్యసభ ఎంపి, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 34వ వార్డులో ఆదివారం "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం 175వ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ ఎంపి, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు. ముందుగా ట్రంక్ రోడ్డులోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా బయల్దేరి స్థానిక మానస సెంటర్‌కు చేరుకున్నారు. స్థానిక 34వ వార్డు ఇన్‌ఛార్జులు గుర్రం వెంకటేశ్వర్లు, పుల్లా శ్రీనివాసులు రెడ్డి వీరికి పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. కేరళ వాయిద్యాలు నడుమ ప్రారంభమైన సభా కార్యక్రమంలో వినూత్న రీతిలో క్రేన్, సాయంతో భారీ గజమాలను ఎంఎల్‌ఎ, ఎంపిలకు వేశారు. ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కళుగోళ శాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయా.. లేదా.. అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంఎల్‌ఎ వార్డులోని ప్రజలకు తెలియజేశారు. 175వ రోజు కావడంతో నాయకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి నెల్లూరు ఎంపిగా పోటీ చేయనున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



రిజర్వేషన్ కౌంటర్ తీసేయడం దారుణం

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను తీసివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అభివృద్ధి కమిటీ ప్రతినిధి షేక్ నూరుద్దీన్ అన్నారు. బిట్రగుంటలో ఉన్న బుకింగ్ ఆఫీసు రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రయివేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బోగోలు బజారు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి ప్రతినిధి షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే పరంగా ఎంతో పేరుగాంచిన బిట్రగుంట రైల్వే స్టేషన్లో ఉన్న సదుపాయాలను ముఖ్యంగా బుకింగ్ ఆఫీసును ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టి రిజర్వేషన్ కౌంటర్‌ను ఎత్తివేసే నిర్ణయాన్ని మానుకోవాలన్నారు. లేనిపక్షంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 8వ తేదీ శుక్రవారం బోగోలు నుండి రైల్వే బిట్రగుంట రైల్వే స్టేషన్ వరకు నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ సందర్భంగా బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సాగర్, తదితరులు మాట్లాడుతూ బిట్రగుంట ఖ్యాతిని క్రమంగా రైల్వే శాఖ తగ్గిస్తూ ఇక్కడ ఉన్న సౌకర్యాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్‌లో కరోనా ముందు ఆగే రైళ్లను హాల్టింగ్ ఎత్తివేసే విషయాన్ని ప్రస్తావించారు. ఈ విధంగా రైల్వే శాఖ బిట్రగుంట స్థాయిని తగ్గిస్తూ భవిష్యత్తులో బిట్రగుంట రైల్వేను భూస్థాపితం చేసే విధంగా కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఇప్పటికైనా స్పందించి వ్యాపారస్తులు, మహిళలు, విద్యార్థులు రోజువారి సీజనేర్స్, రైల్వే రిటైర్డ్ ఉద్యోగస్తులు అందరూ శుక్రవారం జరిగే నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మాలిపాటి నాగేశ్వరరావు, బత్తుల రవిచంద్ర దాసరి సునీల్ శ్యామ్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, వాకర్స్ సత్యనారాయణ చార్యులు, మానవ హక్కుల పరిరక్షణ సమితి ఒంగోలు జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ విగ్రహానికి మేమిరెడ్డి నివాళులు

ప్రజాశక్తి-కావలి రూరల్



మండల పరిధిలోని అనేమడుగు గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆనేమడుగు గ్రామస్తుడు ప్రముఖ కాంట్రాక్టర్ భరత్‌రెడ్డి తనసొంత నిధులతో ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసిపి జిల్లా నాయకులు రూప్ కుమార్ యాదవ్ సందర్శించారు. అనంతరం వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి భరత్ రెడ్డి అభిమానులు అనేమడుగు, సారాయపాలెం గ్రామాలకు చెందిన యువత భారీ బైక్ ర్యాలీతో భారీగా బాణాసంచా పేలుస్తూ, మంగళ వాయిద్యాలతో నేషనల్ హైవే నుండి గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. గ్రామంలోకి వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మహిళలు అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో ఆనేమడుగు, సర్వాయపాలెం పంచాయతీలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో వైసిపి అభిమానులు కార్యకర్తలు భరత్ రెడ్డి అభిమానులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు పొంగళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు : చిలకపాడు గ్రామంలో గ్రామ దేవతలైన పోలేరమ్మ, అంకాలమ్మకు ఆదివారం ఘనంగా పాలపొంగళ్లు నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం అర్పించారు. పాడిపంటలు, పశుసంపద ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గ్రామం కళకళలాడి సకాలంలో వర్షాలు కురిసి మంచి దిగుబడులు రావాలని పూజించారు.

పలుచోట్ల సిపిఎం సమరభేరి

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర సిపిఎం కమిటీ పిలుపు మేరకు ఆదివారం 36వ వార్డు పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీ, చెరువు కట్ట సంఘంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో నిత్యావసర వస్తువులు ధరలతో పాటు పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్, ఛార్జీలను అనేకసార్లు పెంచిందన్నారు. దానివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెంచిన ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు అదానీ, అంబానీల పాలను సాగిస్తూ ప్రజా కార్మిక వ్యతిరేక పాలలను కొనసాగిస్తూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతున్నారని పెంచిన ధరలు తగ్గించాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజువారిచింతలపాలెంలో..

మండలం పరిధిలోని రాజువారి చింతల పాలెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ గ్రూప్ మీటింగ్‌లు నిర్వహిస్తూ సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరి మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన కరెంటు ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు తక్షణం తగ్గించాలన్నారు. ఉపాధి హామీ పనిని ప్రతిష్ఠంగా అమలు చేయాలని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని తెలిపారు. రోజు కూలీ రూ.600 ఇవ్వాలన్నారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గ్రామంలో మురుగునీరు పోయేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని దోమలు డెంగీ, విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. కనుక తక్షణం మురుగునీరు పోయేదానికి సైడ్ కాలు నిర్మించాలన్నారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం మంగళవారం తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే రాయబారానికి ప్రజలందరూ కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.సీతారామయ్య, సిఐటియు నాయకులు అమిర్ భాషా, మధు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాళ్లూరి మాల్యాద్రి

15 ఏళ్లలో ఎంఎల్‌ఎ ఏం చేశారో చెప్పాలి

ప్రజాశక్తి-కావలి

15 ఏళ్ల రాజకీయంలో సొంత నిధులతో స్థానిక ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని పిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సవాల్ విసిరారు. ఆదివారం స్థానిక పి.ఎస్..ఆర్. ట్రస్ట్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "పల్లెపల్లెకు పసుపులేటి" కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుద్రకోటకి వెళ్లినప్పుడు స్థానికులు అనేక సమస్యలు తెలిపారన్నారు. ముఖ్యంగా గ్రావెల్ అక్రమ తవ్వకాలపై వారు ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే గ్రావెల్ తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు ఫిర్యాదు చేశామని, ప్రజలకి ఈ విషయాలు తెలియాలని కావలి పట్టణంలో పోస్టర్లు అంటించామన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మున్సిపాలిటీ అధికారులు అక్రమ కేసులు పెట్టారని, తనతో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేశారన్నారు. ఎంఎల్‌ఎ అక్రమాలు చూస్తూ ఊరుకోబోమన్నారు. "ప్యాకేజీ స్టార్" అని ఎంఎల్‌ఎ తనను అవహేళన చేశారన్నారు. తాను పాకిస్తాన్ నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేయలేదని తెలిపారు. తాను 2019 ఎన్నికల నుంచి ప్రతి పల్లెలో చేసిన సేవలు ఏంటో ప్రజలే చెబుతానని తెలిపారు. పోలీసులను అడ్డు పెట్టుకుని కేసులు పెడితే భయపడే వాళ్లు ఎవరూ లేరన్నారు. ఆయనలాగా అక్రమ గ్రావెల్, ఇసుక మాఫియా నిర్వహించలేదని విమర్శించారు. ఎంఎల్‌ఎ అండతో అధికారులు ఇలా అక్రమాలు చేయడం మానుకోవాలన్నారు. తాము ప్రయివేట్ కేసు వేసి కోర్టు చుట్టూ తిరిగేలా చేయగలమన్నారు. తనకు సంస్కారం ఉంది కాబట్టి వదిలేస్తున్నామన్నారు. 4 నెలల్లో తాను ఎంఎల్‌ఎ అవుతానని, అప్పుడు కూడా అధికారులు ఇక్కడ పని చేయాల్సి ఉందని గుర్తు చేశారు. కమిషనర్ కింద కూర్చుని పోస్టర్లు చించుతున్నారని, ఎంఎల్‌ఎ కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయనకు హితవు పలికారు. అధికారపార్టీ చేసే తప్పులను, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. పోలీస్ బందోబస్తు లేకుండా గ్రామాల్లోకి ఎంఎల్‌ఎ వెళ్తే ప్రజలు ఊరుకోరన్నారు. వంద కేసులు కాదు, వెయ్యి కేసులు పెట్టినా ఇక్కడ ఎవరూ భయపడరన్నారు. తాను ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటానని తెలిపారు. తమపై పెట్టిన అక్రమ కేసులపై కోర్టు పోలీసులకు మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు.



మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్




మాట్లాడుతున్న ఆలూరు తిరుపాలు

సమరభేరి జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

4వ తేదీ జరుగుతున్న సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పాత వెల్లంటి గ్రామంలోని యువకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన అధిక ధరలను, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మండలంలోని రోడ్లు డ్రెయినేజీ కాలువలు మంచినీటి సమస్య లాంటి మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమరభేరి కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీ సోమవారం విఆర్సి గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన జరుగుతుందన్నారు. అనంతరం జరుగుతున్న ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పల్లవరపు చెంచయ్య, పి.సుబ్రహ్మణ్యం, ఎస్‌కె.అమీర్‌భాషా, పి.మస్తాన్, పి.మధు, పి.మస్తానయ్య, వెంకట రమణయ్య, పి.పెంచలయ్య, అంజయ్య, పి.మదన్ తదితరులున్నారు.



'బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర టిడిపి పిలుపునిచ్చిన "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణ 18వ వార్డులో ఇన్‌ఛార్జి శానం హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో కార్యక్రమానికి సంబంధించి మాలేపాటి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు 'తల్లికి వందనం', ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతన్నలకు ప్రతియేటా రూ.20 వేల ఆర్థిక సహాయం తదితర పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో అంకెలతో సహా వివరించారు. అనంతరం స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ పత్రాలను పూర్తి చేసి వారికి అందజేశారు. తదుపరి మహాశక్తి మహిళలు చంద్రబాబు మహిళలకు మేనిఫెస్టోలో ఇచ్చిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు.

లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కావలి


9వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులను లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి కోరారు. కోర్టుకు రాని కేసులు, పెండింగ్ కేసులు, ఖర్చు, కాలయాపన లేని, అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సత్వర న్యాయం కోసం ఈ మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు మండలాల కక్షిదారులు పాల్గొని సేవలను వినియోగించుకొని కోరారు.

5న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 5న మండల ప్రజాపరిషత్ సమావేశపు మందిరంలో జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య శాఖ, గ్రామీణ నీటిపారుదల, పారిశుధ్య శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యవసాయ శాఖపై సమీక్ష జరుగుతుందన్నారు. మండల అధికారులు వారి శాఖలకు సంబంధించిన మీటింగ్ నోట్స్‌ను కార్యాలయంలో అందజేయాలన్నారు. మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా పరిషత్ సభ్యులు, మండలాధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

వాగును తలపిస్తున్న బాలాజీ నగర్



ప్రజాశక్తి-ఉదయగిరి : కొద్దిపాటి వర్షానికే ప్రజలు వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ బాలాజీ నగర్ వాగును తలపిస్తుంది. నిత్యం ఈ మార్గంలో ప్రజల రాకపోకలను సాగిస్తున్న రోడ్డు నేడు వాగులా తలపిస్తుంది. గత రాత్రి కురిసిన వర్షానికి పట్టణంలోని బాలాజీ నగర్‌లో రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో వాగును తలపిస్తున్నాయి. పంచాయతీ వారు సైడ్‌కాలవలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లాకు మరో 50 ఎలక్ట్రికల్ బస్సులు

ఆర్‌టిసి జిల్లా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు అధికారి పి.వి.శేషయ్య

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు - తిరుపతి మధ్య ఆర్‌టిసి12 ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను ఆర్‌టిసి సంస్థ చైర్మన్ మల్లికార్జురెడ్డి ఆర్‌టిసి-2 డిపో నుంచి ప్రారంభించారు. ప్రారంభించిన రోజున నెల్లూరు నుంచి తిరుపతికి రూ.350లుగా ఛార్జీలను అధికారులు నిర్ణయించారు. ప్రయాణికుల నుంచి పలు విజ్ఞప్తుల రావడంతో నెల్లూరు నుంచి తిరుపతికి ముందు నిర్ణయించిన టికెట్ ధర నుంచి రూ.50లు తగ్గించి ప్రస్తుతం రూ.300లుగా నిర్ణయించారు. అదే విధంగా చెన్నయ్‌కి నెల్లూరు నుంచి వెళ్లే ప్రయాణికుల ఛార్జీలను సైతం తగ్గిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రయాణికుల నుంచి ఎటువంటి ఆదరణ వస్తుందో ఆయన మాటల్లోనే...

ప్రశ్న. నెల్లూరు నుంచి తిరుపతికి ఎన్ని ఎలక్ట్రికల్ బస్సులను ఆర్‌టిసి సంస్థ నడుపుతుంది. ఎన్ని ట్రిప్పులు తిరుగుతున్నాయి. ప్రయాణికుల నుంచి ఈ బస్సుల పట్ల ఎటువంటి స్పందన కనిపిస్తుంది..?

జవాబు. ఆర్‌టిసి సంస్థ నెల్లూరు నుంచి తిరుపతికి 12 ఎలక్ట్రికల్ బస్సులను జూన్ నుంచి ఆరంభించాం. తిరుపతికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి గంటలకు ఒక ఎలక్ట్రికల్ బస్సును సంస్థ నడుపేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ 12 బస్సులు 20 ట్రిప్పులు తిరుగుతున్నాయి. వీటిల్లో ప్రయాణించే ప్రయాణికుల నుంచి రూ.350లుగా నిర్ణయించి వసూలు చేయడం జరిగింది. ఎలక్ట్రికల్ బస్సుల్లో ప్రయాణించేందుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు. నాన్ స్టాప్ బస్సు సర్వీసుగా ప్రతి గంటకు ఒక బస్సును ఆర్‌టిసి సంస్థ నడుపుతుంది. ఈ క్రమంలో ఉదయం 5,6,7,8,9,9.40,10,11,12,12.40,13.40,14,15,16,17.20,18,19,20,20.20,20.45 గంటల వరకు ఈ బస్సు సౌకర్యం ఉంటుంది. ప్రయాణికుల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఇతర ప్రాంతాలకు సైతం ఎలక్ట్రికల్ బస్సులను త్రిప్పేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతానికి ట్రయల్ బేసిక్ మీద నెల్లూరు నుంచి తిరుపతి వరకు మాత్రమే ఎలక్ట్రికల్ బస్సులను తిప్పుతున్నాం. మిగతా ప్రాంతాలకు ఎలక్ట్రికల్ బస్సులు త్రిప్పేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు అందజేసాం.



ప్రశ్న. ఈ ఎలక్ట్రికల్ బస్సుల్లో ఛార్జీలు అధికంగా ఉన్నాయనే ప్రయాణిలు భావిస్తున్నారు. ఛార్జీలను ఎమైనా తగ్గించే ఆలోచన ఉందా..?

జవాబు. నెల్లూరు నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నెల్లూరు తిరుగుతున్న ఎలక్ట్రికల్ బస్సుల్లో మొదట్లో ప్రయాణికుల నుంచి రూ.350లుగా వసూలు చేసేందుకు సంస్థ నిర్ణయించింది. అయితే ప్రయాణికుల నుంచి వచ్చిన పలు వినతులను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ ఛార్జీలో రూ.50లు తగ్గించి రూ.300లుగా నిర్ణయించడమైంది. అదే విధంగా ఇప్పటి వరకు నెల్లూరు నుంచి చెన్నయ్ ప్రాంతాని వెళ్లే ప్రయాణికుల నుంచి సంస్థ ఇప్పటి వరకు ప్రతి అరగంటకు ఒక బస్సు చొప్పున త్రిప్పుతున్నాం. అయితే చెన్నయ్ ట్రాన్స్‌పోర్టు బస్సులు తిరుగుతున్న నేపథ్యంలో గతంలో రూ.250 ఛార్జీగా వసూలు చేస్తున్నాం. అయితే ఆ ఛార్జీని రూ.230లుగా నిర్ణయించి ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నాం.

ప్రశ్న. జిల్లాలోని మిగితా ప్రాంతాలకు ఈ ఎలక్ట్రికల్ బస్సులు తిప్పే ఆలోచన ఏమైనా ఉందా. ప్రభుత్వం జిల్లా ఆర్‌టిసికి నూతన బస్సులను కేటాయిస్తున్నట్లు సమాచారం ఉంది. ఆ బస్సులను ఏఏ ప్రాంతానికి త్రిప్పేందుకు నిర్ణయం తీసుకున్నారు..?

జవాబు. జిల్లాలో నెల్లూరు తిరుపతి మధ్య తిరిగే ఎలక్ట్రికల్ బస్సులకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు ప్రభుత్వం మరో 50 ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించింది. ఈ బస్సులను ఏయే ప్రాంతానికి కేటాయించాలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇక ప్రభుత్వం ప్రకటించిన విధంగా జిల్లాకు నూతనంగా మరో 50 ఆర్‌టిసి బస్సులు కేటాయించింది. ఈ బస్సులను కాలం చెల్లిపోయిన బస్సులను తొలగించి అవి తిరుగుతున్న ప్రాంతాలకు సర్వీసులుగా నడుపుతాం. ఎలక్ట్రికల్ బస్సులు అన్ని ప్రాంతాలకు త్రిప్పాలంటే ఆ బస్సులకు బ్యాటరీ చార్జీ చేసుకొనేందుకు కేంద్రాలను సిద్ధం చేయాల్సి ఉంది. ఒక సారి చార్జింగ్ చేస్తే సుమారుగా 200 కి.మీ దూరం ప్రయాణం చేయవచ్చు. అయితే నిపుణుల సచనల మేరకు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ ఎలక్ట్రికల్ బస్సులను నడుపుతున్నాం.

ప్రజాశక్తి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 4 సెప్టెంబరు 2023
43వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం - 24 పేజీలు
Advt Feature

పేదల సొంతింటి కల నిజం చేస్తాం..!

కలెక్టర్ ఎం. హరినారాయణన్



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం పేదల సొంతింటి కల నిజం చేయడానికి కట్టుబడి ఉంది. అందులో భాగంగానే వేగంగా నిర్మాణాలు సాగుతున్నాయని కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. "నవరత్నాలు- పేదలందికీ ఇళ్ల నిర్మాణం" కింద వేగంగా నిర్మాణాలు చేపడుతున్నాం. జిల్లాలో 86,122 ఇళ్ల అందులో తొలి, రెండో విడత క్రింద 937 లేవుట్లు సిద్ధం చేశాం. అందులో 69,882 గృహాలు, సొంత స్థలాల్లో మరో 17,330 ఇళ్లు మంజూరు చేశాం, మౌలిక సదుపాయాల కోసం రూ.57.81 కోట్లు కేటాయించాం. మంజురైన వాటిలో 77,767 ఇళ్లు మొదలు పెట్టారు. అందులో రూ.487 కోట్లు ఖర్చుచేశాం. మిగిలిన ఇళ్లు నవంబర్ 2023లోపు పూర్తి చేయడానికి ప్రయాణిక సిద్ధం చేశాం. ఒక్కో ఇంటికి5 లక్షా 80 వేల రూపాయలు మంజూరుచేశాం. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలకు అదనంగా మరో రూ.35వేల చొప్పున 13,685 మందికి ఇచ్చాం. ఇవి కాకుండా పిఎంఎవై పథకం కింద 2021-22లో 13వేల 37 ఇళ్లు మంజూరుచేశాం. వాటిలో 3,446 ఇల్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద 711 గ్రామాల్లో 8068.25 స్కోర్ కిలో మీటర్లు డ్రోన్లు పై పూర్తి చేశాం. అందులో 163 గ్రామాలకు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేశాం,. 117 గ్రామాలకు భూ హక్కు పత్రాలు రైతులకు ఇవ్వడం జరిగింది. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ జరుగుతోంది. ప్రస్తుతం 166 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ జరుగుతుంది. మిగిలిన 382 గ్రామాల్లో రీ సర్వే డిసెంబర్ 2024 నాటికి పూర్తి చేస్తాం. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద 2 లక్షాల 15వేల 657 మందికి వివిధ కార్పొరేట్ ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసి, రూ.539 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేల పెన్షన్ వైఎస్ఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వార పంపిణీ చేయడం జరుగుతోంది. జగనన్న సురక్షా కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కార్యక్రమం ద్వారా ఐదు వారాలు నిర్వహించాం. 769 సచివాలయాల పరిధిలో సిబ్బంది 13 వేల 744 క్లస్టర్ల పరిధిలోని వాలంటీర్లు, మండల అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన 11 రకాల సర్వీసులకు గాను, 5.77 లక్షల సేవలు పరిష్కారించాం. ధ్రువీకరణ పత్రాలు అందించాం. ఈ సేవలన్నీ ఉచితంగా అందిజేశామని, దీని వల్ల రూ.2.97 కోట్లు విలువైన ఆర్థిక ప్రయోజనం జరిగింది. డిఆర్‌డిఎ ద్వార అనేక పథకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నాం. వైఎస్ఆర్ పింఛన్ కానుక పథకం ద్వార ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 3,07,447 మందికి ప్రతి నెల ఒకటో తేదీ అందిస్తున్నాం. 5,79,028 కుటుంబాల లబ్ధిదారులకు వైఎస్ఆర్ బీమా ద్వార సామాజిక భద్రత కల్పించడం జరిగింది. వైఎస్ఆర్ అసరా పథకం ద్వార 27 వేల పొదుపు సంఘాల్లో 2,72,887 మంది సభ్యులకు రూ 617 కోట్లు నేరుగా, బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. జగనన్న తోడు పథకం ద్వార ఈ ఆర్థిక సంవత్సరంలో 11,820 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చోప్పున రూ.11.82 కోట్లు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగింది. మత్స్యశాఖ ద్వార మత్స్యకారులకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది. అందులో భాగంగా జిల్లాలోని 12,072 మంది మత్స్యకారులకు వేట నివేద కాలంలో రూ.10 వేల చొప్పున రూ.12.7 కోట్లు పంపిణీ చేశాం. జిల్లాలో 4,260 మంది ఆక్వా రైతులు 7,935 హెక్టార్లలో వేనామి రొయ్యల సాగు చేయడం ద్వార 2022-23 సంవత్సరంలో 72 వేల మెట్రిక్ టన్నుల రొయ్యల ఉత్పత్తి సాధించాం. 10 హెక్టార్లు లోపు గల సన్న, చిన్న కారు ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర రూ.1.50 పైసలకే సరఫరా చేస్తున్నాం. 7 వేల ఆక్వా రైతులకు ఏడాదికి రూ.98 కోట్లు రాయితీ కల్పిస్తున్నాం. బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామం వద్ద రూ.288 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ హర్బర్ నిర్మాణం వల్ల 1,250 పడవలకు బెర్తింగ్ సదుపాయాం కల్పిస్తున్నాం. రామాయట్నం పోర్టు జిల్లాలోని గుడ్లూరు మండలంలో 850 ఎకరాల్లో రూ.3,700 కోట్ల వ్యయంతో నిర్మాణం వేగంగా సాగుతుంది. ఈ పోర్టు వలన సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగాను, మరో 15 వేల మందికి పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు లబిస్తాయి.

స్వైన్ ఫ్లూపై అప్రమత్తత అవసరం

వర్షాకాలం వస్తుంటే జనాలకు ఒకింత భయం.. సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. డెంగీ, స్వైన్‌ఫ్లూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రబలే అవకాశముంది. ముఖ్యంగా ఇదే కాలంలో స్వైన్‌ఫ్లూ కూడా ప్రజలను భయ కంపితులను చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో దాని భారినపడకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. స్వైన్ ఫ్లూ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ మాదాల రాజేష్ చిన్న పిల్లల హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ మాదాల రాజేష్‌ను ప్రజాశక్తి ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా ఆయన స్వైన్‌ఫ్లూ నివారణకు సూచనలు చేశారు. అవి ఏమిటీ పరిశీలిద్దాం..

డాక్టర్ మాదాల రాజేష్ -నివారణకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు

ప్ర: స్వైన్ ఫ్లూ అంటే ఏమిటి?

జ: స్వైన్ ఫ్లూ అనేది హిని ఇన్ ఫ్లూయింజా వల్ల వస్తుంది. ఇది పందులలో ఊపిరితిత్తుల వ్యాధిని కలుగజేస్తుంది. పందులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో వ్యాప్తిస్తుంది.

ప్ర: సెంట్లు అంటు వ్యాధా?

జ: అవును ఇది ఒక వ్యక్తి నుండి మరొకరికి వ్యాప్తిస్తుంది చాలా త్వరగా ఈ వ్యాధి సోకిన వ్యక్తి దగ్గు, తుమ్ము ఇతర మార్గాల ద్వారా సోకుతుంది.

ప్ర: స్వైన్ ఫ్లూ లక్షణాలు ఏమిటి?

జ: సీజనల్ ఫ్లూ లో వచ్చే లక్షణాలన్నీ ఇందులో కనిపిస్తాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఒళ్ళు నొప్పులు, తలనొప్పి, చలి ,నీరసం, మొదలున్నవి స్వైన్ ఫ్లూ సోకిన వ్యక్తులు డయేరియా వాంతులు కూడా ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి.

ప్ర: ఫోర్క్ తినడం వల్ల స్వైన్ ఫ్లూ వస్తుందా?

జ: రాదు, స్వైన్ ఫ్లూ ఆహారం ద్వారా వ్యాప్తి చెందదు శుభ్రంగా సరైన విధంగా వండిన ఫోర్క్ ఆహారం వల్ల ప్రమాదం లేదు.

ప్ర: స్వైన్ ఫ్లూ సోకిన వ్యక్తి ఎప్పుడు ఇతరులకు వ్యాధిని వ్యాప్తి చేస్తాడు?

జ: వ్యాధి సోక్కిన 1రోజు ముందు నుండి సోకిన తర్వాత 7 రోజులు ఆ పైన కూడా ఇతరులకు వ్యాపిస్తుంది.అంటే వ్యాధి సోకిన వ్యక్తి తెలుసుకొనే లోపలే ఇతరులకు వ్యాప్తి చెందే అవకాశముంది.


ప్ర: స్వైన్ ఫ్లూ వ్యాధి సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ: మొదటిగా చాలా ముఖ్యమైనది చేతులు శుభ్రపరచుకోవడం సరైన నిద్ర ,శారీరక దడత్వం, నీరు ఎక్కువగా



డాక్టర్ మాదాల రాజేష్, ఎంబిబిఎస్

త్రాగడం ఒత్తిడికి దూరంగా ఉం డడం పోషక విలువలు ఉన్న ఆ హారం తీసుకోవడం ఫ్లూ వైరస్ ఉంటే వ్య క్తులకు ప్రదే శాలకు దూ రంగా ఉండటం.



ప్ర: స్వైన్ ఫ్లూ కి మందులు ఉన్నాయా?జ: ఉన్నాయి. సి డి సి సూచనలు మేరకు సెల్టిమివర్ లేదా జనమివిర్ మందులు చికిత్సకు నివారణకు అందుబాటులో ఉన్నాయి ఈ మందులు శరీరంలో వైరస్ వ్యాప్తిని నిరోధిస్తాయి తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గిస్తాయి వ్యాధి సోకిన 48 గంటలలోపు చికిత్స మొదలుపెడితే వైరస్ ని నిరోధించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ప్ర: స్వైన్ ఫ్లూ వైరస్ శరీరం వెలుపల ఎంతసేపు జీవించగలదు?

జ: మిగతా వైరస్ల మాదిరే ఇది కూడా శరీరం వెలుపల వాతావరణంలో రెండు గంటలు లేదా మరికొద్దిసేపు మాత్రమే వ్యాపి ంచడానికి సిద్ధంగా ఉండగలదు.

ప్ర: స్వైన్ ఫ్లూ వ్యాధి సోకితే ఏం చేయాలి?

జ: స్వైన్ ఫ్లూ లక్షణాలైనా జ్వరం దగ్గు తుమ్ములు ఒళ్ళు నొప్పులు జలుబు గొంతు నొప్పి వాంతులు విరోచనాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించండి మీకు స్వైన్ ఫ్లూ సోకినట్లయితే మీరు ఇంట్లోనే ఉండడం వల్ల ఇతరులకు దాని వ్యాప్తి చేయకుండా ఉండగలరు వ్యాధి తీవ్రంగా ఉన్నట్లయితే వెంటనే అత్యవసర చికిత్సకు వైద్యుని సంప్రదించండి.

ప్ర. పిల్లల్లో ప్రమాదకరం సంకేతాలు..

శ్వాస ప్రక్రియలో మార్పులు వేగంగా శ్వాస తీసుకోవడం, కష్టంగా శ్వాస తీసుకోవడం చర్మం రంగు మారడం, తెల్ల చర్మం వాళ్ళ కు బ్లూ గా, నల్ల డబ్బు వాళ్లకి బూడిద రంగులోకి మారడం.ద్రవపదార్థాలు తక్కువగా తీసుకోవడం మత్తుగా ఉండడం ఎక్కువగా నిద్రపోవడం ఎక్కువగా చిరాకుగా ఉండటం ఎక్కువగా ఏడవడం ఫ్లూ లక్షణాలు తగ్గిన జ్వరం తో దద్దుర్లు రావడం

ప్ర. పెద్దలలో ప్రమాదకర లక్షణాలు..

జ. ఆయాసం ఛాతి నొప్పి కడుపునొప్పి నీరసంగా మత్తుగా ఉండడం వాంతులు సైన్ఫ్లూ నివారణకు ఇన్ ఫ్లూయజా టీకా వేయించండి.

విలు విద్యలో బాలికల ప్రతిభ

సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 పతకాలు..



అర్చరీ పోటీల్లో పాల్గొన్న సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడాకా రులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం, పేడూరు గ్రామంలోని సింహపు రి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడి యం (సిబిఎస్ఇ) హై స్కూల్ బాలికలు ఆర్చరీ (విలువిద్య) పోటీల్లో అత్యద్భుతంగా రాణించి తిరుగు లేని బాణాలుగా దూసుకుపోతున్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (హైదరాబాద్) లో రాష్ట్ర స్థాయిలో సౌత్ జోన్ ఆర్చరీ టోర్నమెంట్లు జరిగాయి. ఈ టోర్న మెంట్లకు సింహపురి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీ డియం హైస్కూల్ నుంచి 18 మంది బాలబాలికలు హాజరయ్యారు. మామిడాల లక్ష్మి ప్రసన్న, కైతేపల్లి పుష్పలత, చింతాడ కావ్యశ్రీ, పూనమల్లి సా త్వికలు ఆర్చరీ అండర్ 14 విభాగంలో అత్యంత ప్రతిభను ప్రదర్శించి బ్రాంజ్ (కాంస్య) ప తకాలను సాధించగా, డి. ఉ మేష్ సాయి, ఎన్. ఉద్దిష్, ర వీంద్ర, జోనాతాన్, లిఖిత్, సా త్విక్, జగన్, భవిత, దేదీప్య, అశ్విత, జశ్వంత్, నితిన్, గోకుల్, అజయ్లు పార్టీసిపేషన్ సర్టిఫి కెట్లను అందుకున్నారు. ఆర్చరీలో కోచ్ విజయ్ భర ద్వాజ్ నుంచి క్రీడాకారులు శిక్ష ణ పొందారు. ఫిజికల్ డైరెక్టర్‌గా పి. అజిత్ వ్యవహారించారు.

స్కూల్ చైర్మన్ డి. శివ కు మార్ అంతర్జాతీయ స్థాయి ప్ర మాణలతో విద్యను అందించడంలోనే కాకుండా, ఆటపాటల్లోనూ విద్యార్థులను ప్రోత్స హించే విషయంలో ఏమాత్రం రాజీ పడడం లేదు అనేందుకు ఈ స్కూల్ బాలికలు అటు వి ద్యలోనూ, ఇటు క్రీడల్లోనూ అ త్యద్భుతంగా రాణిస్తుండడమే ఇందుకు నిదర్శనమని చెప్పవ చ్చు. మరోవైపు ప్రిన్సిపల్ జీన త్ బేగం మోగుల్ శిక్షణలో ఈ స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణ కు మారుపేరుగా నిలుస్తుండ డం మరో విశేషం. ఆర్చరీ పోటీ ల్లో తమ బిడ్డలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చేందుకు ప్ర త్యేక శ్రద్ధ చూపుతున్న చైర్మన్ శివకుమార్ను తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందిస్తున్నా రు. ఆర్చరీ పోటీల్లో పేడూరు గ్రామానికి రాష్ట్ర స్థాయి గుర్తిం పు తీసుకొచ్చిన క్రీడాకారులు లక్ష్మి ప్రసన్న, పుష్పలత, కావ్య శ్రీ, సాయి సాత్వికలపై గ్రామ స్తులు ప్రశంశల జల్లులు కురిపి స్తున్నారు. భవిష్యత్తులో జాతీ య, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షిస్తున్నా రు. ఆర్చరీ పోటీల్లో బ్రాంజ్ ప తకాలు సాధించిన తమ స్కూ ల్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిన విద్యార్థులను, కోచ్ భ రద్వాజ్ లను చైర్మన్ శివకు మార్, ప్రిన్సిపాల్ జీనత్ బేగం మొగల్, చైర్పర్సన్ విజితలు ప్రత్యేకంగా అభినందించారు. ఏదేమైనా తొలి ప్రయత్నం లో నే సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ ఆర్చరీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించి పతకాలను అందుకోవడం విశేషం.



క్రీడాకారులతో చైర్మన్ శివ కుమార్, స్కూల్ సిబ్బంది

పబ్లిక్ స్థలాలు కబ్జా

పొజిషన్ సర్టిఫికెట్లు పొంది విక్రయాలు

ఇటీవల కాలంలో భూముల ధ రలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములు, స్మశానాలు ఆక్రమణలకు గురౌతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజాప్రయోజనాల కోసం విడిచి పెట్టిన స్థలాలను (పబ్లిక్ పర్పస్) సైతం కొందరు కబ్జాకోరులు దర్జాగా ఆక్రమిం చుకొని అమ్మేసుకొంటుడడం గ మనార్హం. కాగా ఆక్రమణలోని పబ్లిక్ పర్పస్ స్థలాలను విడి పించాల్సిన అధికారులు అం దుకు భిన్నంగా పొజిషన్ సర్టిఫి కేట్లు జారీ చేస్తుండడం విడ్డూ రం.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ పంచాయతీ బిట్–2 పరిధి (కాకుపల్లి)లోని కొ న్ని లే అవుట్లలో పబ్లిక్ పర్పస్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారు లు విడిచి పెట్టిన 10 శాతం భూములను అదే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్ర మించుకొని దర్జాగా అమ్మేసు కొంటు న్నారు. ముత్తుకూరు రో డ్డులో కోట్ల రూపాయలు విలు వ చేసే పోర్టు సిటీ లే అవుట్ లోని పబ్లిక్ పర్పస్ స్థలాలను ఆక్రమించుకొని అమ్మేసి నట్లు ఇటీవల గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రియల్టర్ ఈ ప్రాంతంలోని 761, 762, 763 సర్వే నంబర్లలోని సుమారు 10 ఎకరాల్లో ప్లాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు పబ్లి క్ పర్పస్ కింద 10 శాతం అం టే ఒక ఎకరా భూమిని వదిలి పెట్టారు. అయితే పబ్లిక్ పర్పస్ కింద పంచాయతీకి వదిలి పెట్టి న భూమిని కొందరు ఆక్రమిం చుకొని ఎంచక్కా అమ్మేసుకొ న్నారు. . ఈ ప్రాంతంలో ఎకరా భూమి ధర రూ. 3 కోట్లు పలు కుతోంది. కాగా ఆక్రమణదారు లు ఆక్రమించుకొన్న భూమి వి లువ దాదాపు మూడు కోట్ల రూపాయలు వుంటుంది. పబ్లి క్ పర్పస్ స్థలాల్లో ప్రజలకు ఉ పయోగపడే పార్కులు, ఆల యాలు, గ్రంధాలయాలు, క మ్యూనిటీ హాల్స్ తదితరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ నిబం ధన. కాగా ప్రజోపయోగాలకు వినియోగించాల్సిన ఎంతో వి లువైన భూములు అమ్మేస్తున్న ప్పటికి సంబంధిత శాఖల అధి కారులు పట్టించుకోకుండా నిర్ల క్ష్యంగా వ్యవహారిస్తుండం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అక్రమార్కుల నుంచి ముడుపులు ముట్టుతుండ డంతో వల్లనే అధికారులు ప ట్టించుకోవడం లేదన్న విమర్శ లు వినిపిస్తున్నాయి. ఈ పబ్లిక్ స్థలం ఆక్రమణలతో వరిగొండ పంచాయతీ ఆదాయానికి మూడు



పబ్లిక్ స్థలాల అక్రమ ణకు గురైన పోర్టు సిటీ లే అవుట్

కోట్ల రూపాయల వర కు గండి పడినట్లయింది. ప్ర భుత్వ ఆస్తులను కాపాడాల్సి న అధికారుల్లో మాత్రం "చీమ కు ట్టిన" చందంగా కూడా చల నం లేకపోవడం ఒక విచిత్రం అయి తే, పబ్లిక్ పర్పస్ స్థలా లకు సాక్షాత్తు అధికారులే పొ జిషన్ సర్టిఫికేట్లు ఇస్తుండడం మరో విశేషం. జిల్లా కలెక్టర్ జో క్యం చేసుకొని పబ్లిక్ పర్పస్ స్థ లాల అక్రమణలపై కఠిన చర్య లు తీసుకొని పంచాయతీ ఆ స్తులను కాపాడాలని వరిగొండ గ్రామస్తులు కోరుతున్నారు.

'నారాయణ' వైద్య సేవలు విస్తృతం

ఎజిఎం డాక్టర్ శేఖర్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి

గడిచిన రెండున్నర దశాబ్దాల కాలంలో 'నారాయణ' వైద్య సంస్థలను విస్తృతం చేసినట్లు వైద్య శాల ఎజిఎం డాక్టర్ శేఖర్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని వారిని ప్రజాశక్తి పలకరించింది. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్‌లో అందుతున్న వైద్యసేవలను వివరించారు. అవి వారి మాటల్లోనే..


శేఖర్‌రెడ్డి, ఎజిఎం


హరిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరులో నారాయణ వైద్య సంస్థలు ఈ జిల్లా వాసులకే కాకుండా పరిసర ఐదు జిల్లాల ప్రజలకి సుపరిచితమని డాక్టర్ శేఖర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. నారాయణ వైద్య విద్యాసంస్థలు, నారాయణ విద్యాసంస్థల ద్వారా 1999వ సంవత్సరంలో గుర్తింపు పొందాయన్నారు. క్రమక్రమంగా అడుగులు వేస్తూ ప్రాథమిక, విద్య నుంచి ప్రొఫెషనల్ కోర్సులతో సరిపెట్టుకోకుండా వైద్యకళాశాల, సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను స్థాపించగలిగామన్నారు. శరవేగంగా అభివద్ధి చెందుతున్న వైద్య విద్యా సంస్థలు రకరకాలైన వత్తి వైద్య విద్యా కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుచ్చామన్నారు. నారాయణ వైద్య విద్యా సంస్థలు మెడికల్ కాలేజి, డెంటల్ కాలేజి, ఫిజియోథెరపి కాలేజి, ఫార్మశీకాలేజీ, నర్సింగ్ కాలేజి , పారామెడికల్ కోర్సులలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించావన్నారు. నారాయణ వైద్య విద్యా సంస్థలను 134 ఎకరాల సువిశాలమైన ప్రాంతంలో స్థాపించిప్రజలకు వైద్య సేవలందిస్తున్నామన్నారు.

1,450 పడకలు వైద్యశాల

నారాయణ మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న నారాయణ హాస్పిటల్ 1450 పడకలు కలిగి, 26కు పైగా జనరల్, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఒకేచోట కలిగి అత్యాధునిక పరికరాలతో, వసతులతో డి ప్రాథమిక, మాధ్యమిక, అత్యున్నతమైనటువంటి వైద్య సేవలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. 23 అత్యంత అధునాతన ఆపరేషన్ థియే టర్లను కలిగి ఉందన్నారు. 200 పడకల అత్యంత ప్రభావవంతమైన అత్యవసర చికిత్సా విభాగం 24/7 సేవలతో, నైపుణ్యం, అంతకు మించి అనుభవం కలిగిన వైద్య బందం, సేవాభావం కలిగిన నర్సింగ్ ఇతర పారామెడికల్ సిబ్బందిచే రోగులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు.

'నారాయణ' హాస్పిటల్ ప్రత్యేకతలు

ఇండియాలో ఎఫ్.డి–20 క్లారిటీ క్యాథలాబ్ కలిగిన ఏకైక వైద్యశాల. జీవదాస్ ట్రస్ట్ ద్వారా గుర్తింపు కలిగి అత్యధిక కిడ్నీమార్పిడీలు విజయవంతంగా చేసిన హాస్పిటల్ నారాయణ హాస్పిటల్ అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న వైద్య సేవా పథకంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రయివేటు హాస్పిటల్స్‌లో నారాయణే అగ్రగామిగా ఉందన్నారు. న్యూరోసైన్స్ విభాగంలో 3టెస్లా ఎం.ఆర్.ఐ. వీడియో ఈ ఈజి, ప్రత్యేకమైన బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్, ఎండోస్కోపిక్ న్యూరోసర్జరీలు, న్యూరో నావిగేషన్ ద్వారా మెదడు సంబంధిత శస్త్రచికిత్సలు సమర్ధవంతంగా చేయగలిగిన సదుపాయం ఉందన్నారు. మెడికల్ , సర్జికల్ గ్యాస్ట్రో విభాగంలో అత్యాధునిక 0.5 మీ.మీ ఎండోస్కోపి సదుపాయం, ల్యాప్రోస్కోపి ద్వారా పాంక్రియాస్, లివర్, తదితర శస్త్రచికిత్సలు నైపుణ్యంగా చేయగలిగిన బందం ఎళ్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన సెంట్రల్ ల్యాబొరేటరీ కలిగి ఆన్లైన్ ద్వారా రిపోర్టింగ్ కలిగి రేడియో డయాగ్నస్టిక్ రిపోర్టింగ్ సిస్టమ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. నారాయణ ఆస్పత్రిలో ఉన్న జనరల్ , సూపర్ స్పెషాలిటీ విభాగాలు: జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, పిడియాట్రిక్స్, గైనకాలజీ, రెస్పిరేటరీ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, ఈ.ఎన్.టి, ఆప్తమాలజి, యాక్సిడెంట్ ,ఎమర్జెన్సీ, ఫిజియో థెరపీ, డెంటల్, కార్డియాలజీ , కార్డియో థొరాసిక్ సర్జరీ, నెఫ్రాలజి, యూరాలజి , ఆంగ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, గ్యాస్ట్రోఎంటరాలజి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ప్లాస్టిక్ , కాస్మొటిక్ సర్జరీ, ఎండోక్రైనాలజీ విభాగాలు కలిగిన ఏకైక వైద్యశాల నారాయణ హాస్పిటల్ అని తెలిపారు.


నారాయణ హాస్పిటల్

సామాజిక బాధ్యత

ఈ వైద్య ,ఆరోగ్య సేవలు ఒక సామాజిక భాధ్యతగా భావించి ఈ సంస్థ ఈ సేవలను వివిధ రకాలుగా విభజించి అందిస్తున్నట్లు వారు తెలిపారు. అవి 1. నారాయణ ఆరోగ్యమస్తు పథకం, 2. నారాయణ మాత సేవాపథకం, 3. డావ ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం (ఆరోగ్యశ్రీ), 4. జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డీబీసిఎస్), 5. ఉచిత వైద్య శిబిరాలు, 6. ఉచిత రవాణా సౌకర్యం, 7. దత్తత, 8. మారుమూల ప్రాంతాలలో శిబిరాలు, 9. మొబైల్ హాస్పిటల్, 10. పాఠశాల విద్యార్థులకు వైద్య సేవలు, 11. వైద్యనారాయణం పత్రిక.వైద్యసేవల సామాజిక భాధ్యతతో సాధారణ వ్యాధులు, ప్రత్యేకమైన ఇతరత్రా వ్యాధులకు వివిధ ప్రాంతాలలో ప్రతినెలలో దాదాపు 60కి పైగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ శిబిరాలలో ప్రాథమిక పరీక్షలు, మరియు మందులు ఉచితంగా అందిస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా ప్రతి క్యాంప్ 20 నుంచి 30 మందికి ఉచిత రవాణా ద్వారా వచ్చి ఉచిత వైద్య చికిత్సలు పొందుతున్నట్లు తెలిపారు.

నారాయణ ఆరోగ్యమస్తు పథకం

నారాయణ ఆరోగ్య మస్తు పథకం నారాయణ వైద్య సంస్థల వ్యవస్థాపకులైన డాక్టర్ పొంగూరు నారాయణ మానస పుత్రిక అని తెలిపారు. నారాయణ మెడికల్ కాలేజ్ ని 1999లో స్థాపించారన్నారు. ఈ పథకాన్ని 2015 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చారన్నారు. జిల్లాలోనే కాకుండా పరిసర జిల్లాలైన ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుంచి అనేక మంది వివిధ వర్గాల ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు కలిగి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా సాధారణ వ్యాధులకు మాత్రమే కాకుండా కొన్ని ప్రత్యేకమైనటువంటి వ్యాధులకు కూడా ఆధునిక చికిత్సను 2014 జనవరి 6వ తేదీ నుంచి అమలుపరిచారన్నారు. ఈ పథకం ద్వారా నారాయణ జనరల్ హాస్పిటల్‌లో అవుట్ పేషంట్లు, ఇన్ పేషంట్లుగా ప్రతి విభాగంలో సాధారణ వ్యాధులు, సాధారణ శస్త్రచికిత్సలు, కాన్పులు, స్త్రీల గర్భకోశ వ్యాధులు, కీళ్ళ, ఎముకల వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, కంటి వ్యాధులు, చెవి, ముక్కు , గొంతు వ్యాధులు, చర్మ వ్యాధులు, మానసిక వ్యాధులకు వివిధ రకాలైన వైద్య పరీక్షల సేవలు పొందుతున్నారన్నారు. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ఉండే ప్రైవేటు మెడికల్ కాలేజ్ హాస్పిటల్స్‌లో ఒక్క నారాయణ హాస్పిటల్ మాత్రమే ప్రత్యేకంగా అందిస్తోంది. 2017 డిసెంబర్ వరకూ సుమారు 18 లక్షల మంది అవుట్పే షంట్లకు, 85 వేల మందికి శస్త్రచికిత్సలు, 45 వేల మంది మందుల ద్వారా చికిత్స పొందారని తెలిపారు.

మాతసేవా పథకం

నారాయణ మాతసేవా పథకం పేద, మధ్యతరగతి వివిధ వర్గాల గర్భిణులకు ఒక సంజీవని లాంటిదని వారు తెలిపారు. ఈ పథకాన్ని డాక్టర్ పొంగూరు నారాయణ మాతృమూర్తి అయిన పొంగూరు సుబ్బమ్మ 2016వ సంవత్సరం డిసెంబర్‌లో ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా గర్భిణులు గర్భం దాల్చిన రోజు నుంచి కాన్పు అయ్యే వరకూ ప్రతి దశలో ఉచిత వైద్య సేవలను పొందుతున్నారు. కాన్పు సమయంలో కాన్పుకోసం ఫోన్ చేసిన వారికి అన్ని వసతులతో కూడిన వాహనంలో ఆసుపత్రికి తీసుకొచ్చి, కాన్పు అయిన తరువాత తిరిగి వారి ఇంటి వద్దకు చేరుస్తున్నారన్నారు. అప్పుడే పుట్టిన పురిటి శిశువు నుంచి 12 ఏళ్ల వయస్సు వరకూ ఆ బిడ్డకు టీకా వైద్యం, ఇతరత్రా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యే వరకూ నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు (బ్లడ్, యూరిన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్) నిర్వహించి వైద్యసేవలందిస్తున్నారన్నారు.

అందుబాటులో ఆరోగ్యశ్రీ సేవలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నారాయణవైద్యశాల యొక్క వైద్య సేవలు ఈ సంస్థకి తలమానికంగా నిలిచా యని తెలిపారు. 438 వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. 5,15,015 మంది అవుట్ పేషంట్లుగా నమోదయ్యారు. ఇందులో 35,078 మందికి శస్త్ర చికిత్సలు, 23,824 మందికి వైద్య చికిత్సలు అందించి రాష్ట్రంలోనే ప్రథమశ్రేణిలో నిలిచిందన్నారు.

జిల్లా అంధత్వ నివారణ సంస్థ

డిబిసిఎస్ ముఖ్యంగా అంధత్వ నివారణ జాతీయ పథకం ద్వారా జిల్లాలోని కంటిశుక్లాల వ్యాధి బారినపడిన ప్రజలకు నారా యణ హాస్పిటల్ ద్వారా ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తుందన్నారు. . 2017 డిసెంబర్ నాటికి 17,875 మందికి కంటి శస్త్రచికిత్సలు చేసినట్లు వెల్లడించారు.

ఉచిత రవాణా సౌకర్యం

ఈ ఉచిత రవాణా సౌకర్యం ద్వారా దాదాపుగా 1500 గ్రామాలకు 7 బస్సుల ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పించామన్నారు. ప్రతి బస్సు ద్వారా రోజుకు 40 నుంచి 60 మంది పేషంట్లను హాస్పిటలు తీసుకొచ్చి వారికి వైద్య సేవలు అందించి తిరిగి వారి గ్రామాలకు చేర్చుతుందని తెలిపారు.

గ్రామాలు దత్తతు

దత్తత గ్రామాలైనటువంటి వెంకటాచలం, చింతారెడ్డిపాళెం గ్రామాలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు నెలకి 50 నుంచి 60 మంది ఇన్పేషంట్లుగా వైద్యచికిత్సలు పొందు తున్నట్లు వారు వెల్లడించారు. వైద్య శిబిరాలలో మాస్టర్ హెల్త్ చెకప్ ద్వారా వివిధ వర్గాల ప్రజలకు స్క్రీనింగ్ చేయడం ద్వారా రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ రోగులు ఉన్నట్లు గుర్తించారన్నారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలు కేవలం నామమాత్రపు ఛార్జీలతో చేస్తున్నట్లు తెలిపారు.

మొబైల్ వైద్యసేవలు

జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం ద్వారా ఈ మొబైల్ యూనిట్ను నడుపుతూ మారుమూల ప్రాంతాలకు ఈ యూనిట్స్ ద్వారా డాక్టర్లను, అనుబంధ సిబ్బందిని, ప్రాథమిక పరికరాలతో దాదాపుగా 80,000 నుంచి ఒక లక్ష మంది ప్రజలకు వైద్య సేవలందించినట్లు తెలిపారు. 2007 ఫిబ్రవరి నుంచి 2010 జూలై వరకూ 3 ఏళ్ల పాటు 27 గ్రామాలలో సంచరించి కుటుంబ నియంత్రణ శస్త్రచిక ిత్సలను గురించి వివరించినట్లు తెలిపారు.

విద్యార్థులకు వైద్య సేవలు

ఈ వైద్యసేవల కింద మొబైల్ బందం ద్వారా డాక్టర్లను, ఇతర సిబ్బందిని ప్రణాళికా ప్రకారం నిర్ణయించిన ప్రతి పాఠశాలకు వెళ్లి ప్రతి నెలకు సుమారు 1500 మంది పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ంత వ్యాధుల గురించి, పోషకాహార లోపం గురించి, కడుపులో నులిపురుగుల వ్యాధుల గురించి, అవ గాహన మరియు వైద్యం చేస్తున్నారు. ప్రత్యేకమైన వ్యాధులు కలిగిన విద్యార్థులను తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

వైద్య నారాయణం పత్రికలో సమాచారం...

వైద్యనారాయణం పత్రిక ద్వారా నారాయణ వైద్య కళాశాలలో లభించే అత్యాధునిక వైద్య సేవల గురించి స్పెషలిస్టు డాక్టర్ల గురించి, చికిత్స తీసుకున్న తరువాత ప్రత్యక్ష సాక్షుల అనుభవాలను ఈ పత్రికలో ప్రచురిస్తున్నట్లు తెలిపాఉ. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు చేరువచేస్తూ ముఖ్యంగా డాక్టర్లకు, లైబ్రరీలకు, ఉద్యోగస్తులకు, ఆర్.ఎం.పి వైద్యులకు, పి.ఎం.పి వైద్యులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, మెడికల్ షాపులకు, వైద్య పరంగా అనుబంధం ఉన్న అన్ని వర్గాల వారికి సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు



ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



అభివృద్ధి పథంలో నెల్లూరు డెవలప్‌మెంట్ అథారిటీ (NUDA)

లక్ష్యాలు

- ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి సాధించుట
- నుడా ప్రాంతంలోని మంజూరు చేయబడినట్టి మాస్టర్ ప్లాన్ క్రింద కవర్ చేయబడునటువంటి పాంత కొరకు మాస్టర్ ప్లాన్ రూపొందించుట
- మంచి అనుసంధాన వెసులబాటు కల్పించు
- చారిత్రక కట్టడాలను సురక్షితంగా ఉంచుట మరియు పర్యావరణ పరిరక్షణ.
- గృహ నిర్మాణం మరియు గృహ నిర్మాణ ప్లాట్ల
- కొరకు ప్రభుత్వ భూములు / భూమి పూలింగ్ అభివృద్ధి పరుచుట ద్వారా ఆదాయం కల్పించుట.
- విధానాల మాస్టర్ ప్లాన్లలోని పారిశ్రామిక జోన్ల కేటాయింపు ద్వారా ఉపాధి కల్పించుట.

విధులు:

- అమలులో ఉన్న నియమాల ప్రకారం భవనాలు /లే అవుట్స్ కొరకు అభివృద్ధి అనుమతులు జారీ చేయుట.
- అవసరమైన చోట మౌళిక సదుపాయాలను మరియు అనుసంధానతను గుర్తించుట మరియు కల్పించుట.
- ప్రజల అవసరాలను తీర్చుట కొరకు భారీ స్థాయిలో రిక్రియేషన్ సౌకర్యాలను అభివృద్ధి పరుచుట మరియు అర్బన్ ఫారెస్ట్రీ చేపట్టుట.
- అథారిటీని నడుపుటకు రెవెన్యూ పెరుగుదలకు ప్రభుత్వ / మున్సిపల్/ పంచాయతీ భూములలో (లే అవుట్ ఖాళీ స్థలాలు కాకుండా) వాణిజ్య సముదాయాలు మరియు షాపుల నిర్మాణం

ఆమోదిత లే అవుట్స్ ప్రయోజనాలు:

- పార్కులు మరియు క్రీడా మైదానాల అభివృద్ధి కొరకు అవసరమైన భూమి అందుబాటులో ఉంటుంది.
- రోడ్ వెడల్పు మరియు సర్క్యులేషన్ విధానం తగిన విధంగా ఉంటుంది.
- లే అవుట్ విధానం పొరుగు ప్రాంతానికి సమీకృతం చేయబడి ఉంటుంది.
- భవనాల నిర్మాణానికి సులభంగా ఆమోదం ఉంటుంది. నిర్దిష్ట భూమి ప్రయోజనాలు తెలిపే విధంగా ఉంటుంది. ఆస్తి టైటిల్ స్పష్టంగా ఉటుంది.
- సులభమైన విధనాలతో రుణాలు లభిస్తాయి.

భవనాల పరిమితుల వలన లాభాలు

- సరైన గాలి, వెలుతురు ఉంటుంది. ప్రామాణిక నిబంధన ప్రకారం నిర్మాణం ఉంటుంది.
- సులభంగా గృహ రుణాలు లభిస్తాయి.
- నిబంధనల ప్రకారం ఆస్తి పన్ను విధించబడుతుంది.
- విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ మరియు పారిశుద్ధ్య కనెక్షన్లు స్థానిక సంస్థల ద్వారా ఏర్పాటు చేయబడతాయి.
- అవసరమైన పార్కింగ్ స్థలాలు ఉంటాయి.

అనధీకృత లే అవుట్ల వలన నష్టాలు

- సాధారణ మార్కెట్ విలువపై 14% ఖాళీ స్థల వ్యయం మరియు బెటర్‌మెంట్ ఛార్జీలు కూడా విధించబడతాయి.
- నిబంధనల ప్రకారం ఏ సమయంలోనైనా కూలగొట్టుటకు ఆస్కారం ఉంటుంది.
- 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా భూమి విలువలో 20% లేదా రెండూ విధించబడుతుంది.
- నేరాన్ని అదే విధంగా కొనసాగిస్తే ప్రతీ రోజూ భూమి విలువ 1% జరిమానా విధించబడుతుంది.
- కొద్దిపాటి జాగా కూడా ఉండదు. హార్వెస్టింగ్ కట్టడాలు లోపించుట వలన గ్రౌండ్ వాటర్ టేబుల్ తగ్గిపోతుంది.
- పట్టణాభివృద్ధి ప్రణాళికకు సరిపడదు. మౌళిక సదుపాయాలు, ఇరుకు సమస్యలు వస్తాయి.
- సరిగ్గా లేని క్రమ రహితమైన రోడ్ విధాన అనుసంధానత వలన
- యాక్సిడెంట్లు సంభవిస్తాయి., పట్టణం వరదలకు గురి అవుతుంది డ్రైనేజీ మరియు పారిశుద్ధ్యం చాలా దీన స్థితిలో ఉంటుంది.

అనధీకృత భవనాల వలన నష్టాలు:

- వార్షికంగా ఆస్తి పన్ను రెట్టింపు చెల్లించాల్సి వస్తుంది.
- విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజ్, పారిశుద్ధ్యంతో వ్యవహరించే ఫంక్షనల్ / లైన్ ఏజన్సీలు ఇవ్వబడవు.
- నిబంధనల ప్రకారం ఏ సమయంలోనైనా కూలగొట్టుటకు ఆస్కారం ఉంటుంది.
- 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా భూమి విలువలో 20% లేదా రెండు ఉంటాయి.
- నేరాన్ని అదే విధంగా కొనసాగించిన పక్షంలో ప్రతీ రోజూ భూమి విలువలో 1 % జరిమానా విధించబడుతుంది.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వై.ఎస్.ఆర్.క్రాంతి పథం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ప్రజాశక్తికి 43rd Anniversary

గ్రామీణాభివృద్ధి సంస్థ - వై.ఎస్.ఆర్ క్రాంతి పథకం ద్వారా జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల సమర్థవంతంగా అమలు జరుగుతున్నాయి

వైఎస్ఆర్ పెన్షన్ కానుక

ఈ పథకం కింద జిల్లాలోని 3,04,686 మంది లబ్దిదారులకు రూ.85,27 కోట్లను ప్రతి నెలా అందజేయడం జరుగుతున్నది.

ఎస్‌హెచ్‌జి బ్యాంకు లింకేజి

ఈ పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరమునకు 26,176 పొదుపు సంఘాలకు గాను రూ.1036.20 కోట్లు లక్ష్యంగా ఇప్పటి వరకు 6,981 పొదుపు సంఘాలకు రూ.279.05 కోట్లు ప్రగతిని సాధించడం జరిగింది.

వైఎస్ఆర్ సున్నావడ్డీ

తేది: 01-04-2019 నాటికి అప్పు నిల్వ ఉన్న సంఘాలకు మరియు తేది: 01-04-2019 నాటి నుండి ఋణం పొందిన రూ.3.00 లక్షలు వరకు అప్పు నిల్వ ఉన్న జిల్లాలోని 34,238 సంఘాలకు రూ.52.61 కోట్లు మంజూరు చేయడం అయినది.

వైఎస్ఆర్ ఆసరా

బ్యాంకు ఋణం తీసుకోని అప్పు నిల్వ ఉన్న జిల్లాలోని ఇప్పటి వరకు 27,010 పొదుపు సంఘాలలోని 2,72,887 మంది సభ్యులకు రూ.617.91 కోట్లను వైఎస్ఆర్ ఆసరా పథకం కింద చెల్లించడం జరిగింది. 2019 ఏప్రిల్ 11 నాటికి అప్పు నిల్వ ఉంది సక్రమంగా చెల్లిస్తున్న సంఘాలకు ఆ పథకం కింద చెల్లించడం జరిగింది

జగనన్నతోడు

ఈ పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1,23,228 మంది చిరు వ్యాపారులను గుర్తిం రూ.123.23 కోట్లు మంజూరు చేయుటకు 6వ విడత ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటి వరకు 11,820 మందికి రూ.11.82 కోట్ల మంజూరు చేయడమైనది.

పెరటికోళ్ళ పెంపకం (BYP)

ఈ పథకం ద్వారా జిల్లాలో మొదటి విడత 5795 మంది లబ్దిదారులకు రూ.2.32 కోట్లు మంజూరు చేయడమైనది మరియు రెండో విడత 4,000 మంది లబ్దిదారులకు రూ.1.40 కోట్లు మంజూరు చేయడమైనది.

గమనిక : జీవనోపాదులు కల్పించుటలో భాగంగా ఈ పథకం ద్వారా జాతీయ స్థాయిలో "స్కోచ్ అవార్డ్" అందుకోవడం జరిగింది.

వైఎస్ఆర్ చేయూత

ఈ పథకం క్రింద 45 నుండి 60 ఏళ్ళ మధ్య వయస్సు గల యస్.సి., ఎస్టీ, బి.సి., మైనార్టీ వర్గాల మహిళలకు ఏటా రూ.18,750/- చొప్పున నాలుగేళ్లలో రూ.75,000 ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. జిల్లాలో 1,22,492 లబ్దిదారులను గుర్తించి రూ.229.70 కోట్లు మంజూరు చేయడమైనది.

స్త్రీనిధి

పొదుపు మహిళలకు తక్షణ రుణ సహాయము అందించే విధానములో మహిళా భాగస్వామ్యంతో వారి స్వీయ యాజమాన్యం ద్వారా ఏర్పడిన బ్యాంకే స్త్రీనిది. ఈ పథకం ద్వారా జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను 3305 మందిలబ్దిదారులకు రూ.16.80 కోట్లు మంజూరు చేయడమైనది.

ఉన్నతి (ఎస్‌సి-ఎస్‌టి సబ్ ప్లాన్)

ఈ పథకం కింద జిల్లాలోని షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూలు ట్రైబ్ వారిని గుర్తించి 3,721 మంది లబ్దిదారులకు రూ.20.00 కోట్లు మంజూరు చేయడమైనది.



శ్రీ హరి నారాయణన్. యం, ఐ.ఎ.ఎస్.,
జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అండ్ చైర్మన్ - డిఆర్‌డిఎ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.



శ్రీ కె.వి.సాంబశివ రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఇడి.,
ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

జిల్లా సమగ్రాభివృద్ధిలో

అదాని కృష్ణపట్నం పోర్టు కీలకం



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో కృష్ణపట్నం పోర్టు కీలకం అని చెప్పవచ్చు. 1996 మార్చి 10న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేశంలోనే ప్రయివేటు రంగంలో ఈ పోర్టును అభివృద్ధి చేసేందుకు నాట్కో కంపెనీకి అప్పగించారు. దివంగత మఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఈ పోర్టును సందర్శించారు. తాము అధికారంలోకి రాగానే పోర్టును అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. అక్కడ ఓ మొక్కను నాటారు. అనంతరం 2004లో కాంగ్రెస్ విజయం సాధించింది. వైఎస్ఆర్ సిఎం అయ్యారు. పోర్టు నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. నవయుగ కంపెనీకి అప్పగించారు. రాష్ట్ర ప్రభుత్వం 13 శాతం, నాట్కో కంపెనీ 13 శాతం, నవయుగ కంపెనీ 74 శాతం పెట్టుబడి పెట్టి అభివృద్ధి చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. దనికి అనుగుణంగానే నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి. 2007లో అప్పటి యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ జాతికి అంకితం చేశారు. అప్పటికే పోర్టును అభివృద్ధి చేయడంలో ఇతర దేశాల ప్రతినిధులు ఈ రేవు నుంచి వ్యాపార లావాదేవీలు ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలు ఈ రేవు ద్వారానే తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇతర దేశాలు, వ్యాపార వేత్తలు బస చేసేందుకు ముత్తుకూరులో స్టార్ హోటల్స్‌ను స్థానికులే నిర్మించారు. ఈ రేవు నుంచి దేశంలోనే వివిధ ప్రాంతాలకు తమ సరుకుఉలను రవాణా చేసుకునేందుకు రోడ్డు, రైలు మార్గాల కోసం పోర్టు యాజమాన్యం ఎంతో కృషి చేసింది. ప్రస్తుతం కృష్ణపట్నం పోర్టు అదాని గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ కింద ఉంది. ఆదాని కృష్ణపట్నం పోర్టుగా కొనసాగుతోంది.

కృష్ణపట్నం ఓడరేవు అరుదైన, మరియు చారిత్రక మైలు రాయిని సృష్టించింది. ఎంవి ఎన్ఎస్ హైరూన్ డిసెంబర్ 29, 2022 తెల్లవారు జామున విజయవంతంగా కృష్ణపట్నం ఓడరేవు పరిమితుల నుంచి చైనాకు బయలదేరింది. ఈ క్షణం కృష్ణపట్నం ఓడరేవు రికార్డులలోనే కాకుండా భారతదేశ సముద్ర చరిత్రలో కూడా సువర్ణక్షరాలతో నమోదైంది. భారతీయ సముద్ర పరిశ్రమలో మొట్టమొదటి సారిగా గరిష్టంగా 17.88 మీటర్ల డ్రాఫ్ట్ పూర్తిగా లోడు చేయబడిన కేప్ సైజర్ షిప్ 168100 టన్నుల ఇనుప ఖనిజాన్ని లోడు చేసిన తర్వాత బయలుదేరింది. ఇది భారతీయుల ఓడ రేవుల నుంచి ఇప్పటి వరకూ ప్రయాణించిన అత్యంత లోతైన డ్రాఫ్ట్. ఇది అపూరూపమైన ఘనత. కృష్ణపట్నం ఓడరేవు యొక్క సూపర్ ఎఫెక్టివ్ టీమ్‌కు బోలెడన్ని ప్రశంసలు వచ్చాయి. కృష్ణపట్నం ఓడరేవు బృందం యొక్క కృషి, అంకిత భావం గురించి ప్రత్యేకంగా ప్రశంసలు వచ్చాయి. కృష్ణపట్నం ఓడరేవకు గొప్ప భవిష్యత్తు ఉంది. ఇది త్వరలోభారతీయ విదేశీ వాణిజ్యంలో దిగ్గజ పోర్టుగా మారబోతుంది.

అదాని కృష్ణపట్నం పోర్టులో యాక్సెస్ సెంటర్ ప్రారంభం

గోపాలపురంలోని అదాని కృష్ణపట్నం పోర్టులో యాక్సెస్ సెంటర్‌ను పోర్టు సిఇఒ జిజెరావు ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిటర్ మేనేజ్‌మెంట్ పద్ధతి ద్వారా ఆన్‌లైన్‌లో ఈ పాస్ అందజేయడంపై హర్షం వ్యక్తం చేశాఉ. అదాని కృష్ణపట్నం పోర్టులో వివిధ పనుల కోసం లేదా, సందర్శనల కోసం వచ్చేటువంటి వ్యక్తులు విధిగా ఈ పాస్ కలిగి ఉండాలని, దానికి ఈ విజిటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సులభతరంగా పొందేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విజిటర్స్ ఆధార్, లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులు ఉపయోగించి మీరు తెలిపిన సెల్‌ఫోన్‌కు మెసేజ్ ద్వారా మీ యొక్క ఫొటోతో క్యూఆర్ కోడ్ కలిగిన ఈ పాస్ పొందవచ్చునని సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్ చెప్పారు. ఈ పాస్ పొందిన వారు అందులో తెలిపిన వివరాల ప్రకారం ఆయా ప్రాంతాలకు మాత్రమే పోర్టులోకి అనుమతించబడతారని ఆయన తెలిపారు.

అంతర్జాతీయ విద్యా ప్రమాణాలే లక్ష్యం..!

సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్స్ ఛైర్మన్ శివకుమార్ వెల్లడి

అంతర్జాతీయ విద్యా ప్రమాణాలే లక్ష్యంగా విద్యా బోధన చేస్తున్నట్లు సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్స్ కరస్పాండెంట, ఛైర్మన్ దగ్గు శివకుమార్ తెలిపారు. జిల్లాలోని తోటపల్లిగూడూరు మండలం పేదూరు పం చాయతీలో ఉన్న సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ వెలసింది. ఆ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య ను అందించే తొలి స్కూల్‌గా సింహపురి ఇంటర్నే షనల్ విద్యా సంస్థలకు గుర్తింపు లభించినట్లయిందని శివకుమార్ తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన్ను ప్రజాశక్తి ఇంటర్వ్యూ చేసింది. గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు ఉద్దేశ్యం ఆయన మాటల్లోనే....

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రశ్న : పల్లెలో అంతర్జాతీయ స్కూల్ ఆలోచన ఎందుకొచ్చింది ?

జవాబు : ఆర్థిక స్థోమత కలిగిన తల్లిదండ్రులు మాత్రమే తమ బిడ్డల ను ఇంటర్నేషనల్ స్కూల్లో చదివిస్తుంటారు. అయితే తమ బిడ్డలను అంతర్జాతీయ విద్యాస్థాయి ప్రమాణాలు కలిగిన స్కూల్లో చదివించాలన్న ఆశ సామాన్య, మధ్య కుటుంబాల వారిలో కూడా వుండడం సహజం. అయితే పట్టణాలు, నగరాలకు తమ బిడ్డలను పంపి చదివించే స్థోమత లేకపోవడంతో మిన్న కుండి పోతున్నారు. దాంతో గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్కూల్ను ఏర్పాటు చేసి, వా రికి అందుబాటులో ఫీజులు వుండేలా పేదూరు లో సింహపురి పేరుతో ఇంటర్నేషనల్ స్కూల్ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్లేక్లాస్ నుంచి సెవంత్ క్లాస్ వరకు ప్రారంభించాము. దశలవారీ గా అప్గ్రేడ్ చేస్తాము.

ప్రశ్న: విద్యా ప్రమాణాలు ఏస్థాయిలో వుంటాయి ?

జవాబు: అంతర్జాతీయ స్థాయిలో ఉంటాయి. అత్యుత్తమ స్థాయిలో విద్యా ప్రమాణాలను అం దించడమే తన ముందున్న ఏకైక లక్ష్యం. ఈ వి షయంలో రాజీ పడడం అంటూ ఉండదు.

ప్రశ్న : సిబిఎస్ఇ సిలబస్‌పై ఉద్దేశ్యం

జవాబు : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేష న్ (సిబిఎస్ఇ) అనేది ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్స్కు భారతదేశంలో జాతీయ స్థాయి విద్యా మండలి. జాతీయ లక్ష్యాలకు అనుగుణం గా విద్యలో నాణ్యమైన ప్రమాణాలను సాధిం చేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం, టీచర్ల వత్తిపర మైన సామర్థ్యాలను నవీక రించడం, సాధికారత కార్యక్రమాలను నిర్వహించడం వం టి అంశాలు సిబిఎస్ఇ సిలబస్ లో వుంటాయి.

ప్రశ్న : విద్యతోపాటు ఏఏ రంగాలలో ప్రోత్సహిస్తారు ?

జవాబు : విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహి స్తాము. విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించేలా ప్రణాళికలు సిద్ధం చేశాము. ముఖ్యంగా ప్రస్తు తం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతున్న క్రికె ట్, టెన్నీస్, వాలీబాల్, స్కేటింగ్, ఫుట్బాల్, స్వి మ్మింగ్, అథ్లెటిక్స్, బ్యాడ్మెంటన్, మార్షల్ ఆర్ట్స్, టేబుల్ టెన్నీస్, ఆర్చరీ (విలువిద్య) తదితర క్రీ డల శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరుగుతుంది.

ప్రశ్న: సౌకర్యాలు ఎలా ఉంటాయి ?

జవాబు : స్మార్ట్ బోర్డులతో బ్రైట్ ఎయిర్ కండి షన్డ్ తరగతి గదులు, అద్భుతమైన లైబ్రరీ, కెరీర్ మార్గదర్శక సెల్, కంప్యూటర్ ల్యాబ్, అద్భుత మైన క్రీడా సౌకర్యాలు, విశాలమైన క్యాంపస్, బహుళ ప్రయోజన కార్యాచరణ బ్లాక్ తదితర సౌకర్యాలను కల్పించడం జరిగింది. అంతేకాక క్లోజ్డ్ సర్క్యూట్ కెమరా (సిసి)ల నిఘాలో క్యాం పస్, తరగతి గదులు వుంటాయి. క్రమ శిక్షణను అలవర్చడం ద్వారా ర్యాగింగ్కు అవకాశం లే కుండా చూస్తాము. ఆరోగ్యం, శుభ్రతకు ప్రాధాన్య త వుంటుంది. ఇందుకోసం నిత్యం క్లీన్ గా మరు గు దొడ్లను వుంచడం, అర్హులైన వైద్యులు, నర్సు ల పర్యవేక్షణ, వినోదంతోపాటు విహార యాత్రల కు కూడా ప్రాధాన్యత ఇస్తాము.

ప్రశ్న: విద్యార్థులకు ఇంకేమి అవసరమని గుర్తించారు ?

జవాబు : అన్ని అంశాలలో కూడా ప్రపంచ స్థాయిలో రాణించాలన్నదే తమ ఆలోచన. అంతే కాక నేటి సమాజంలో ప్రపంచ పౌరసత్వం కోసం విద్యార్థులను సిద్ధం చేసే విద్యా అనుభవాన్ని అందించాలన్న అవసనాన్ని గుర్తించడం జరిగిం ది. ఆ మేరకు కషి చేస్తున్నాము.

ప్రశ్న: విద్యార్థులకు విరామం ఉంటుందా..?

జవాబు : విద్యార్థులకు వారంతంలో విరామ ముంటుంది. అలాగే భారీ సైజ్ స్క్రీన్పై ప్రజాధ రణ పొందిన చలన చిత్రాల ప్రదర్శన, ముఖ్య మైన క్రీడా సంఘటనల ప్రొజెక్షన్, నెలకు ఒకసా రి వార్డెన్ల పర్యవేక్షణలో స్కూల్ బస్సులో బోధ నా సిబ్బందితో కలసి విహార యాత్రలు నిర్వహించడం ద్వారా విద్యార్థు లకు విరామం కల్పిస్తా ము.



దగ్గు శివకుమార్

ప్రశ్న : లక్ష్యాలను ఎలా అధిగమిస్తారు ?

జవాబు : తమంతట తామే అత్యుత్తమంగా రా ణించేందుకు ప్రోత్సహిం చడం, అందుకు అవస రమైన అబ్యాస వాతావరణాన్ని అందివ్వడం, అంతేకాక శాశ్వత విలువల గురించి తెలియజే యడం, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభి వద్ధికి కషి చేసి, అనుకున్న లక్ష్యాలను అధిగ మించెందుకు కషి చేస్తాము.

ప్రశ్న : ఇంకేమైనా ఆలోచనలు ఉన్నాయా ?

జవాబు : ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తిం పు పొందిన భారతీయ సంస్కతిపై పిల్లలకు అ వగాహన క లిగించడం జరుగుతుంది. ఇందుకో సం భారతీయ సంస్కతి విలువలు, వాటి స్వ రూపం, అలాగే గ్లోబల్ డి మెన్షన్, సమర్థత కలిగి న పాఠ్యాంశాలను అందివ్వడం, భారతదేశ సం స్కతిని తెలిపే విధంగా పాఠశాల వాతావరణా న్ని సష్టించడం జరిగింది. మరి ముఖ్యంగా ఈ 21వ శతాబ్దపు సవాళ్ళను ఎదుర్కొనేందుకు అ వసరమైన ఆత్మ విశ్వాసాన్ని కలిగించేందుకు, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించే కషి చేస్తాము.

ప్రశ్న: ఫీజులు ఎలా ఉంటాయి ?

జవాబు : తమ సింహపురి ఇంటర్నేషనల్ స్కూ ల్స్ ఫీజులు సామాన్యులకు సైతం అందుబా టులో వుంటాయన్నా రు. అంతేకాక సెంట్రల్ సి లబస్ తో ప్రతి సబ్జెక్టులో ఎంతో నైపుణ్యం, అను భవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన వి ద్యాబోధన సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ ప్ర త్యేకత అని ఛైర్మన్, కరస్పాండెంట్ శివకుమార్ తెలిపారు.




సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ శివకుమార్

ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విధానంలో

ఊపిరితిత్తులకు మెరుగైన చికిత్సలు

'మెడికవర్' పల్మనాలజీ విభాగం వైద్యులు కౌశిక్‌రెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు

ఊపిరితిత్తులను ఎంత స్పష్టంగా చూడగలిగితేనే వాటిలో ఏర్పడిన సమస్యలను అంత బాగా అర్థం చేసుకోవచ్చని, ఆ సమస్యలను అధిగమించేందుకు అవసరమైన వైద్యచికిత్సలు అందజే యడం వైద్యునికి సులువు అవుతుందని మెడికవర్ వైద్యశాల పల్మనాలజీ విభాగం వైద్యులు కె కౌశిక్‌రెడ్డి తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన్ను సంప్రదించగా ఊపిరితిత్తుల వైద్యానికి సంబంధించి పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విధానంలో ఉపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులను ఖచ్చితంగా నిర్ధారించడమే కాకుండా స్పైన్‌ఫ్లూ, మందులకు లొంగని ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబం ధించిన రుగ్మతలకు పరిష్కార మార్గం చూపే అత్యాధునిక చికిత్సలను ఇంటర్వెన్షనల్ పల్మ నాలజీ చికిత్సలు నేడు మెడికోవర్ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగించి ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలను ఏ విధంగా అధిగమి ంచగలమో వివరించారు.

కాలుష్యం కారణం..

పాతరోజుల్లో వాతా వరణ కాలుష్యం తక్కువగా ఉండేది, పొగాకు ఉత్పత్తులు వినియోగం చాలా తక్కువగా ఉండేది, దీని వల్ల ఊపిరితిత్తులకు సంబంధి ంచిన సమస్యలు వీలైనంత వరకు తక్కువగా ఉండేవని తెలిపార. నేడు మనిషి యాంత్రిక జీవన విధానానికి అలవాటు పడటం వల్ల, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఎక్కువ కావడం, మద్యపాన సేవనం వయస్సుతో నిమిత్తం లేకుండా పోవడం, ఉద్యోగ, ఉపాధి పరమైన మానసిక ఒత్తిడిలకు గురికావడం, స్మోకింగ్ చేయడం వల్ల ఉపిరితిత్తులు దెబ్బతింటున్నాయన్నారు. చిన్నతనంలో ఉన్న ఆస్తమా సమస్య వయస్సు పెరగటంతోపాటు సమస్య తీవ్రతరం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. ఈ





డాక్టర్ కౌశిక్‌రెడ్డి

నేపథ్యంలో ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వెంటనే వైద్యశాలకు వచ్చి పల్మనాలజీ విభాగంలో చికిత్స తీసుకోవాలన్నారు.


మెరుగైన చికిత్సలు

పల్మనాలజీ అంటే ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపే విభాగం. దగ్గు, గళ్లరావడం, ఆయాసంగా ఉండటం, పిల్లి కూతలు, జ్వరం రావడం, తెలియకుండా శరీర బరువు తగ్గిపోవడం, దగ్గిన సమయంలో వచ్చే గళ్లలో రక్తం పడటం వంటి లక్షణాను కలిగి ఉండటాన్ని గమనిస్తే తక్షణమే పల్మనాలజీ వైద్యుడిని, లేదా జనరల్ ఫిజీషియన్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమస్యలతో బాధపడుతున్న వారికి గతంలో ఎక్స్‌రే, సిటి స్కాన్, రక్త పరీక్షలు చేసి వ్యాధిని నిర్ధారణ చేస్తారన్నారు. ఈ పరీక్షలు నిర్వహిం చడం ద్వారా వైద్యుడు ఖచ్చితమైన చికిత్సలు అందజేయడం సాధ్యం కాదు. వైద్య విద్యాబోధనకు మానవుని సాంకేతిక పరిజ్ఞాన్ని తోడు కావడంతో అత్యంత ఆధునికమైన పరికరాలు అనేకం అందుబాటులోకి వచ్చాయి. అటువంటి ఆధునాతనమైన పరికరాల సప ాకారంతో (బ్రాంకో స్కోపి పరీక్ష) ఊపిరితిత్తుల ఎండో స్కోపి , ఎండోబ్రాంకిల్ అల్ట్రా సౌండ్ (ఈబజ్), తోరకో స్కోపీ పరీక్షలు నిర్వహించి ఊపిరితిత్తుల్లో ఎక్కడ సమస్య ఉన్నది, ఆ సమస్య ఎటువంటిది, ఆ సమస్య నివారణకు ఎటువంటి చికిత్సలు చేయాలో వైద్యులు నిర్ధారించుకోవడం సాధ్యమౌతుం దన్నారు. ప్రారంభదశలోనే సమస్యను గుర్తించి చికిత్సలు ప్రారంభించడం ద్వారా వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించడం సులభతరం అవు తుందన్నారు. గతంలో ఈ అధునాతన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడే వారు చెన్నయ్, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి పరీక్షలు చేసుకోవాల్సి ఉండేద న్నారు. దీని వల్ల ఆర్థిక, భాషాపరమైన ఇబ్బందులు తలెత్తడంతోపాటు, సమయానికి వ్యాధిని గుర్తించకపోవడం, చికిత్సలు ప్రారంభిం చకపోవడంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుండేదన్నారు. అత్యాధునిక పరికరాలు జిల్లాలోని మెడికోవర్ వైద్యశాలలో అందుబాటులో ఉన్నయన్న తెలియకపోవడం, వాటి వల్ల ఆర్థిక ఇబ్బందులను అధిగమించడం, శారీరక, మానసిక ఇబ్బందులను అధిగమించడం వంటి వాటిపై అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. కరోనా సమయంలో ఈ ఆధునిక పరికరాలను వినియోగించడం, పరీక్షలు చేయడం, సకాలంలో సరైన వైద్యం అందజేయడంతో అనేక మంది ప్రాణాలను కాపాడటం సాధ్యమైంది. ఊపిరితిత్తులు ఒక బెలూన్‌తో సమానంగా భావించడవచ్చు. ఆస్తమా, సిఓపిడి, నుమోనియా, టిబి, లంగ్ కేన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన ప్పుడు ఆ బెలూన్‌కు గాయం ఏర్పడుతుంది. ఆ సమయంలో శ్వాస తీసుకోవడం కష్టమౌతుంది. ఈ కష్టానికి గల కారణం ఊపిరితిత్తులకు సంబంధించిన నాళాలు కుంచుకొని పోతాయి. ఆ సమస్యను సకాలంలో గుర్తించి స్టంట్ వేయ డం ద్వారా శాస తీసుకొనే సమయంలో ఎటు వంటి సమస్య నివారించడం సాధ్యమౌతుంది. ఈబజ్ పరీక్షల ద్వారా లంగ్ క్యాన్సర్ అనేది ఏ స్టేజీలో ఉన్నది, ఊపిరితిత్తుల్లో ఎంత వరకు వ్యాప్తి చెంది ఉన్నది, దానికి ఎటువంటి చికిత్సలు చేయవచ్చు అనేది నిర్ధారణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

సోషల్ మీడియా...భిన్న ధోరణలు

మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు
తోడు కావడం కోసం

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణీని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలిం చడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసు కురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచే యడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే



సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరి స్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగిం చుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్ని స్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికి తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగిం చుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహాలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. లాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద ముఠాలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్య వాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నిం చడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియో గించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వా మ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది.

డిగ్రీ ఫలితాల్లో సత్తాచాటిన 'కృష్ణచైతన్య'



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు

ప్రజాశక్తి -నెల్లూరు : విఎస్‌యు విడుదల చేసిన ఐదో సెమిస్టర్ ఫలితాల్లో కృష్ణచైతన్య కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వికష్ణారెడ్డి పి చంద్రశేఖర్‌రెడ్డి (ఎంఎల్‌సి) విలేకర్లతో మాట్లాడారు. బిఎస్‌సిలో షేక్ దులిషా 99.8 శాతం ఎ. సుష్మ , ఎస్ డి అన్ జూమ్ పైషా 99.5శాతం పి. సుజిత 99.2శాతం, భార్గవి 99శాతం పూజిత పి. రితికా ఎస్. మౌనిక షేక్ .మనీషా 98.5శాతం సాధించారన్నారు. బిసి ఎలో ధరణి ఉషా కె .రాజా మౌనిష 98శాతం ఎస్. డి .రుబీనా జి. జాహ్నవి 97శాతం ఎం. ప్రవళిక సిహెచ్. సాయి సూర్య పి .ప్రసన్న కే .మౌనిక పి .మానస సిహెచ్. వనిత భాయ్ ఎన్. నిత్యశ్రీ డి. సాయి బిందు 96శాతం మార్కులు సాధించారన్నారు. బిఎస్‌సి లైఫ్ సైన్స్ లో కె లక్ష్మీ ప్రసన్న 98శాతం ఎస్.కె షహనాజ్, పి. లావణ్య, కె. వినయ్ కుమార్ 97శాతం మార్కులు సాధించారన్నారు. బిబిఎలో బి మౌనిక 94 శాతం ఎం . శ్రీ లేఖ్య 93శాతం కె. సోనీ, ఎన్ .హర్షిత 92శాతం మార్కులు సాధించారన్నారు. రాధా రాణి 94శాతం ఎన్ ప్రసన్న ఆర్. అరుణ బి. లలిత జి. చందన ప్రియ 93శాతం మార్కులు సాధించారన్నారు. వారు విద్యార్థులను అభినందించారు.

విలువలతో కూడిన విద్యే మాధ్యేయం

విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ





ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి విద్యార్థికీ ప్రణాళికాబద్ధంగా విలువలతో కూడిన విద్యనందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే విశ్వసాయి విద్యాసంస్థల ధ్యేయమని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ అన్నారు. పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యాబోధన ద్వారా తీర్చిదిద్దుతున్నాం. గడిచిన 12యేళ్లుగా మెడిసిన్‌లో నూటికి తగ్గకుండా సీట్లను సాధిస్తున్నామంటే అనుకున్న విధంగా ప్రణాళికను అమలు చేయడమే కారణం. ఈ మేరకు ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ..

ప్రశ్న. విశ్వసాయి విద్యాసంస్థలు నెలకొల్పోడంలో మీ ఉద్దేశం ఏమి? ఏ అంశం మీకు ప్రేరణ కలిగించింది.?

జవాబు. ఎంఎస్‌సి చదువు పూర్తయిన వెంటనే అధ్యాపక వృత్తిని చేపట్టాలని స్వతహాగా నాకు కోరిక ఉండేది. దాని వల్లే 1983లో ఓ ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలో అధ్యాపక వృత్తి ప్రారంభించాను.

ప్రశ్న. మీరు అనుకున్న విధంగా సంస్థను నడపగలుగుతున్నారా?

జవాబు. చాలా కాలంపాటు ఇతర సంస్థల్లో పనిచేసిన తర్వాత విశ్వసాయి సంస్థలను స్థాపించాం. దీంతో మా ఆలోచన విధానాన్ని బట్టి విద్యార్థులకు చక్కని ప్రణాళికాబద్ధమైన విద్యను అందించడానికి సొంతంగా ఓ వేదిక రూపొందించినట్లైంది. అనుకున్న విధంగానే సంతృప్తిగా సంస్థను నడపగలుగుతున్నాం.

ప్రశ్న. మిగిలిన కార్పొరేట్ సంస్థలకంటే మీ సంస్థ భిన్నంగా నడుస్తున్నదని తెలిసింది. అది ఎలా?

జవాబు. విద్యార్థులకు అందించే విద్యాబుద్ధులు ఓ ప్రణాళికను అనుసరించడమే కాకుండా విద్యార్థులకు సబ్జెక్టుపైన ఇష్టం పెంపొందించే విధంగా మా ప్రణాళిక రూపొందించాం. దీని వలన విద్యార్థులు సబ్జెక్టు పరంగా కాకుండా ఇతర విషయాలను ఆడుతూ పాడుతూ చదువుకునే అవకాశం ఉంటుంది.

ప్రశ్న. స్ట్రెస్‌ఫ్రీ ఎడ్యుకేషన్ మేక్స్ ఏ స్టూడెంట్ ర్యాంకర్ అని అంటున్నారు అది సాధ్యమా?

జవాబు. విద్యార్థులు చదువుకునే వయసులో తప్పకుండా కొంతవరకు ఒత్తిడికి గురవుతారు. ఆ ఒత్తిడిని నివారించేందుకు వారికి పాఠాలు చెప్పే అధ్యాపకులు తగిన శ్రద్ధతీసుకొని కాన్సెప్ట్ బాగా నేర్పించకలిగితే విద్యార్థులకు ఒత్తిడి ఉండదు.

ప్రశ్న. మీ కాలేజీలో ఏయే గ్రూపులున్నాయి?

జవాబు. బైపిసి, ఎంపిసితో పాటు ఇటీవల ఎంఇసి కూడా ప్రారంభించాం.

ప్రశ్న. మీ సంస్థ నీట్ పరీక్ష రాయడానికి విద్యార్థులను ఎలా తయారు చేస్తుంది?

జవాబు. నీట్ అను జాతీయస్థాయి పరీక్షను రాయడానికి బేసిక్స్‌పైన విద్యార్థులు పట్టు సాధించాలి. క్షుణ్ణంగా అర్థమయ్యేలా పాఠం చెప్పడమే కాకుండా విద్యార్థుల చేత టెస్టు బుక్‌ను ఎక్కువసార్లు చదివేలా చేయాలి. దాని వల్ల విద్యార్థులు ఎటువంటి పోటీ పరీక్షలనైనా ధైర్యంగా ఎదుర్కోగలరు. దీని వల్లే విశ్వసాయి విద్యాసంస్థలు ప్రతేడాది వందకు పైగా మెడికల్ సీట్లు సాధించ కలుగుతున్నాయి.

ప్రశ్న. నీట్ రాసే విద్యార్థులకే కాకుండా ఎంపిసి పరంగా జెఇఇ మెయిన్, జెఇఇ అడ్వాన్స్‌డ్‌కు ఎలాంటి ప్రోగ్రాం ప్లాన్ చేశారు?

జవాబు. మా విద్యాసంస్థలలో బైపిసికే కాకుండా ఎంపిసి విద్యార్థులకు ప్రణాళికాబద్ధమైన శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కారణంగానే జెఇఇ మెయిన్, జెఇఇ అడ్వాన్స్‌డ్ వంటి జాతీయ పరీక్షల్లో మా విద్యార్థులు రాణించగలుగుతున్నారు.

ప్రశ్న. కొన్ని సంస్థల్లో మెరిట్ విద్యార్థులను, స్లో లెర్నర్స్‌ను వేర్వేరు సెక్షన్లలో ఉంచి కోచింగ్ ఇవ్వడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిసింది. ఈ సమస్యను మీరు ఎలా పరిష్కరిస్తున్నారు?

జవాబు. మెరిట్ విద్యార్థులు, స్లోలెర్నర్స్‌లను వేర్వేరుగా చేసి విద్యనందించడం వల్ల స్లో లెర్నర్స్‌లో ఓ ఆత్మనూన్యత భావం కలుగుతుంది. అది తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుంది. దీనిని నివారించుటకు స్లో లెర్నర్స్‌కు ప్రత్యేక పద్ధతిలో బోధన అందించి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించే విధానం అవలంభిస్తున్నాం.

ప్రశ్న. 2010సంవత్సరంలో కాలేజీ ప్రారంభించిన తర్వాత ఈ 12సంవత్సరాల్లో మీ సంస్థ మంచి అభివృద్ధిని సాధించిందని విన్నాం. దీని గురించి తెలపండి?

జవాబు. తక్కువ సమయంలోనే అనుకున్న స్థాయికి మించి అభివృద్ధిని సాధించాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారం, అధ్యాపక, అధ్యాపకేతర బృందం నిరంతర కృషితో సాధ్యమైంది.

ప్రశ్న. సాధారణంగా కాలేజీ డైరెక్టర్లు పాఠాలు చెబుతూ అడ్మినిస్ట్రేషన్ చేయడం కష్టమని మానేస్తారు కదా? మీరు ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారు?

జవాబు. స్వతహాగా ప్రతిరోజూ పాఠం చెప్పాలనే కోరిక మమ్మల్ని ఈ మార్గంలో నడిపిస్తుంది. దీని వలన అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలు నిర్వహిస్తునే రెగ్యులర్‌గా క్లాసులు చెప్పగలుగుతున్నాం. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మంచి బోధన సామర్థ్యం గల అధ్యాపకులను ఇటీవల నియమించుకున్నాం.

ప్రశ్న. తల్లిదండ్రులకు మీరు ఇచ్చే సలహాలు ఏమిటీ?

జవాబు. తల్లిదండ్రులకు ఓ మనవి.. ఏమనగా మీ అబ్బాయి లేదా అమ్మాయి అభిరుచి, సామర్థ్యాన్ని అనుసరించి వారికి తగిన సూచనలు చేయండి.చదవుపరంగా కాకుండా వారి వ్యక్తిత్వ సంబంధ విషయాల్లో పరిశీలనలతో జాగ్రత్తలు తీసుకోండి. అప్పుడు మీ పిల్లలను ర్యాంకర్లగానే కాకుండా చక్కని భారతీయ పౌరులుగా చూడగలరు.

వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్..




ప్రజాశక్తి-పొదలకూరు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్‌లు రైతుల పాలిట వరప్రసాదినిలా మారాయి. సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాలకు సంబంధించి మండలంలో వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్‌ను గతేడాది జులై 8వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. పొదలకూరులోని నిమ్మ మార్కెట్ యార్డులో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక ఏఓతో పాటు ఇద్దరు అసిస్టెంట్లు పని చేస్తున్నారు. విత్తనం మంచిదైతే పంట బాగుంటుంది.. పంట దిగుబడి బాగుంటే రైతుకు దిగులు ఉండదు.. రైతన్నలు బాగుంటే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుంది.. దీంతో రైతన్నల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసింది. రైతన్నలు పైసా ఖర్చు లేకుండా ముందుగానే విత్తనాలను, ఎరువులను పరీక్షించు కోవడం ద్వారా నాసిరకం బారిన పడకుండా ధైర్యంగా పంటలను సాగు చేసే అవకాశం ఏర్పడింది. ఈ ల్యాబ్‌లలో విత్తనాలతో పాటు ఎరువులను, పురుగుమందులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలను నిర్ధారిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీదేవి మాట్లాడుతూ ల్యాబ్‌లో నాలుగు రకాలుగా పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే వాటిని, రైతు భరోసా కేంద్రాల నుంచి వచ్చే వాటిని పరీక్షలు చేస్తున్నామన్నారు. రైతులు తీసుకొచ్చిన వాటిని, కంపెనీ వాళ్ల లేదా, షాపుల వారు తీసుకొచ్చిన వాటిని పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల, ఆర్.బి.కె.ల నుంచి వచ్చిన వాటికి మాత్రం ఉచితంగా పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. ఇతర జిల్లాల నుంచి వచ్చేవాటికి, కంపెనీలు, షాప్‌ల నుంచి వచ్చే వాటికి మాత్రం నగదు తీసుకొని పరీక్షలు చేస్తామన్నారు. విత్తనాలకు వెయ్యి రూపాయలు వంతున, ఫర్టిలైజర్స్‌కు 2 వేల రూపాయల వంతున తీసుకుంటామన్నారు. గతేడాది రబీ సీజన్లో 104 విత్తన పరీక్షలను, 52 ఫెర్టిలైజర్స్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. తాము శాంపిల్స్ తీసుకున్న నాలుగు నుంచి ఆరు రోజుల లోపల ఫలితాలను అందజేస్తామని తెలిపారు. రైతులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను వాడి అధిక దిగుబడి పొందాలని సూచించారు.

అందరికీ అందుబాటులో 'ఎనెల్' హాస్పిటల్

- డాక్టర్ కులారి నాగేంద్ర ప్రసాద్, గుండె వ్యాధి నిపుణులు

ప్రజాశక్తి-నెల్లూరు



ప్రస్తుత రోజుల్లో ఎక్కడ చూసినా.. గుండె సంబంధిత వ్యాధులు, మరణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎక్కడైనా సరే.. సామాన్యులు గుండె సంబంధిత వ్యాధులను చూపించాలంటే ఎక్కువ డబ్బులుంటేనే అనే ఆలోచనతో ఉంటారు. చిన్నచిన్న హాస్పిటల్లో అయితే కుదరదు. పెద్దపెద్ద హాస్పిటల్లోకి వెళ్లాలంటే అక్కడ ఎక్కువ డబ్బులు అయిపోతాయే మో అనే ఉద్దేశంతో భయపడుతుం టారు. అలాంటి పరిస్థితులను అధిగ మించేలా.. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ వంటి పథకాలు లేనప్పటికీ, సామాన్యులకు సైతం అందు బాటులో గుండె సంబంధిత వ్యాధులను నయం చేసే విధం గా సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో వైద్యం అందిస్తున్న ఘనత 'ఎనెల్' హాస్పిటల్లో ఉంది. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కులారి నాగేంద్ర ప్రసాద్ మాటల్లో...

జిల్లాలో ప్రతి వంద మందిలో ఐదుగురు హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. సమతుల ఆహారం తీసుకోకపోవడం.. రోజులో కనీసం అరగంట నడవలేకపోవడం.. మద్యపానం ధూమపానం వ్యసనాలు.. హృద్రోగానికి కారణాలు.. అధిక రక్తపోటు.. మధుమేహంతో పాటు తీవ్రమైన ఒత్తిడికి గురవడం జన్యుపరమైన కారణాలు ప్రాథమిక స్థాయిలో గుర్తించ లేకపోవడం గుండెకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. అలాంటి వాటికి సరైన వైద్యం అందించేందుకు తమ హాస్పిటల్‌లో చికిత్సను అందిస్తున్నాం.

లయ తప్పుతుంది : గతంలో 60 ఏళ్ల పైబడిన వారిలో కనిపించే గుండె నొప్పి ఇప్పుడు చిన్న వయసులోనూ సర్వసాధారణమైంది. మద్యం, ధూమపానానికి బానిసలై యువకుల్లోనూ ఎక్కువగా కనిపిస్తుంది. బాధితుల్లో 50 ఏళ్ల లోపు వారు 50శాతం ఉండగా, 40 ఏళ్ల లోపు వారు 25శాతం మంది ఉండడం ఆందోళన కలిగిస్తుంది. దేశవ్యాప్తంగా ఏటా 5 లక్షల మంది హృద్రోగ సమస్యతో బాధపడుతుండగా సింహపురిలో ఈ సంఖ్య 100లో నమోదవుతుండడం ప్రమాదం తీవ్రతను తెలుపుతుంది. జిల్లాలో 18 మంది వరకు ప్రముఖ కార్డియాలజిస్టులు ఉండగా ఒక్కొక్కరి వద్దకు రోజుకు సరాసరిన 40 మంది వరకు ఏదో ఒక గుండె సమస్యతో వస్తున్నారు. అంటే రోజుకు సుమారు 800 మంది వస్తుండగా వీరులో 300 మంది వరకు గుండె సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్న వారే బాధితుల్లో సగానికి పైగా 40 ఏల లోపు వారే ఉంటున్నారు. మహిళల్లోనూ గుండె సమస్యతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుంది. గతంలో ఈ చికిత్సకు చెన్నయ్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లేవారు. ప్రస్తుతం నెల్లూరులోనే సేవలు అందుబాటులో ఉన్నాయి. ఫ్రోక్షనల్ ఫ్లో రిజర్వ్ (ఎఫ్ఎఫ్ఆర్), ఇంట్రా వాస్కులర్ అల్ట్రా సౌండ్ (ఐవియుఎస్) ఆప్టికల్ కోరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటి) పరికరాలు ద్వారా నిర్ధారణ చికిత్సలు చేస్తున్నాం. వ్యాధి లక్షణాలపై అవగాహన ఉండటం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే మరణం ముప్పు తప్పించుకోవచ్చు.



ఎనెల్ హాస్పిటల్

కాకాణి కృషితో అభివృద్ధి పథంలో పొదలకూరు

- ప్రారంభానికి ముస్తాబైన రైతుబజార్, సచివాలయం బిట్-2 భవనాలు

ప్రజాశక్తి-పొదలకూరు






త్వరలో ప్రారంభం కానున్న సచివాలయం బిట్-2, రైతుబజార్ భవనాలు

వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషితో పొదలకూరు మండలం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. పొదలకూరు కాకాణి సొంత మండలం కావడంతో, ఈ మండల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. పొదలకూరుకు రైతుబజార్ లేకపోవడంతో, సామాన్యులు బయట మార్కెట్లలో కూరగాయలను కొనలేకపోతున్నారని గమనించిన ఆయన పట్టణంలోని పార్క్‌లో లక్షల రూపాయల వ్యయంతో రైతుబజార్‌ను మంజూరు చేయించారు. ఇది నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి ముస్తాబయింది. అలాగే పొదలకూరు పట్టణానికి చెందిన బిట్-2 సచివాలయం కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వీటిని త్వరలో మంత్రి కాకాణి ప్రారంభించనున్నారు. అలాగే పొదలకూరు పట్టణంలోని శ్రీనివాసపురం ,బాలాజీ నగర్, రామ మందిరం వీధి ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఇవి కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాల నిర్మాణం పూర్తి చేసుకుని కాకాణి చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. పొదలకూరు విద్యుత్‌శాఖ కార్యాలయంలో భవనం పురాతనమైంది. కావడంతో ఇటీవల పెచ్చులూడి పడ్డాయి. ఇది కాకాణి దృష్టికి వెళ్లడంతో నూతన భవన నిర్మాణానికి రూ.95 లక్షలు మంజూరు చేయించారు. ఇటీవలే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పొదలకూరు నుంచి సంగం, సోమశిల, మనుబోలును కలిపే ప్రధాన రహదారుల నిర్మాణానికి 13.50 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. పొదలకూరు పట్టణంలో రామనగర్ సెంటర్ నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించారు. త్వరలో ఈ పనులు ప్రారంభం కానున్నాయి.

ట్రిపుల్ ఐటీకి 'డిఎన్ఆర్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పొదలకూరు



పొదలకూరు డిఎన్ఆర్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించి 2022- 2023 విద్య సంవత్సరానికి గానూ ట్రిపుల్ ఐటీకి ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పొదలకూరు బాలికల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ నూజివీడు, ఇడుపలపాయ, శ్రీకాకుళంలోని కళాశాలలో సీటు సాధించారు. వారిలో అచ్చి వైష్ణవి, తేజశ్రీ, సాయిభార్గవి, అజ్మాత్ అనే నలుగురు విద్యార్థులు నూజివీడు కళాశాలలో సీటు సాధించగా, తేజస్విని, శ్రీవిద్య అను విద్యార్థులు ఇడుపులపాయ కళాశాలలో సీటు సాధించగా, జయ లాస్య ప్రియ శ్రీకాకుళం కళాశాలలో సీటు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించి సీటు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు.

ప్రకాశం - నెల్లూరు జిల్లాలకు

మణిహారం రామాయపట్నం ఓడరేవు

-ఎంఎల్ఎ 'మానుగంట' చొరవతో పోర్టు ఏర్పాటుకు బీజాలు
-శరవేగంగా నిర్మాణ పనులు
-జనవరిలో సరుకు రవాణా ఓడలు రాక



ముఖ్యమంత్రి వేసిన శిలాఫలకం

ప్రజాశక్తి-గుడ్లూరు

ప్రకాశం నెల్లూరు జిల్లా సరిహద్దులో ఉన్న గుడ్లూరు మండలం రామాయపట్నం ఓడరేవు అభివద్ధి పనులు జరుగుతునానయి. దీంతో ఈ ఓడరేవు ప్రాంతానికి మణిహారంగా మారనుంది. పోర్టు నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చొరవ తో పోర్టు నిర్మాణానికి బీజాలు పడ్డాయి. గుడ్లూరు మండలం, మొండి వారి పాలెం ,ఆవుల వారి పాలెం దగ్గర సాగర తీరంలో గత ఏడాది జులై 20వ తేదీన ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓడరేవు నిర్మాణం పనులకి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పోర్టు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రారంభ అంచనాల ప్రకారం ఈ ప్రాంతంలో సేకరించిన 850 ఎకరాల విశాలమైన స్థలంలో రూ. 10 వేల కోట్ల వ్యయంతో నాలుగు బెర్తులు నిర్మించేందుకు అంచనాలు రూపొందించారు. గడచిన ఏడాది కాలంలో మొదటి దశ పనులు కోసం రూ. 3736తో నాలుగు బెర్తులు నిర్మాణం జరుగుతుంది. భేర్తులు నిర్మాణానికి సుమారు ఇప్పటివరకు ప్రకాశం జిల్లా చీమకుర్తి నుంచి 50 లక్షల టన్నులకి గ్రానైట్ రాయిని సముద్రంలో వేసి ఇంకా నిర్మాణ పనులు చేపట్టారు. ఓడరేవు సమీపంలో అను బంధ పరిశ్రమలు నిర్మిం చేందుకు 4280 ఎకరాలు పొలాల్ని సేకరించారు. అనుబంధ పరిశ్రమలు ఇంకా ప్రారంభం కాలేదు. చేవూరు దగ్గర జాతీయ రహదారి దగ్గర నుంచి ఓడరేవు దగ్గరకి నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తున్నారు. గహాలు భూములు కోల్పోయిన మొండి వారి పాలెం, ఆవుల వారి పాలెం నిర్వాసితుల కుటుంబాలకి ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు నిర్వాహకులు చెల్లించారు. ఈ ఇరు గ్రామాల ప్రజల కోసం తెట్టు నుంచి రామయ్యపట్నం వెళ్లే రహదారిలో రెండు నూతన గ్రామాలు నిర్మించారు. నిర్వాసితులు కోల్పోయిన పొలాలకి ఒక ఎకరం పొలానికి రూ. 22 లక్షలు నష్టపరిహారం చెల్లించారు. రాబోయే జనవరి నెల నాటికి ఓడరేవుకి తొలిసారిగా సరుకు రవాణా ఓడ రానున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఓడరేవు నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతంలో ఉపాధి సౌకర్యం మెరుగు పడుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఓడరేవు నవయుగ ప్రయివేటు కంపెనీల వారికి నిర్మాణ పనులు అప్ప గించడం జరిగింది. రామా యపట్నంలో మైనర్ పోర్టు స్థానంలో మేజర్ పోర్టు నిర్మిస్తేనే ఈ ప్రాంత అభివద్ధికి బాటలో పడతాయని పరిశీలికులు భావిస్తున్నారు. అనుబంధ పరిశ్రమల కోసం రైతు దగ్గర నుంచి పొలాలు సేకరించిన పరిశ్రమలు ప్రారంభంనికి నోసుకోకపోవడం ఈ ప్రాంత వాసుల్ని కలవరపెడుతుంది. తొలుత రామాయపట్నం ఓడరేవు ప్రకాశం జిల్లాలో ఉండగా దానిని నెల్లూరు జిల్లాకి బదిలీ చేయటం ప్రకాశం జిల్లా వాసుల కళలకి గండి పడింది. ప్రకాశం జిల్లా అభివద్ధి కోసం రామాయపట్నం ఓడరేవు ఉపయోగ పడుతుందని భావించిన వారికి అందని ద్రాక్షగా మారడం పట్ల అది ఈ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. రామా యంపట్నం పరిధిలో ఉన్న స్థానికులకు ఎక్కువ శాతం ఉద్యోగాలు ఇవ్వాలని అభివద్ధి పనులు పారదర్శకంగా జరగాలని సిపిఎం నాయకులు కోరుతున్నారు.



రామాయపట్నం పోర్టు నమూనా చిత్రం



రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

'ప్రకాశం'లో అడ్మిషన్లు రాష్ట్ర వ్యాపితం

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య



ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు

వాయు, విద్యుత్ ఉత్పత్తి కేంద్ర స్థాపనతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్రంలో మరో ఆదర్శానికి వేదిక అయింది. పుట్టగొడుగుల్లా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు నియోజక వర్గాలు, మండల ప్రాంతాలకు పరిమితం అవుతున్న స్థితిలో తమ కాలేజీలో పలు జిల్లాల నుంచి ప్రవేశాలు పొందడం సమర్ధతకు గీటు రాయగా భావిస్తున్నామని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమ కోస్తా ప్రాంతానికి చెందిన అన్ని జిల్లాల విద్యార్థులు వివిధ బ్రాంచీలలో అడ్మిషన్లు పొందడం ప్రకాశంకు గర్వకారణం అన్నారు. అకడమిక్స్, ప్లేస్‌మేంట్స్‌లో అడుగడుగునా యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ వల్లనే కర్నూలు, తిరుపతి, అనంతపురం, నెల్లూరు, కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి విద్యార్థులు చేరుతున్నారని ఆయన భావిస్తున్నారు.

అకడమిక్స్‌పై యాజమాన్యం దృష్టి:- విద్యార్థి హాజరు మొదలు, మిడ్ పరీక్షల్లో కూడా యాజమాన్య స్థాయిలో విశ్లేషణ జరుగుతుండటం తల్లిదండ్రుల్లో విశ్వాసం పాదుకుంటోందని చెప్పారు. హాజరు, మార్కులు తగ్గిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడం, అవసరమైతే తల్లిదండ్రులను పిలిపించి సమీక్షించడం తదితర విధానాలు పొరుగు జిల్లాల విద్యార్థులు తమ కాలేజీలో చేరేందుకు దోహదపడు తున్నారన్నారు. యూనివర్సిటీ నిర్వహించే పరీక్షలతో పాటు ప్రతి సబ్జెక్టులో ఒక యూనిట్ సిలబస్ పూర్తికాగానే బేసిక్స్ పై విశ్లేషణాత్మక పరీక్ష జరుగుతాయి. దీనివల్ల విద్యార్థులు ఉత్తీర్ణతా శాతం కూడా అగ్రగామిగా ఉండడం మరో ప్రగతి పధమని రామయ్య వివరించారు.

ప్లేస్‌మెంట్స్‌లో ఉన్నత స్థానం : - హెచ్‌సిఎల్‌లో 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న యాజమాన్య ప్రతినిధి డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ ప్లేస్ మెంట్స్ పర్యవేక్షిస్తున్నారు. 2-3వ సంవత్సరాలలోనే క్యాంపస్ రిక్ర్యూట్‌మెంట్ సిఆర్‌టి శిక్షణ ప్రత్యేక సంస్థల ద్వారా నిర్వహించడం ఉద్యోగాలు సాధించడంలో తమ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉంటున్నారు. దాదాపు నూరు శాతం విద్యార్థులు డిగ్రీతో పాటు ఉద్యోగ పత్రం లక్ష్యంగా ప్రకాశం పయనిస్తోంద న్నారు. గత రెండు మూడు సంవత్సరాలలో టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, తదితర మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించి డాక్టర్ విజయ్ లక్ష్య సాధన చేశారని రామయ్య వెల్లడించారు.

ఎన్‌సిసి :- ఎన్‌సిసి యూనిట్ ప్రారంభిం చిన మూడేళ్లలో తొలి ఏడాది నుంచే తమ విద్యార్థులు వివిధ విభాగాలలో అగ్రశ్రేణిలో నిలవడం ఆనందదాయకమన్నారు.



ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ

పేదలకు భూ హక్కు కల్పిస్తున్నాం..

– జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : "పేదలు దశాబ్ధాలుగా భూ హక్కు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ శాశ్వత ధృవీకరణ పత్రాలు అందిస్తున్నాం" అని డిపిఒ సుస్మితారెడ్డి అన్నారు. కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాలతో త్వరగా సర్వే చేసి, అందరికీ అందించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం – స్వామిత్వ పథకంలో డ్రోన్లు టెక్నాలజీని ఉపయోగిస్తున్నా మని తెలిపారు. గ్రామీణ ప్రాంత్రాల్లో గ్రామ కంఠం– అబాడి (హబిటేషన్స్) అన్ని అన్ని గృహాలు, ఆస్తులను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. యజమమానులకు యజమాన్య ధృవీకరణ పత్రాల జారీ చేశామన్నారు. సమగ్ర ఆస్తి ధృవీకరణ పరిష్కారం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇటీవల మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో సర్వేపల్లి నియోజకవర్గంలోని చెముడుగుంటలో లాంఛనీయంగా పేదలకు ధృవీకరణ పత్రాలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయేతర భూములను సంబంధించిన హక్కుల రికార్డుల, ద్వార బ్యాంకుల రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందడానికి, ఆస్తిని ఆర్థిక ఆస్తిగా ఉపయోంచుకోడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 722 గ్రామ పంచాయతీల్లో డ్రోన్ ఫ్లై చేయడం జరిగిందని, తొలిత 17 మండలాల్లోని 32 గ్రామ పంచాయతీల్లో 9966 గ్రామ కంఠం, ఆస్తులకు, యాజమాన్య ధృవీకరణ పత్రాలు అర్హులైన యజమానులకు ఇవ్వడానికి ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ఇందులో ఆరు గ్రామ పంచాయతీల్లో 2406 గ్రామ కంఠం ఆస్తులకు యజమాన్య ధృవీకరణ అర్హులైన వారికి ఇచ్చామని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో వేగంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం స్వామిత్వ ద్వార అర్హులలైన యజమానులకు పత్రాలు ఇవ్వడానికి చక చక ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ఉన్నతాధికారులు నిరంతర పర్యవేక్షణ సిబ్బంది నిరంతరం పనిలోఉన్నారు. అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయడానికి పనిచేస్తున్నారు. దశాబ్ధాలుగా భూమి తమ ఆధీనంలో ఉన్నా హక్కు మాత్రం లేదు. కేంద్ర ప్రభుత్వం సమిత్వ పథకం తీసుకొచ్చింది. దీని ద్వారా గ్రామాల్లో డ్రోన్లు ద్వారా సర్వే నిర్వహించి, భూమిపై ఉన్న వ్యక్తులకు ఆస్తి కార్డులు అందిస్తున్నారు. ఏడాది క్రితం జిల్లాలోని 722 గ్రామాల్లో ఇది ప్రాంభమైంది. తొలి విడతగా 145 గ్రామాలు ఈ పథకం ఎంపిక చేశారు. తొలి విడతగా 17 మండలాల్లో 32 గ్రామాల్లో సర్వేపూర్తి చేశారు. ఇప్పటి వరకు 9966 మందికి పత్రాలు అందజేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 960 గ్రామాలుండగా, విభజన తరువాత 722 గ్రామాలు జిల్లా పరిధిలోకి వచ్చాయి. 1941 బ్రిటీష్ కాలంలో రెవెన్యూ చట్టం ప్రకారం భూ రికార్డులు తయారు చేశారు. పల్లెల్లో నిరుపేదలు, దళితులు, గ్రామాల్లోని కంఠాలు, నత్తాలు, ఇళ్ల నిర్మాణాలు చేసుకున్నారు. తాతల, ముత్తాల నుంచి భూమి తమదేనని చెబుతన్నా దానిపై ఎలాంటి హక్కుల్లేవు. తరతరాలుగా భూమి సంక్రమిస్తుంది. కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పేరుతో డ్రోన్లు ద్వారా భూ సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లాలో వ్యాపితంగా 722 గ్రామాలు ఈ పథకం కింద ఎంపిక చేశారు. జిల్లా వ్యాపితంగా 145 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారు. తొలి దశలో 32 గ్రామాల్లో ఆస్తి ప్రతాలు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా జిల్లాలో వేలాది మంది ప్రజలకు ఉపయోగం జరగనుంది. 722 గ్రామాల్లో కేవలం 32 గ్రామా ల్లోనే వేలాది మందికి ప్రయోజనం కలిగితే, మొత్తం గ్రామాల్లో ఎంతో మందికి ప్రయోజనం కలగనుంది. ఆస్తి హక్కు పత్రాలు తీసుకున్న తరువాత ఆ భూమిని అమ్ముకోవచ్చు. తాకట్టు పెట్టుకోవచ్చు. బ్యాంకు రుణాలు తీసుకోవచ్చు.



పేదలకు హక్కు పత్రాలిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
పత్రికా రంగంలో ప్రకాశించే అక్షర తార
నిష్పాక్షిక కథనాలను వర్షించే అమృతధార
పాఠకుల మది దోచిన మానసపుత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 43 వ వార్షికోత్సవం
సందర్భంగా సిబ్బందికి,
విలేకర్లకు మా హృదయపూర్వక
శుభాభినందనలు.
ఉప్పల శంకరయ్య గౌడ్
వైసిపి నాయకులు, టి.పి. గూడూరు మండలం
గూడూరు విష్ణు మోహన్ రెడ్డి
వైసిపి నాయకులు, వరిగొండ టి.పి. గూడూరు మండలం


ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
43
ప్రతి అక్షరం - ప్రజల పక్షం ! ప్రతికథనం - ప్రజాగణం !!
ప్రతి క్షణం - ప్రజాసంక్షేమం !!! ప్రజల పత్రిక ప్రజాశక్తి
43వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి
మరియు విలేకర్లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
NUDA APPROVED LAYOUTS
శేషాద్రి నగర్
SESHADRI NAGAR
అంకినపల్లి శివశంకర్ రెడ్డి
శేషాద్రి నగర్ ప్రొప్రైటర్, నరుకూరు సెంటర్
టి.పి.గూడూరు మండలం


ప్రజాశక్తి కి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
కావల్‌రెడ్డి హరిశ్చంద్రా రెడ్డి
పి.ఎ.సి.ఎస్.ఛైర్మెన్
టి.పి. గూడూరు (కోడూరు)
లాబాలబాటలో దూసుకెళ్తున్న
టి.పి.గూడూరు పి.ఎ.సి.ఎస్.
No of farmers Amount in lakhs
SAO LOANS 1278 464.45
SLF 48 44.59
LT LOANS 51 37.16
ST OTHERS 242 1275.51
GOLD LOANS 21 21.80
32949 Quntals
During The year profit 45.00
Gold loan Rate of Int below Three lakhs.7.9%
Gold loan Above three lakhs.10%
Fertilizers Branches.four gowdons
MPFC Gowdowns 500 MT - 3 Gowdowns
వెంకట సుబ్బానాయుడు
డైరెక్టర్, పి.ఎ.సి.ఎస్. టి.పి. గూడూరు
ఈదూరు రామాచార్యులు
డైరెక్టర్, పి.ఎ.సి.ఎస్. టి.పి. గూడూరు
ఈదూరు వరప్రసాద్, ఇన్‌ఛార్జ్
సి.ఇ.ఓ., పి.ఎ.సి.ఎస్. టి.పి. గూడూరు


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉప్పల శంకరయ్య గౌడ్ - ఉప్పల స్వర్ణలత
వైసిపి కన్వీనర్, మండల పరిషత్ అధ్యక్షురాలు
టి.పి.గూడూరు మండలం
మన్నెం చిరంజీవి గౌడ్ - మన్నెం కుసుమాంబ
మాజీ జెడ్పీటీసీ రాష్ట్ర ఈడిగ డైరెక్టర్
టి.పి.గూడూరు మండలం
ప్రజాశక్తి దినపత్రిక
ప్రగతి బాటన సాగాలని
కోరుకుంటూ
ప్రజాశక్తి
సిబ్బందికి, విలేకర్లకు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మన్నెం సుబ్రమణ్యం గౌడ్
ఎ.ఎం.సి. డైరెక్టర్, సర్వేపల్లి నియోజకవర్గం, జైగౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు

పేదోనికి జబ్బు చేస్తే గుర్తొచ్చేది పిపిసి ..!

పేదోనికి జబ్బుచేస్తే తొలిత గుర్తుకు వచ్చేది డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి.. నెల్లూరుతోపాటు, చిత్తూరు, కడప, ప్రకాశం, జిల్లాలతోపాటు సుదూర ప్రాంతాల నుండి రోగులు ఇక్కడ వైద్య సేవలు అందుకుంటున్నారు. ఒక సాదారణ వైద్యశాలగా ప్రారంభమై ఎందరికో నీడనిస్తున్నది. పేద రోగులను ఆదుకుంటోంది. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలందిస్తోంది. పేదల పాలిట పెన్నిదిగా మారింది. అదే డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల. దినదిన ప్రవర్ధమానం చెందుతోంది. వైద్యం డబ్బుతో ముడిపడిన సమయంలో పేదలకు తామున్నానంటూ వైద్య సేవలందిస్తోంది. ఇది నిబద్ధత, స్ఫూర్తి, ఆశయసాధన, అలాంటి అత్యున్నత వైద్యశాల చరిత్ర ఒకసారి తెలుసుకుందాం...

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సోషలిస్టు వ్యవస్థ నిర్మించే క్రమంలో ఆరోగ్యరంగంలో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యసేవలను అందించాలని తలచారు. అందులో భాగంగా ఆయన తన తమ్ముడు పుచ్చలపల్లి రామచంద్రా రెడ్డిని వైద్య విద్య చదవమని ప్రోత్సహించాడు. అన్నమాట ప్రకారం రామచంద్రారెడ్డి మద్రాసులో వైద్య విద్యను పూర్తి చేశారు. అనంతరం ఆయన నెల్లూరు వచ్చారు. 1940లో ప్రాక్టీసు ప్రారంభించారు. వ్యక్తి కన్నా సంస్థగా అయితే ప్రజలకు మరింత వైద్యసేవలు అందించవచ్చని డాక్టర్ రామచంద్రారెడ్డి భావించి 1953లో పీపుల్స్ పాలి క్లినిక్ అనే సంస్థను ఏడుగురు సభ్యులతో స్థాపించారు. కమిటీలోకి ఒక మెడికో డాక్టర్ జెట్టి శేషారెడ్డి, ఒక కాంపౌండర్, ఒక ఎక్స్‌రే టెక్నీషియన్‌ని సభ్యులుగా తీసుకున్నారు. ఆసుపత్రి కోసం డాక్టర్ రామచంద్రారెడ్డి తన ఆస్తినంతా ఇచ్చారు. 1955లో డాక్టర్ జెట్టి శేషారెడ్డి (జె.యస్) పూర్తికాలం వైద్యునిగా మారారు. 1958లో డాక్టర్ జెట్టి వింద్యావళి (జె.వి), 1960లో డాక్టర్ సి.రమణారెడ్డి ఆసుపత్రిలో చేరారు. 1967 ఏప్రిల్ 18వ తేదీన డాక్టర్ రామచంద్రారెడ్డి చనిపోయిన తరువాత పీపుల్స్ పాలిక్లినిక్ పేరును డాక్టర్ రామచంద్రారెడ్డి పీపుల్స్ పాలిక్లినిక్‌గా అప్పటి ట్రస్ట్ కమిటీ పేరు మార్చింది. అప్పటి నుండి జె.ఎస్, సి.ఆర్, జె.వి. ఆసుపత్రిని నిర్వహిస్తూ వచ్చారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ పనిచేశారు. ఆయన మరణానంతరం డాక్టర్ రవీంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం 24 మంది సభ్యులతో ట్రస్టు నడుస్తోంది. సి.పి.ఎం. సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య కూడా ఈ కమిటీలో సభ్యులుగా పని చేశారు. ఆసుపత్రి కార్యదర్శివర్గంలో 9 మంది సభ్యులు ఉన్నారు. వారి ద్వారా ఆసుపత్రి నిర్వహణ సాగుతోంది. నాడు 20 పడకల ఆసుపత్రిగా ప్రారంభమై నేడు 200 పడకలకు చేరింది. సుమారు 60 మంది వైద్యులు, 400 మంది సిబ్బంది ఇక్కడ పనిచేస్తున్నారు. రోజుకు 1000 మంది రోగులను వైద్యులు పరీక్షిస్తున్నారు. సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో మెరుగైన ఆధునిక వైద్యాన్ని అందించడం. అనవసరమైన మందులు రాయకుండా ఉండడం. డాక్టర్స్‌కు సాధారణ జబ్బులకు కాన్ఫిడెంట్‌గా వైద్యం చేసే శిక్షణను ఇచ్చి ప్రజా వైద్యులుగా తీర్చిదిద్దడం. అటువంటి వైద్యులు రాష్ట్రం నలుమూలలా లక్షలాది మంది రోగులకు ఉపయోగపడేలా చూడడం. ప్రథమ చికిత్స చేసేవారికి, సామాజిక కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం, ఆరోగ్యం గురించి ప్రజలకు, రోగులకు శాస్త్రీయమైన అవగాహన కల్పించి అపోహలను తొలగించడం.

ప్రజలను చైతన్యం చేస్తూ....:–

నెల్లూరు జిల్లాలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు పిపిసి ముఖ్య కేంద్రంగా నడిచింది. ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతోంది పిపిసి. అక్షరాస్యతా, సారా వ్యతిరేకోద్యమం, ఆరోగ్య దీపం, పెన్షన్ ఉద్యమం, విద్యుత్ ఛార్జీల పెంపు, భ్రూణ హత్యలు, థర్మల్ విద్యుత్ కేంద్రాల కాలుష్య వ్యతిరేకోద్యమాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, విషజ్వరాలు ప్రబలినప్పుడు తమ శక్తిమేర వాటి నివారణలో పాలుపంచు కోవడం, ఐ.ఎం.ఎ, రెడ్‌క్రాస్, బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు పిపిసి కృషి. డాక్టర్ల అసోసియేషన్, సేవాదృక్పథం కలిగిన రెడ్‌క్రాస్, రోగుల ప్రాణాలు కాపాడేందుకు రక్తాన్ని సమకూర్చే బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేయడమే కాకుండా అవి పటిష్టంగా, సమర్ధవంతంగా పని చేసేందుకు పిపిని కృషి చేస్తున్నది. ఈ రోజుల్లో సామాన్యుడికి మెరుగైన వైద్యం అందని ద్రాక్షే. వాస్తవంగా ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలి. కానీ ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకుంది. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా వైద్యరంగంలోకి కార్పొరేట్ వ్యవస్థ ప్రవేశించి సామాన్యుడికి వైద్యం అందుబాటులో లేకుండా చేస్తుంది. దీంతో చిన్న జబ్బుకైనా వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. సేవలు అందించాలి. కానీ ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకుంది. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా వైద్యరంగంలోకి కార్పొరేట్ వ్యవస్థ ప్రవేశించి సామాన్యుడికి వైద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నది. దీంతో చిన్న జబ్బుకైనా వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.

డాక్టర్ రామచంద్రారెడ్డి వైద్యశాల ఇందుకు భిన్నంగా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తోంది. ఈరోజు ఏ కార్పొరేట్ ఆసుపత్రిలో అడుగుపెట్టాలన్నా ఓ.పి. కోసం రూ.200 నుండి రూ.500 వరకు చెల్లించాల్సిందే. ఇక పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్య ఖర్చులు ఏ స్థాయిలో ఉంటాయో ఊహించుకుంటేనే భయం వేస్తుంది. అలాంటిది రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో అతి తక్కువ ఒపి మాత్రమే తీసుకుంటున్నారు. ఇతర పరీక్షలకు కూడా ఫీజులు తక్కువే. ఆపరేషన్లు, అత్యవసర, ఐ.సి.యు సేవలు చాలా తక్కువనే చెప్పాలి. ఉదాహరణకు సిజేరియన్ ఆపరేషన్‌కు ప్రజా వైద్యశాలలో ఆపరేషన్, మందులు, మత్తు, బెడ్ ఛార్జీలతో కలిపి 15 నుండి 20వేల రూపాయలకన్నా ఎక్కువ కాదు. ఇంకా వారి వారి ఆర్థిక పరిస్థితిని బట్టి తగ్గించే అవకాశం కూడా ఉంది. ఇదే ఆపరేషన్‌కు రూ.50 నుండి రూ.70వేలకు తక్కువ కాకుండా ఇతర ఆసుపత్రిలో ఖర్చు అవుతుంది. ఇప్పుడు వైద్యరంగం పూర్తిగా వ్యాపారమయమైంది. కమీషన్లు సర్వసాధారణమై పోయాయి. సిటి, ఎం.ఆర్.ఐ స్కాన్ రాస్తే డాక్టర్‌కి రూ.1000 నుండి రూ.1500 వరకు కమీషన్ వస్తోంది. ఈ ఆసుపత్రిలో కమీషన్లు తీసుకోరు. అన్ని రకాల మందులపై పదిశాతం డిస్కౌంట్ ఇస్తుంది. అందువల్ల రోగికి కొంత ఆర్థికభారం తగ్గుతుంది. ఇలా ఎన్నో రకాలుగా రోగులకు తన శక్తిమేర ఈ ఆసుపత్రి సేవలందిస్తోంది.

పేద రోగల అడుగులు పిసిసి వైపే....!

డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల ఓ.పిలో రోజుకు వెయ్యిమంది రోగులకు వైద్య సేవలు అందిస్తోంది. పేద రోగుల అడుగులు అటువైపే పడుతున్నాయి. ఉత్తమ సేవలు, అతి తక్కువ ఫీసులు, కలిపి పేదలు పిపిసి వైపు చూస్తున్నారు. మన జిల్లా నుండి కాకుండా చుట్టు పక్కల ఉండే చిత్తూరు, ప్రకాశం జిల్లాల వాసులు కూడా ఇక్కడకు వస్తుంటారు. 24 గంటల పాటు అత్యవసర కేసులకు ఇక్కడ సేవలు అందిస్తున్నారు. 60 నుండి 70 మంది రోగులు ఆసుపత్రిలో రోజూ చేరుతారు. నెలకు 300కాన్పులు, 250 మేజర్ ఆపరేషన్లు చేస్తారు. అత్యవసర కేసుల విభాగం, డెలివరీ వార్డు, 6 మేజర్, 2 మైనర్ ఆపరేషన్ థియోటర్లు, 18 పడకల ఐ.సి.యు, సెంట్రలైజ్‌డ్ ఆక్సిజన్, 8 వెంటిలేటర్లు, డిఫిబ్రి లేటర్లు, మోనిటర్లు, 5 స్కానింగ్ మిషన్లు, ఒక 2–డి ఎకో మిషన్, 2 వీడియో ఎండోస్కోపిలు వీటితో పాటు ఆధునిక సాంకేతిక పరికరాలతో పూర్తిస్థాయి లేబరేటరీ, డిజిటల్‌ఎక్స్‌రే ఉన్నాయి.



డాక్టర్ రామచంద్రారెడ్డి ఆస్పత్రి

పేదల సొంత తేసుపత్రిగా పేదల భావన .. :–

పేదలు ఈ ఆసుపత్రిని తమదిగా భావిస్తారు. తరతరాలుగా ఎన్నో కుటుంబాల వారు ఈ ఆసుపత్రి వైద్యసేవలకు అలవాటు పడినవారు ఉన్నారు. ఎప్పుడైనా ఆసుపత్రిలో ఖాళీలు లేకపోతే ఇతర ఆసుపత్రులకు పోవాలని చెబితే నీవు కొత్తగా వచ్చిన డాక్టరుగా ఉన్నట్లున్నావు.. ఈ ఆసుపత్రి మాది.. ఖాళీలు లేవని చెబితే ఎట్లా.. ఎక్కడో ఓ చోట పడుకుని వైద్యం చేయించుకుంటాం.. ముందు వైద్యం చేయండని రోగులు మొండికేస్తారు. అంటే వారు ఈ ఆసుపత్రిని తమదిగా భావించకపోతే ఎందుకు అనగలరు. ఈ ఆసుపత్రి ఫ్యామిలీ మెడికల్ కేర్‌ను ఇస్తుంది. సూపర్ స్పెషాలిటీ వైద్యం అవసరమైతే ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసినా ఓ పట్టాన పోరు. ఎంతో కౌన్సిలింగ్ చేస్తేకాని పోయేందుకు సిద్ధపడరు. ఇక్కడ నయం కానిది అక్కడ ఎలా నయం అవుతుంది. జోబులకు చిల్లులు పడడం తప్ప.. మీరు వైద్యం చేయండి అని సొంత మనిషిగా మాట్లాడు తారు. ఏదైనా ప్రమాదం జరిగిన ప్పుడు క్షతగాత్రులను తీసుకువచ్చేందుకు ఆటో, రిక్షావాలాలకు, 108 సిబ్బందికి మొదట ఈ ఆసుపత్రి గుర్తువస్తుంది. ఏ ప్రయివేట్ ఆసుపత్రైనా ముందు డబ్బు కట్టించుకోనిదే వైద్యం చేయరు. ఇక్కడ మాత్రం ముందు వైద్యం చేసి తరువాత డబ్బు కట్టించుకుంటారు. కొందరు రోగులైతే సరిపడా డబ్బులు లేకుండానే ఆసుపత్రికి వస్తారు. మందులకు కూడా డబ్బులు లేకపోతే అటువంటి వారికి అప్పుపై మందులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో ఐ.సి.యు.లో ఇద్దరు డాక్టర్లు, ఇతర వార్డులకు ఇద్దరు, అత్యవసర కేసులు చూసేందుకు మరో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారు. సాధారణంగా ఇతర ప్రైవేట్ ఆసుపత్రులతో పోలిస్తే ఇక్కడ చాలా తక్కువ ఫీజులు ఉంటాయి. అందులో ఎలాంటి అతిశయోక్తిలేదు. సమాజంలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఆసుపత్రిలో ఫీజులు తప్పనిసరి పరిస్థితిలో పెంచాల్సివస్తే కమిటీ ఎన్నో రకాలుగా ఆలోచించి, పలు దఫాలుగా చర్చించి పేదలపై మరింత భారం పడకుండా అవసరమైన మేరకు అర కొర పెంచుతూ ఉంటుంది. అలా పెంచకపోతే ఈ ఆసుపత్రి ఈ మేరకు కూడా సేవలు అందించలేదు. ఎందుకంటే ఈ ఆసుపత్రికి ఎక్కడ నుండి ఫండ్స్ రావు. రోగుల ద్వారా వచ్చిన డబ్బులే ఆసుపత్రికి ఆదారం. అందుకే వచ్చిన సొమ్మును ఖర్చుపెంట్టడంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తూ లాభం లేకుండా నష్టం రాకుండా నడిపిస్తున్నారు.



బి.రాజేశ్వర్‌రావు, పిపిసి సూపరింటెండెంట్

నిబద్ధత, సైద్ధాంతికత :–

నెల్లూరు నగరంలో ఎన్నో కార్పొరేట్ ఆసుపత్రులు వెలిసినా, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు వచ్చినా ప్రజల్లో స్పెషాలిటీ ఓరియంటేషన్ ఎంత పెరిగినా డాక్టర్ రామ్, జె.యస్, సి.ఆర్ లాంటి పెద్దవారు లేకున్నా వారి స్ఫూర్తితో నిరాటంకంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందంటే దానికి నిబ్బద్ధత కలిగిన డాక్టర్లు ఎక్కువ మంది ఆసుపత్రిలో ఉండడమే. వారికి మార్క్సిస్టు సిద్ధాంతం, పేద ప్రజల పట్ల ఉన్న అచంచల విశ్వాసమే దానికి కారణం. అలాంటి డాక్టర్లు అవసరం ఈ ఆసుపత్రికి ఎంతో ఉంది. సమాజంలో డాక్టర్లను పరిశీలిస్తే వారి సంపాదనకు ఆకాశాన్ని హద్దుగా భావిస్తారు. అన్నీ రంగాలు భ్రష్టుపట్టినట్టుగానే వైద్యరంగం సేవారంగం నుండి తప్పుకుని మార్కెట్ శక్తుల చేతుల్లోకి పోయింది. సేవ, నైతిక విలువల గురించి డాక్టర్లు ఆలోచించడం లేదు. అలా ఆలోచించకుండా పేదలకు సేవ చేయాలనే దృక్పథం కలిగిన డాక్టర్లు అరుదుగా ఉంటారు. అటువంటి వారికి ఈ ఆసుపత్రి ఓ మంచి వేదిక. ఈ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు అందరూ జీతాలపైనే ఆధారపడి జీవిస్తారు. వారికి ప్రయివేట్ ప్రాక్టీస్ ఉండదు. అనైతికంగా ఒక్కపైసా కూడా అధనంగా ఆశించరు. సేవ చేస్తున్నామనే పేరుతోనే సిబ్బం ది కూడా రోగుల దగ్గర సొమ్ము తీసుకోరు. ఈ ఆసుపత్రి 71 సంవత్సరాల నుండి నిరాటం కంగా కొనసాగడానికి నిబద్ధత, నైతికతతో పాటు సమిష్టి పని విధానం ప్రధాన కారణం.

పి.బాలకృష్ణ

అక్షరాక్షర దీక్షగా ముందుకు

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.



తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలో నూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వార పత్రికగా పునప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది.



ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడం గాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది.

రాజకీయ, సామాజిక సేవలో 'వేమిరెడ్డి'

- విద్య, వైద్యం, మంచినీరుకు తోడ్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ఇప్పుడు జిల్లాలో రాజకీయంగా, సామాజికరంగా వినిపిస్తోన్న పేర్లు. ఒకప్పుడు తన వ్యాపారాలు చేసుకుంటా.. పేద ప్రజలకు తనదైన చేయూత అందిస్తూ ముందుకు సాగిన ఆయన ఇటీవల కాలంలో రాజకీయంగా అంచలంచెలగా ఎదుగుతున్నారు. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనేక సంస్థలకు, వ్యక్తులకు ఆర్థిక, హార్థిక సాయం అందిస్తున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపి నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు పార్లమెంట్‌లో జిల్లా నుండి అత్యధిక ప్రశ్నలు వేసిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్లమెంట్ జరిగే ప్రతిరోజు జిల్లా, రాష్ట్రం, దేశంలో నెలకున్న అనేక జాతీయ సమస్యలను సభ దృష్టికి



విపిఆర్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

తీసుకెళ్లడం, నేరుగా మంత్రులను కలిసి సమాధానాలు రాబట్టడంలో ఆయన ప్రత్యేకత. జిల్లా వైసిపికి పెద్ద దిక్కుగా మారారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా వ్యవహరిస్తున్నారు. అతి తక్కువ కాలంలో రాజకీయంగా ఎదిగారు. ఎవరి వారే ఎమునా తీరే అన్నట్లు సాగుతోన్న వైసిపిని గాడిలో పెట్టేపనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు తనకు అత్యంత సన్నిహితులతోనే అతితక్కువ మాట్లాడే ఆయన ఇటీవల కాలంలో రాజకీయనేతలు, ప్రజలు, వైసిపి నేతలు, కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. వైసిపి నేతలతోపాటు, వివిధ సంఘాల నేతలు వేమిరెడ్డి ఇంట్లో ప్రత్యక్షమవుతున్నారు. తన వద్దకు ఏ సమస్యతో ఎవరు వచ్చినా కాదనకుండా, పొమ్మనకుండా తనదైన సాయం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆదేశాలతో నెల్లూరు లోకసభ నుండి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ప్రత్యక్ష రాజకీయాలకు సిద్దమైయ్యారు. ప్రస్తుత నెల్లూరు జిల్లా రాజకీయాల్లో కీలకనేతగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తయారయ్యారు. కేవలం రాజకీయాలే కాదు. సామాజిక సేవలోనూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి చాలా ముందుకుపోతున్నారు. విపిఆర్ ట్రస్ట్ పేరుతో చేస్తున్న సేవలు అందరి మన్ననలు పొందుతున్నారు. విపిఆర్ విద్య పేరుతో గోలగమూడి రోడ్డులో కార్పొరేట్ స్థాయిలో పాఠశాల ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు ఇక్కడ అన్ని ఉచితం. ఎలాంటి సిఫార్సులు లేకుండా ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. ఉచిత బస్సు, యూనిఫారం, షూ, నోట్ బుక్స్,




విద్యార్థులకు ఉచితంగా వస్తువులు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు



రక్షితకు రూ 17.50 లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్ అందిస్తోన్న వేమిరెడ్డి

మధ్యాహ్నం భోజనం. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ఉత్తమమైన విద్యార్థులుగా ఇక్కడ నుండి పంపుతున్నారు. అలాగే విపిఆర్ వైద్యం పేరుతో ఆ ప్రాంతంలోనే వైద్యశాల నడుపుతున్నారు. ఆదాయం కోసం కాకుండా నెల్లూరు బ్రాడ్‌ను కాపాడడానికి గొలగమూడి రోడ్డులో విపిఆర్ కన్వేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్‌కు ధీటుగా దీనిని పడుపుతున్నారు. విపిఆర్ శాంతినివాసం పేరుతో గ్రేడెడ్ కమ్యూనిటీ గృహాలు నిర్మించారు. ఇది వ్యాపారంగా కాకుండా, నెల్లూరు కు పేరు తెచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతుంటారు.



వాత్సల్యకు రూ 5 లక్షల చెక్కును అందిస్తోన్న వేమిరెడ్డి దంపతులు

జిల్లా వ్యాపితంగా విపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి అవసరాలు తీర్చడానికి మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఇవే కాకుండా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సతీమణి ప్రశాంతిరెడ్డితో కలిసి అనేక సమాజిక సేవలు చేస్తున్నారు. ప్రతి ఏడాది వీరు జనహిత వాత్సల్య సంస్థకు రూ.5 లక్షల డొనేషన్ అందిస్తున్నారు. ఇటీవల వేమిరెడ్డి నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావుకు ఈ మొత్తం అందించారు. గత 35 సంవత్సరాలుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థికసాయం అందిస్తున్నారని నిర్వాహకులు చెప్పారు. నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదలకు, ముఖ్యంగా దళితులను ఈ సంస్థ అక్కున చేర్చుకుని సేవందిస్తున్నారు.

ఇవే కాకుండా అనేక సంస్థలు, వ్యక్తులు, ఆరోగ్య సరిగా లేని వారికి తమ చేయూత అందిస్తున్నారు.

ఇటీవల కావలి నియోజకవర్గం దగదర్తికి చెందిన శివరామమ్మ కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.17 లక్షల 50 వేల నిధులు మంజూరు చేయించి ఆదుకున్నారు. దగదర్తికి చెందిన యామాల శివరామమ్మ కుమార్తె రక్షిత లివర్ సమస్యతో గత కొన్ని నెలలుగా బాధపడుతోంది. వైద్యం కోసం ఇప్పటికే చాలా ఖర్చు చేశారు. లివర్ ఆపరేషన్‌కు ఇంకా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. వారి కుటుంబానికి అంత ఖర్చు భరించే స్థోమత లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. దాంతో శివరామమ్మ.. కొందరు స్నేహితుల ద్వారా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కలిసి సమస్యను వివరించారు. బాలిక ఆరోగ్య స్థితిపై చలించిన ఆయన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అయ్యే ఖర్చును సిఎం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. ఇచ్చిన మాట తప్పకుండా బాలిక లివర్ ఆపరేషన్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.17 లక్షల 50 వేలను విడుదల చేయించి పెద్ద మనసు చాటుకున్నారు. వీటితోపాటు అధ్యాత్మిక కార్యక్రమాల్లో వేమిరెడ్డి దంపతులు ఉన్నారు. టిడిపి బోర్డులో కీలక వ్యక్తిగా ఉంటూ, నెల్లూరులో టిడిపి అధ్యర్యంలో జరిగే బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రాజకీయం, సామాజిక, ఆధ్యాత్మిక, కార్యక్రమాల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లోనూ మంచి గుర్తింపు తీసుకొస్తుంది.


Veda Vyāsa School
వేదవ్యాస
(Recognised by the Govt.of A.P)
Lecturers Colony, Magunta Lay-out, Nellore. Ph : 2302228, 9849281870
35 EDUCATIONAL EXCELLENCE
BRINGING THE FUTURE TO YOU
IIT/NEET FOUNDATION @ SCHOOL
Galaxy IIT/NEET FOUNDATION
100% STATE, CBSE, ICSE Board Syllabus Coverage.
Special Attention on Maths, Physics, Chemistry & Biology.
IIT / NEET Foundation Material.
Fortnight Tests & Analysis.
Individual Attention on Students.
Doubt Clarification Sessions.


TRAUMA CARE
JOINT CARE
BACK CARE
24 HOURS SERVICE
రఘురామ్ ఆర్థోపెడిక్ సెంటర్
శ్రీ సాయి స్కిన్ కాస్మోటాలజీ క్లినిక్
శంకరాగ్రహారం, సురభిరామయ్య వీధి, నెల్లూరు
ఫోన్: 0861-2325981, 2320311
డా॥ యం.రఘురామయ్య, M.B.B.S., M.S.,(Ortho)
కీళ్ళు, ఎముకలు మరియు నరముల స్పెషలిస్ట్
డా॥ యస్. దేవసేన, M.B.B.S., D.D.,
చర్మవ్యాధుల నిపుణులు


43rd ANNIVERSARY
ప్రజాశక్తికి శుభాకాంక్షలు
ప్రతి అక్షరం
ప్రజల పక్షం
అనే నినాదంతో
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని (ఆర్.ఎస్.)
నెల్లూరు


इंडियनऑयल
భవాని ఫిల్లింగ్ స్టేషన్
ఇండియన్ ఆయిల్ ఆథరైజడ్ డీలర్
ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
500* రూ॥ ఆపైన Petrol పట్టించిన వారికి 1Ltrs engine Oil MRP మీద 50/- Petrol ఉచితం
1500* రూ॥ ఆపైన Petrol (or) Diesel పట్టించిన వారికి 1Ltrs Mineral water bottle ఉచితం
పై ఆఫర్లను సద్వినియోగ పరుచుకోగలరని కోరుచున్నాము
Phone no: 9490810700 పొదలకూరు రోడ్, కోవూరు Phone no: 8096266000
ఇట్లు మేనేజ్‌మెంట్ భవాని ఫిల్లింగ్ స్టేషన్


43 Anniversary
ప్రజాశక్తి కి శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అంటూ..
ప్రతినిత్యం ప్రజల సమస్యల
పరిష్కారం కోసం పనిచేస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక కు విలేకరులకు, సిబ్బందికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
K.BABU AUGUSTUS
CHAIRMAN & MANAGING DIRECTOR
SREA
REAL ESTATES PRIVATE LIMITED
WHERE DREAMS COME TRUE
NELLORE | TIRUPATI | HYDERABAD
8074371007
https://srearealestates.com/


డబుల్ గ్యాలం బీడి
With Best Compliments from..
43
ఘాటు రుచి సువాసన
కమ్మదనానికి
లంగర్ చుట్టలు
BEST LANGAR BRAND CHEROOTS
SAFETY MATCHES
SMOKING KILLS
MFD.BY:M/s.
MD.GHOUSE MOHIADDIN
SAHEB & BROS, NELLORE (A.P.)
PH:0861-2331099


సెల్: 98852 68655
రాజేష్, చిన్నపిల్లల హాస్పిటల్
డా॥ రాజేష్ మాదాల, M.B.B.S., DCH, NALS
పుట్టిన పిల్లలు & చిన్నపిల్లల వైద్య నిపుణులు
రైల్వే ట్రాక్ రోడ్డు, పొగతోట, నెల్లూరు
EMERGENCY 24 HOUR SERVICE
43 శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యల
పరిష్కారానికై అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ రాజేష్ మాదాల, M.B.B.S., DCH., NALS


ధాత్రి గ్రీన్ హోమ్స్
Dhathri Nivas
Padugupadu, Nellore Dist.
ప్రజాశక్తికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SRUJANA
43rd Anniversary
D. Srinivasulu Naidu
9948767716
D. Hari Krishna
9100191777
D. Vijaya Kumar
9848763966


ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
1993లో డా॥ పి.ఎల్. రావు గారి దృఢసంకల్పంతో ప్రారంభమై నేత్ర వైద్యరంగంలో
నూతన ఒరవడితో అత్యాధునిక టెక్నోలజీ, అత్యున్నత ప్రమాణాలతో దిగ్విజయంగా కొనసాగుతున్న
మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్
విజయ ప్రస్థానంలో స్వర్గీయ డా॥ P.L. రావు గారి ఏకైక కుమార్తె - అల్లుడు
డా॥ పి.చిన్మయి - డా॥ జి.విష్ణుతేజ ల చేరికతో
కానున్నది మాడరన్ 'ఐ' హాస్పిటల్ మరింత బలోపేతం.
కీ॥శే॥ Dr. P.L. రావు గారు
వ్యవస్థాపకులు
అరవింద్ 'ఐ' హాస్పిటల్,
మదురైలో విశేష అనుభవం గడించి
మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్‌లో
అడిషనల్ మెడికల్ డైరెక్టర్స్ గా
వైద్యసేవలు అందించనున్న
డా॥ జి.విష్ణుతేజ, డా॥ పి.చిన్మయి లకు
స్వాగత శుభాకాంక్షలు
Dr. Smt. H.Bharathi
Chairperson
Dr. O.Gopalakrishna
Medical Director
Dr. G.Vishnu Teja
M.S., F.A.C.S., FAEH (Aravind - Madurai)
Additional Medical Director
Cataract, Comprehensive, Cornea and Refractive Surgery Services
Dr. P. Chinmayee
M.S., F.I.G.S. (Aravind - Madurai)
Additional Medical Director
Glaucoma and Cataract Consultant
For Appointments, Please Contact : 94942, 0861-2324868
మాడరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్
Dr. P.L. రావు స్ట్రీట్, పొగతోట, నెల్లూరు, ఫోన్: 2306015
మాడరన్ రెటీనా సెంటర్
16-11-99, హోటల్ వెంకట రమణ వెనుక వీధి, పొగతోట, నెల్లూరు


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43rd Anniversary
సమాజశ్రేయస్సు కోసం
నిరంతరంగా అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎన్. సునీల్ కుమార్
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇందుకూరుపేట


శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో
దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
బల్లా హజరత్, ఎ.ఇ.,
ఆర్.డబ్ల్యు.ఎస్., ఇందుకూరు పేట.


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43
ప్రతి అక్షరం - ప్రజల పక్షం వహిస్తూ..
కార్మిక, కర్షక, ఉద్యోగుల సమస్యలపై
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక కు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శిగినం సుబ్రమణ్యం
వైఎస్ఆర్‌సిపి నాయకులు, పల్లిపాలెం, ఇందుకూరుపేట


"వినయేన శోభతే విద్య"
శేషు ఇంగ్లీషు మీడియం హైస్కూలు
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందినది)
బుజబుజ నెల్లూరు, నెల్లూరు - 4, సెల్: 94403 51682
PLAY CLASS to X CLASS
2021-22 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో
శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థుల ప్రభంజనం
43rd Anniversary
ప్రతి అక్షరం ప్రజలపక్షం
అను నినాదంతో
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వ్యాన్, ఆయా సౌకర్యం కలదు.
కరస్పాండెంట్
వి.శేషు, బి.ఎస్‌సి., బి.ఎడ్.,


ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యలను
వెలికితీస్తూ..
ప్రజలను చైతన్యం చేస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు మరియు
విలేకర్లకు 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నాయుడు సురేష్
సర్పంచ్, కుడితిపాలెం గ్రామ పంచాయితీ
ఇందుకూరుపేట మండలం


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43 వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో..
ప్రత్యామ్నాయ పత్రికగా ప్రజలపక్షం వహిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కె.విజయభాస్కర్ రెడ్డి, ఎ.ఇ.ఇ.,
నీటిపారుదలశాఖ, ఇందుకూరుపేట,
మరియు టి.పి.గూడూరు మండలాలు


ప్రజాశక్తికి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజలపక్షం వహిస్తూ..
ప్రజల పక్షాన అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కైలాసం లావణ్య
మండల ఉపాధ్యక్షురాలు
ఇందుకూరుపేట మండలం
కైలాసం శ్రీనివాసులు రెడ్డి
కోవూరు నియోజకవర్గ యువజన విభాగ సభ్యులు
కోవూరు నియోజకవర్గం


ప్రజాశక్తికి శుభాకాంక్షలు
43 వార్షికోత్సవం
ప్రతి అక్షరం - ప్రజల పక్షం !
ప్రతికథనం - ప్రజాగణం !!
ప్రతి క్షణం - ప్రజాసంక్షేమం !!!
ప్రజల పత్రిక ప్రజాశక్తి
43వ వార్షికోత్సవం
సందర్భంగా
ప్రజాశక్తి సిబ్బందికి
మరియు విలేకర్లకు
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మావులూరు శ్రీనివాసులు రెడ్డి
వైసిపి మండల కన్వీనర్
కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, ఇందుకూరుపేట
గూడూరు ప్రభాకర్ రెడ్డి
సీనియర్ నాయకులు
కొమరిక గ్రామం, ఇందుకూరు పేట
బండ్ల జనార్ధన్
వైసిపి గ్రామ కన్వీనర్
కొమరిక గ్రామం, ఇందుకూరుపేట
గూడూరు శివకుమార్ రెడ్డి
వైసిపి రైతు విభాగ అధ్యక్షులు
కొమరిక గ్రామం, ఇందుకూరుపేట

జిల్లాకే ఆదర్శంగా టిపిగూడూరు సొసైటీ..!

చైర్‌పర్సన్ కావల్ రెడ్డి హరిచంద్రా రెడ్డి



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) ప్రగతి బాటలో పురోగమిస్తూ అటు ప్రజలకు, ఇటు రైతులకు ఎనలేని సేవలందిస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోంది. "దేశానికి వెన్నెముక" అని పిలువబడే అన్నదాతలకు రుణాలు మంజూరు చేయడంలోనే కాకుండా,రికవరీలో కూడా ముందంజలో ఉంటూ జిల్లాలో అత్యుత్తమ సహకార సంఘంగా గుర్తింపు పొందుతోంది. తోటపల్లిగూడూరు పిఏసిఎస్ ను జిల్లాకే మోడల్ గా తీర్చిదిద్దుతున్న చైర్పర్సన్ కావల్ రెడ్డి హరిచంద్రా రెడ్డితో ప్రజాశక్తి ఇంటర్వ్యూ...

ప్రశ్న : సొసైటీ మోడల్ కోసం ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తున్నారు ?

జవాబు : రైతులు తీసుకున్న రుణాలు నూరుశాతం వసూలు చేసి ఉత్తమ సొసైటీగా గుర్తింపు కోసం ప్రత్యేక కషి.

ప్రశ్న: రైతుల అభ్యున్నతి కోసం తీసుకుంటున్న చర్యలేవి?

జవాబు: సొసైటీ పరిధిలోని రైతులకు, ప్రజలకు అన్ని రకాల రుణాలు మంజూరు చేయడం.

ప్రశ్న: రైతుల సంక్షేమం కోసం ఇంకేమి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: రైతుల అభ్యున్నతిని దష్టిలో ఉంచుకొని ఫీల్డ్ డెవలప్మెంట్ కోసం రైతులకు షార్ట్ టర్మ్ అదర్స్ (ఎస్టిఒ) వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నాము. ఎస్ఏఓ కింద ఎకరాకు రూ.36 వేల నుంచి రూ.3 లక్షలు వస్తున్నాయి.

ప్రశ్న: రైతుల అభ్యున్నతి కోసం ఇంకేమీ చేస్తున్నారు?

జవాబు : కేవలం 56 పైసల వడ్డీతో బంగారు రుణాలు (వ్యవసాయ) మంజూరు చేస్తున్నా జీరోశాతం రూ. 3 లక్షల లోపు 79 శాతం, రూ. 3-10 లక్షలకు (నాన్ అగ్రి కల్చర్) 10 శాతం వడ్డీతో రుణాలు ఇస్తున్నాం. లాంగ్ టర్మ్ కింద రొయ్యలు, చేపలు చెరువులకు, గొర్రెలు, బండి ఎద్దులు పైప్ లైన్లు రుణాలు మంజూరు చేస్తున్నాం. అంతేకాక రొయ్యలు, చేపల ఫీడ్, సీడ్ నేరుగా కంపెనీల నుంచే అతి సరసమైన ధరలకు ఆక్వా రైతులకు సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఏయే కేటగిరికి సంబంధించి ఎన్ని అకౌంట్లు చేశారు?

జవాబు : సేవింగ్స్ బ్యాంక్ (ఎస్‌బి) కింద 236, ఫిక్స్‌డ్ (ఎఫ్ డి) 20, రికరింగ్ (ఆర్.డి) 43 ఖాతాలు చేయించడం జరిగింది. రెట్టింపు చేస్తాం.

ప్రశ్న:సభ్యులకు ఎటువంటి సౌకర్యాలు అందిస్తున్నారు?

జవాబు : ఫిక్స్‌డ్ డిపాజిట్లు, సేవింగ్స్, బ్యాంకు రుణాల అందజేత వంటి సౌకర్యాలు, ప్రత్యేకించి లాకర్ సదుపాయాలున్నాయి.

ప్రశ్న :టిపి గూడూరు పిఏసిఎ స్ కింద ఎన్ని బ్రాంచిలు ఉన్నా యి?

జవాబు: నాలుగు బ్రాంచిలున్నాయి. కోడూరు, వరిగొండ, సాలిపేట, తోటపల్లిగూడూరు.

ప్రశ్న : ఎంతమంది సభ్యులున్నారు ?

జవాబు: ప్రస్తుతం 3600 మందికి పైగా సభ్యత్వాలు కలిగి ఉన్నారు. రెట్టింపు చేసేందుకు కషి చేస్తున్నా.

ప్రశ్న : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారా ?

జవాబు: ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం.

ప్రశ్న: సొసైటీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది ?

జవాబు: తాను బాధ్యతలు చేపట్టినపుడు రూ.2.20 కోట్ల నష్టాల్లో ఉంది. వ్యవసాయ రుణాల వసూళ్ల పై ప్రత్యేక దష్టి పెట్టడం జరిగింది. దాంతో 2020-2021 నాటికి రూ.13.50 లక్షలు, 2021-2022 ఆర్థిక సంవత్సరానికి రూ.45 లక్షల వంతున రూ.58.50 లక్షలు వసూలు అయ్యాయి. రుణాలు వసూలు కావడంతో పిఏసిఎస్ లాభాల బాటలో రాకెట్ లా దూసుకు పోతోంది.

ప్రశ్న : చైర్పర్సన్‌గా ముఖ్య ఆశయం ఏమిటి?

జవాబు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో పిఏసిఎస్‌ని జిల్లాలోనే ఆదర్శంగా అభి వద్ధి చేస్తా.

ప్రశ్న: సొసైటీ అభివద్ధికి సిబ్బంది సహకరిస్తుందా ?

జవాబు: సిబ్బంది సహకారం భేష్‌గా ఉంది. విధి నిర్వహణలో సిబ్బంది అంకిత భావం ప్రశంసనీయం. సొసైటీ ఇన్‌ఛార్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈదూరు ప్రసాద్, సిబ్బంది సునీల్, కష్ణ, సుబ్బయ్య, వెంకటరమణయ్య అనుభవజ్ఞులు.



అధ్వానంగా పారిశుధ్యం..!

అవస్థల్లో ప్రజలు నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-కొడవలూరు

పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. దీంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన కొడవలూరులో రోడ్డు ఇరువైపులా చెత్తాచెదారంతో ఉంది. ఎక్కడబడితే అక్కడ పేడ దిబ్బలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ నిర్వాహకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో పరిస్థితి కార్మికులు మూడు రోజులకు ఒకసారి కాలువలు కూడా శుభ్రం చేయడంలేదన్నారు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి.ఈ దోమలు కుట్టడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. కనీసం సైడు కాలువల్లో ఆయిల్‌బాల్స్, బ్లీచింగ్, ఫాగింగ్ వంటివి ఉపయోగించడంలేదు. దీంతో దోమలు ఉధృత్తి ఎక్కువగా ఉంటుంది.ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

బాక్స్‌టైప్ బ్రిడ్జికి మోక్షమెప్పుడో..!

ట్రాఫిక్‌తో అవస్థలు

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని టపా తోపు రైల్వే గేట్ వద్ద జరుగుతోన్న బాక్స్ టైప్ బ్యారేజీ పనులు నత్తతో పోటీ పడుతూ సాగుతూ... ఉన్నాయి. ఈ గేటుకున్న అవశ్యకత దష్ట్యా రూ.11 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే శాఖ బాక్స్ టైప్ బ్రిడ్జికి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే పనులు ప్రారంభమయ్యాయని తొలుత సర్వ వేగంగా సాగిన పనులు ఆ తర్వాత పూర్తిగా మందగించాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే బ్రిడ్జి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ఉన్నత అధికారులు ప్రకటించారు. ఆ విధంగానే ఆరంభం శూరత్వం కనపరిచారు. బ్రిడ్జి పనులు దష్ట్యా ఇప్పటికే ఇక్కడున్న రైల్వే గేట్ మూసివేతకు మార్చిలోనే అనుమతి పొందారు. అప్పట్నుంచీ ఆ గేటు మూసి వేయడంతో విడవలూరు, అల్లూరు మండలాలతో పాటు కొడవలూరు మండలంలోని అనేక గ్రామాలకు వెళ్ళ ప్రయాణికులకు రైల్వే గేట్ నుంచి వెళ్లడం ఆరంభించారు. టపా తోపు గేటు మూసివేతతో కొడవలూరు రైల్వే గేటు వద్ద రద్దీ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఈ నెలలో నార్తురాజుపాలెంలో సెంటర్ లైటింగ్ పనులు ఆరంభించారు. ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలోనే బాక్స్ టైప్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తుందన్న భావనతో ప్రయాణికులు దూరమైనప్పటికీ కొడవలూరు నుంచే వెళుతూ వచ్చారు. మరల ఆరంభించినప్పటికీ మందగడుగా సాగుతూ వస్తున్నాయి. విజ్జి నిర్మాణ పనులలో తీవ్ర జాప్యం జరుగుతుందన్న టపా తోపు గేటు తీస్తే ట్రాఫిక్‌కు కొరత ఉపశమనం కలుగుతుందని ఆ దిశగా రైలు యంత్రాంగం చర్యలు తీసుకోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకొని బ్రిడ్జి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేసి ట్రాఫిక్ చిక్కు ముడికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాసేవ చేయడమే రాజకీయం

గూడూరు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

స్వలాభాపేక్ష లేకుండా ప్రజాసేవ చేయడమే రాజకీయం అని నమ్మి 50 ఏళ్ల నుంచి మండల, గ్రామ అభివద్ధికి కషి చేస్తున్నానని అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గతంలో రాజకీయం అంటే సమాజ సేవ, ప్రజాసేవ చేయడమే పరమావధిగా నాయకులు భావించే వారని అన్నారు. నేడు ఆలోచన మరుగున పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థం, ఆధిపత్య పోరుకు నిలయంగా రాజకీయాలు మారిపోవడం సమాజానికి ప్రమాదకరమని అన్నారు.

1970వ దశకంలో నాయకులు ప్రజా సేవ చేసేందుకు పోటీపడేవారని, వారి వ్యవహార శైలి ఆదర్శంగా ఉండేదన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు పొన్నలూరి సీతారామరెడ్డి ప్రభావంతో నేను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. 1976 నుండి సంఘ సేవ కార్యక్రమాల్లో పాల్గొనే వాడినని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ పిలుపుతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో పాల్గొన్న కారణంగా నెల్లూరు నవాబ్ పేట పోలీసు స్టేషన్ వారు నన్ను అరెస్టు చేసి నెల్లూరు సబ్ జైలుకు తరలించారు. మూడు నెలల పాటు జైలు జీవితం గడిపానన్నారు. ఆ సమయంలో నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు నాయకుడు జక్కా వెంకయ్యతో పరిచయమైందని, సమాజ సేవ, రాజకీయాలు అనే అంశాలపై తరచూ చర్చించుకునే వారమని తెలిపారు. పాత తరం నాయకులకు, కొత్త నాయకులకు మధ్య సేవ విషయంలో, ప్రవర్తన విషయంలో, కార్యకర్తల మనోభావాలను గౌరవించడం, వారికి అండగా నిలబడడం వంటి విషయాల్లో నాటికి నేటికి అసలు పొంతనే లేదన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న గూడూరు ప్రభాకర్ రెడ్డి

ఆనాడు కొమరిక గ్రామంలో సమాజసేవ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొన్న తాను 1988లో జిల్లాలోని ఓ బలమైన కుటుంబంపై సర్పంచ్ గా పోటీకి చేసి ఎన్నికైన సందర్భం ఇప్పటికీ గుర్తుందని తెలిపారు. నిరంతరం ప్రజలతో పెనవేసుకున్న బంధమే నన్ను ఆనాడు గెలిపించిందని, ఎన్నికైన నాటినుంచి జెకె రెడ్డి సహకారంతో అన్ని పార్టీల నాయకులతో సంప్రదించి గ్రామాభివద్ధికి పాటుపడ్డానని తెలిపారు. ఒక్క రూపాయి దుర్వినియోగం కాకుండా గ్రామంలోని పేదల కోసం 245 పక్క గహాలను నిర్మించి అందజేయడం జరిగిందని.. దీంతో 1994లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు నా సతీమణిని సర్పంచ్ గా భారీ మెజార్టీతో ఎన్నుకున్నారన్నారు. 1989 నుండి నేటి వరకు పల్లిపాడు గ్రామం హై స్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం నాడు మా సొంత నిధులతో నగదు పురస్కారంతోపాటు, సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామన్నారు. అదేవిధంగా విద్యాభివద్ధికి కొమరిక, ఆదెమ్మ సత్రం, పల్లెపాడు గ్రామాల్లో అవసరమైన హై స్కూల్ భవనాల నిర్మాణానికి వివిధ పార్టీల నాయకులను సంప్రదించి నిధులు సాధించి నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతు కషి చేశానని తెలిపారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజాసేవ పరమావధిగా అభివద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను రాజకీయాలకు అతీతంగా సాధించి మండల, గ్రామ అభివద్ధికి కషి చేశానని, రానున్న కాలంలోనూ ఈ కషి కొనసాగిస్తానన్నారు.

రాజకీయాలను ప్రక్షాళన చేసే బాధ్యతను కొత్త తరం నాయకులు తీసుకోవా లన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు పోవడం ద్వారా రాజకీయాలు ప్రక్షాళన కావడంతోపాటు, సమగ్రాభివద్ధి జరుగుతుందని అన్నారు.




మాజీ ఎంఎల్ఎ జెకెరెడ్డితో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



గూడూరు ప్రభాకర్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తా


సిఎం జగన్మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానిస్తున్న కుటుంబసభ్యులు

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారిస్తామని.తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజాశక్తికి ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యలు వివరించి..వాటి సాధనకు అనునిత్యం పాటు పడుతునని చెప్పారు.

తల్లి,దండ్రులు..సుజాతమ్మ, సుందరరామి రెడ్డి
స్వగ్రామం... వలిపేడు,చిల్లకూరు మండలం.
పుట్టిన..తేదీ జూన్, 26,1972
భార్య పేరు..పర్వతరెడ్డి ప్రవీణ
కుమారుడు..పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి
కుమార్తె.. చంద్రహాస
ప్రాథమిక విద్య.. గూడూరు
హైస్కూల్ విద్య...నెల్లూరు..
నెల్లూరు సర్వోదయా కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పూర్తి చేశారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యా లయంలో ఎంఎస్‌సి మాథ్స్ పూర్తి చేశారు.అనంతరం ఎం.బి.ఎ చేశారు.


చంద్రశేఖర్‌రెడ్డి ఎంఎల్‌సి

1994లో నెల్లూరు విఆర్ కళాశాలలో పార్ట్ టైం అధ్యాపకుడిగా వత్తి జీవితాన్ని ప్రారంభించారు.

1998 లో గురువు గారైన కష్ణా రెడ్డితో కలసి కష్ణ చైతన్య విద్యా సంస్థలను ప్రాభించారు. ప్రస్తుతం వారి కళాశాలల్లో 16 వేల మంది విద్యార్థులు విద్యనందుకుంటున్నారు. కళాశాలలో తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యనందిస్తూ..కొంత మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య నందిస్తున్నారు.. 2019 లో..నెలూరు జిల్లా రెడ్ క్రాస్ శాఖ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి కరోనా కష్ట సమయంలో రెడ్ క్రాస్ ద్వారా ఎంతో మందికి సేవలందించారు. లాక్ డౌన్ సమయంలో రెడ్ క్రాస్స ఆధ్వర్యంలో పేదలు, యాచకులు వలస కార్మికులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో సుమారు 85 వేల మందికి నాణ్యమైన భోజనాలు అందజేశారు. ప్రతిరోజూ బాధితులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ప్లాస్మా సేకరించి ఎంతో మంది కోవిడ్ ప్రబలిన వారికి సరైన సమయంలో ప్లాస్మా అందించి..వారి ప్రాణాలను కాపాడారు.ఇలా రెడ్ క్రాస్ చేసిన సేవలకు నెల్లూరు రెడ్ క్రాస్‌కు దేశవ్యాప్త గుర్తింపు లభించింది.రెడ్ క్రాస్ ద్వారా ఎంతో మందికి ఆక్సిజన్ కాంసెంట్రేటర్స్ , సిలిండర్ సేవలందించారు. కోవిడ్ ఆంక్షలు తొలగిస్తున్న సమయంలో సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసి వలస కూలీలను స్వస్థలాలకు పంపారు.ఇటీవల కాలంలో రెడ్ క్రాస్ ద్వారా 400 మంది వికలాంగులకు కత్రిమ అవయవాలు అమార్చే కార్యక్రమం చేపట్టారు.అంతేకాకుండా రెడ్ క్రాస్ అభివద్ధికి 25 లక్షల రూపాయలను రాష్ట్ర గవర్నర్ కు అందజేసి చంద్రశేఖర్ రెడ్డి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం ఈ ఏడాది మార్చి లో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ గా సంచనల విజయాన్ని అందుకొని.. ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు.మొదటగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి.. మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్స్ ను వారి సర్వీస్ లో (రిటైర్మెంట్ లోపు) ఎప్పుడైనా వాడుకునే విధంగా ఉత్తర్వులను తీసుకువచ్చారు.ప్రయివేట్ పాఠశాలలకు ఉన్న 3 సంవత్సరాల గుర్తింపును 8 సంవత్సరాలకు పెంచారు. ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ఊరట కలిగించారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ అధ్యాపకులకు రెన్యువల్ వేగంగా ఇప్పించడం.. వారి సిపిఎల్ స్ ను



15o5 కు పెంచడం..కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో క్రియా శీలకంగా వ్యవహరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యలు వివరించి..వాటి సాధనకు అనునిత్యం పాటుపడుతున్నారు..ఇటీవల రెండో సారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. చైర్మన్‌గా పాలకమండలి,స్థానిక ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సహాయ, సహకారాలతో రెడ్ క్రాస్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రెడ్ క్రాస్ లో నూతన బ్లడ్ బ్యాంక్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నారు.. ఇటీవల రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్లో 14 కోట్ల రూపాయలతో లీనియర్ యాక్సిలరేటర్ లాంటి అత్యాధునిక కేన్సర్ చికిత్స యంత్రాన్ని, సి టి స్కాన్ మిషన్ను మాజీ టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ప్రారంభింపజేశారు. కేన్సర్ వ్యాధి పట్ల మహిళల్లో అవగాహన కల్పిస్తూ..అతి తక్కువ ఖర్చుతో నెల్లూరు రెడ్ క్రాస్ కేన్సర్ హాస్పిటల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ మరోపక్క..రెడ్ క్రాస్ ఛైర్మెన్ గా ఎనలేని సేవలు అందిస్తూ చంద్రశేఖర్ రెడ్డి సేవాగుణాన్ని చాటుకుంటున్నారు..ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంచి తనం నిజాయతీ,అనుకున్న పనినీ నిరవేర్చ గల సమర్ధతను.. పది మందిని కలుపుకుపోయే ఆయన సమయస్ఫూర్తి ని మెచ్చి వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడి గా నియమించారు.ఇలా ముఖ్య మంత్రి గా తనకిచ్చిన పనినీ బాధ్యత ,అంకితభావం పట్టుదలతో నిర్వహిస్తునారు..మన ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..

కంటి చూపుపై జాగ్రత్తలు వహించాలి:డాక్టర్ భారతి


మోడరన్ ఐ హాస్పిటల్


డాక్టర్ సిహెచ్ భారతి చైర్‌పర్సన్ మోడరన్ గ్రూపు ఐ హాస్పఇటల్

ప్రజాశక్తి-నెల్లూరు

సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. కళ్లను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం. మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లు విటమిన్ల లోపం, **చర వానులకు** అంకితమైన అదే పనిగా చూడడంతో వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు ఎదురవుతున్నాయి జిల్లాలో ప్రతి వంద మందిలో 30 మందికి పైగా నేత్ర సమస్యతో బాధపడుతున్నారు. సాధార ణంగా 40 ఏళ్లు దాటిన

వారిలో మొదలయ్యే అవకాశం ఉన్న

కాలానుకనుగుణంగా మార్పు లలో వయసుతో సంబంధం లేకుండా వస్తు న్నాయి దీనికి ప్రధాన కారణం మానసిక ఒత్తిడి, ఇతర కారణాలతో కంటి రక్తనాళాలు మూసుకు పోవడం. గుండెపోటు,అధిక రక్తపోటు, మధు మేహం, శరీరంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు సిరలు మూసుకు పోతాయి. చిన్నారులు ఎక్కువసేపు ఎలక్ట్రానిక్ స్క్రీన్ చూస్తే వారి కళ్లు ఒత్తిడికి, అలసటకు గురవుతాయి దష్టిలోపం పిల్లల శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. పిల్లలు పెట్టారుగా కూర్చుని కంటికి పుస్తకానికి కనీసం 30 సెంటీమీటర్లు దూరం ఉండేలా చూసు కోవాలి. ఫోన్లు టీవీలు చూడడం తగ్గించడం ఉత్తమం.

కిడ్నీలపై అశ్రద్ధ వహించొద్దు

డాక్టర్ నిశ్చల్ ప్రసాద్‌రెడ్డి, ఎ.ఆర్. కిడ్నీ హాస్పిటల్




డాక్టర్ నిశ్చల్ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

చక్కటి జీవనశైలి ఆహారపు అలవాటులతో కిడ్నీలు భద్రంగా ఉంచుకోవచ్చు శరీర కదలికలు, శ్రమ లేకపోవడం వీటిపై ప్రభావం చూపుతుంది మిగతా వాటిలా కిడ్నీల సమస్య అంత త్వరగా బయటపడదు దాదాపు 50 శాతం దెబ్బతిన్న తర్వాతే ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారు. ఒక్కసారి సమస్య వస్తే శరీరం వ్యాధుల కుప్పగా మారిపోతుంది. కిడ్నీ సమస్య ఐదు దశల్లో ఉంటుంది నాలుగు ఐదు దశల్లో లక్షణాలు బయటపడతాయి. ఐదో దశ బయటపడినప్పుడు ఎంత చికిత్స చేసినా సాధారణ స్థితికి రాలేరు. వీరికి జీవితాంతం డయాలసిస్ చేయాల్సిందే లేదంటే కిడ్నీ మార్పిడి చేయాల్సి వస్తుంది. మూత్రంలో ఇన్ఫెక్షన్ కిడ్నీలో రాళ్లు సమస్య ఉన్నవారు ఈజిఎఫ్ ఆర్ పరీక్ష చేయించుకుంటే సమస్య తెలిసిపోతుంది. ఉప్పు తక్కువ తీసుకోవాలి సిగరెట్ ఆల్కహాల్ మానేయాలి.శరీరంలో పెరుగు, బెర్రీ పండ్లు, జీన్స్ గుమ్మడి విత్తనాలు నువ్వులు రోజు వారి వంటల్లో అల్లం, పసుపు,తప్పనిసరిగా తీసుకోవాలి పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్ బి విటమిన్ డీలు కిడ్నీ సమస్యను దూరం చేస్తాయి.

ఇసుక దోపిడీపై చర్యలు కరువు..!

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని పల్లెపాడు ఇసుక రీచ్ వద్ద అనాధికారికంగా అనుమతుల్లేకపోయినా రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులే కేవలం నామమాత్ర సేవలకు పరిమితమవుతున్నారు. అధికార పార్టీ నేతల అండతో ఇసుక అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. పర్మిషన్లు లేకపోయినా పల్లిపాడు ఇసుక రీచ్ నుండి సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అనేకసార్లు గ్రామస్తులతోపాటు పలు పార్టీల నేతలు ధర్నాలు చేసిన ఇటువంటి ప్రయోజనం లేకుండా వారిపైనే కేసులు నమోదైన సంఘటనలు కోకోల్లలు. సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం దిక్కరించి రీచ్ యాజమాన్యం ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇకనైనా ప్రజల గోడు ప్రభుత్వాలు విని ఇసుక అక్రమ రవాణాలను అరికట్టాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.





ఇసుకను తవ్వుతున్న ప్రొక్లెయిన్

పవన్ ఆశయం కోసం అహర్నిశలు కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆసయా సాధన కోసం అహర్నిశలు కషి చేస్తామని కోవూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ గుడి హరికుమార్ రెడ్డి అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యలను తీరుస్తూ పవన్ కళ్యాణ్ ఆశయా సాధనకు కృషి చేస్తామన్నారు. కొంత మంది రాజకీయ నాయకులు స్వలాభం కోసం పవన్ గురించి అతని ఫ్యాన్స్ గురించి చెడ్డగా ప్రచారం చేస్తున్నారన్నారు. అటువంటి కుటిల రాజకీయాలను ఖండిస్తూ జిల్లాలోని అత్యధిక రక్తదానాలు సేకరించిన వారిలో తమ స్థానం మొదటిది అన్నారు. మరొకవైపు ప్రజా సమస్యలతో సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యర్థుల మాటలను తిప్పికొడుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అబి .మానులు అందరూ జనసైనికులుగా మారి పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు ఒకే తాటిపై నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని అలాంటి వాటిపై రాబోయే రోజుల్లో తీవ్రస్థాయిలో పోరాడుతామని తెలిపారు.



గుప్త నిధుల కోసం ఆరాటం..

నిందితులు అరెస్టు


ప్రజాశక్తి-పొదలకూరు అత్యాశ..ఆర్భాటం.. గుప్తనిధుల నిందితులను పట్టించింది..ఆలస్యంగా నైనా గుప్త నిధులు పురావస్తు శాఖకు చేరాయి..

అత్యాశ.. ఆర్భాటం గుప్త నిధులు దొరికిన విషయాన్ని రహస్యంగా ఉంచి, ఆసొమ్ముతో విలాసంగా జీవిస్తున్న నిందితులను పట్టించింది. ఎట్టకేలకు ఆలస్యంగా నైనా పురావస్తు శాఖకు చెందాల్సిన గుప్తనిధుల సంపద అక్కడికే చేరింది. మండలంలోని చిట్టేపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో చోటు చేసుకున్న ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.

ఎస్‌సి కాలనీకి చెందిన అజిత్, అమర్ అనే యువకులు ఈ ఏడాది మే7వ తేదీన ఆదివారం సరదాగా తమ కాలనీ సమీపంలోని ఓ తిప్ప దగ్గరకు వెళ్లారు. అక్కడ ఓ చెట్టు వద్ద తేనె పట్టును తీసుకోవాలని ఉద్దేశంతో చెట్టు వైపునకు వెళ్లారు. వెళుతున్న దారిలో ఓ పక్కన రాళ్ల మధ్యలో మట్టిలో కప్పుకుపోయిన ఒక చిన్న రాగి వస్తువు కనిపించింది. అదేమిటోనని వెలికి తీశారు. అది ఎప్పుడో పాతకాలంనాటి రాగి చెంబుగా గుర్తించారు. దాన్ని తమ ఇంటికి తీసుకెళ్తూ.. దారి మధ్యలో కనిపించిన తమ కాలనీకే చెందిన వరుణ్ అనే బాలుడిని తమ వెంట తీసుకెళ్లారు. ఇంటి లోపలికి వెళ్లి తలుపు గడియ పెట్టి చూడగా.. అందులో బంగారు నాణాలతోపాటు గొలుసులు, గడియారాలు కనిపించాయి. వాటిని ఫొటో తీయబోతున్న వరుణ్ ను వద్దంటూ బెదిరించారు. అనంతరం దొరికిన చెంబులోని నాణేలను, బంగారు వస్తువులను అజిత్, అమర్ లు తీసుకున్నారు. ఖాళీ అయిన చెంబును చెరువులో పారేయాలంటూ వరుణ్ ను చెరువు వద్దకు పంపించారు. దొరికిన గుప్త నిధుల సొమ్మును అజిత్, అమర్‌లు మాత్రమే పంచుకున్నారు. కొంత భాగాన్ని కూడా చెంబును పారేసిన వరుణ్‌కు ఇవ్వలేదు. అంతేకాకుండా ఈ సొమ్ముతో బంగారు నగలతో పాటు ఓ కారును, ఆటోను కొనుగోలు చేశారు. ఒక్కసారిగా ఆ రెండు కుటుంబాల వారికి ఇంత డబ్బులు రావడం.. జీవన సరళి లో మార్పు రావడంతో.. ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందంటూ కాలనీతో పాటు ఊరంతా చర్చించుకోవడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వరుణ్‌కు చెందిన కుటుంబంలో కూడా ఈ విషయం తెలిసింది. దీంతో వరుణ్ వాళ్ల అక్క గుప్త నిధులు దొరికితే ప్రభుత్వానికి స్వాధీనం చేయాలంటూ అజిత్ అమర్‌ల కుటుంబాలకు సూచించింది. దీంతో వాళ్లు నువ్వేంటి మాకు చెప్పేదంటూ అసభ్యంగా ఆ యువతిని తిట్టారు. దీంతో ఆ యువతి ఆగస్టు 14వ తేదీ నెల్లూరులో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌ను, ఎస్‌పిని కలసి ఫిర్యాదు చేసింది. ఎస్‌పి ఆదేశాలతో పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదు అందిన వారంలోగానే పొదలకూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 21 సవర్ల బంగారు ఆభరణాలు, 280 గ్రామాల పురాతన బంగారు నాణేలు నాలుగు లక్షల నగదు, ఒక జైలో వాహనం, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ట్రెజర్, ట్రోవ్ కేసు నమోదు చేశారు. నెల్లూరు రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు, ఎస్‌ఐ కరీముల్లాలు కేసును దర్యాప్తు చేపట్టి నిందితులను అనతి కాలంలోనే అరెస్టు చేయడంతో పాటు సొమ్మును రికవరీ చేశారు. మూడు నెలల ఆలస్యంగా నైనా ఈ విషయం వెలుగులోకి వచ్చి, పోలీసుల కషితో పురావస్తు శాఖకు చెందాల్సిన ఆస్తి ఆ శాఖకే దక్కినట్లు అయింది.

విజయ పథంలో శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్

విలువలు కలిగిన విద్యకు చిరునామా..
సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయం..
బుజబుజ నెల్లూరుకే ఒక్క ల్యాండ్ మార్క్..


కరస్పాండెంట్ బోనబోయిన ఆదిశేషు


విద్యార్థులతో కరస్పాండెంట్ శేషు

ప్రజాశక్తి-నెల్లూరు
శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 1998లో 128 మంది విద్యార్థులతో పదిమంది ఉపాధ్యాయులతో పూరిపాకలో పురుడు పోసుకుంది. శేష స్కూల్ కరస్పాండెంట్ శేషు తన శ్రమను పెట్టుబడిగా మార్చి అహర్నిశలు కష్టపడి అంచలంచెలుగా ఎదిగి నేడు 750 మంది విద్యార్థులతో 40 మంది ఉపాధ్యాయులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలబడేలా చేశారు. విశాలమైన చెట్ల మధ్య సరస్వతి దేవి ప్రాంగణంలో బుద్ధ భగవానుని సన్నిధిలో ఆశ్రమం పాఠశాలలుగా అలా జరుగుతుంది. ఈ పాఠశాలలో చదివిన చిన్నారులు ఎంతో మంది డాక్టర్లుగా ఇంజినీర్లుగా ఉన్నత స్థాయిలో ఉన్నారు. విద్యార్థుల నడవడిక ప్రతిక్షణం పరిశీలించేం దుకు
వీలుగా ప్రతి క్లాస్ రూమ్ లో సీసీ కెమెరాను అమర్చి వారిని సరిదిద్ది ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలు కూడా లేని విశాలమైన ప్లేగ్రౌండ్ శేష స్కూల్లో ఉంది. ప్రతి ఫ్లోర్ కి మంచి నీటి సౌకర్యం ఉంది. ప్రశాంతత వాతావరణంలో చదువుకున్న ప్రసన్నకుమార్ 2017లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా ప్రతిభ అవార్డు అందుకున్నాడు. ఇన్ ఫైర్ మనక్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికై పల్లవి, షబ్రిన్ , పూర్ణేష్ ,లు శాస్త్ర విజ్ఞానంలో తమ సత్తా చాటారు సింహపురి బాలోత్సవం లో ఏకంగా ఐదు బహుమతులు గెలుచుకుని బహుమతులన్నీ శేష స్కూల్ వే అని కార్పొరేట్ స్కూల్లో చేత అనిపించుకున్న ఘనత శేష స్కూల్ దే. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. 5వ మహాసభలో నత్యాన్ని ప్రదర్శించి పుర ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రాచీన విద్య , రణ విద్యలో పథకాలు సాధించి వీరులు అనిపించుకున్నారు. చిత్రలేఖన పోటీల్లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తెలుగులో 100 పద్యాలు చెప్పి బేష్ అనిపించుకున్నారు. లలితా, ప్రసన్న, హసికలు అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడిన దానికి జెడ్‌లఎఎల్ కార్యక్రమాలు రోజు జరుపుతాయి. ఆరోగ్యంపై అవగాహన పెంచే యోగా కార్యక్రమాలు శారీరక సారిధ్యానికి ,మానసికోల్లాసానికి ఆటలు వ్యాయామం కరాటే నేర్పుతారు. పాఠశాలలో జాతీయ పండుగలతో పాటు సంక్రాంతి సంబరాలు, క్రిస్మస్ వేడుకలు, కష్టాష్టమి, నత్యాలు వైభవంగా జరుపుతారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజు గురువులను ఘనంగా సన్మానిస్తారు. స్త్రీలను గౌరవించడం భారతీయ సాంప్రదాయం కాబట్టి మహిళా దినోత్సవం రోజు మహిళా ఉపాధ్యాయులకు చీరసారే పెట్టి గౌరవిస్తారు. శేష స్కూల్ ఒక క్రమశిక్షణ కలిగిన ఉన్నత ప్రమాణాలు కలిగిన చక్కని విద్యాలయంగా బుజబుజ నెల్లూరులో బాసిల్లుతుంది. అటు కసుమూరు నుంచి ఇటు వైఎస్సార్ నగర్ వరకు చిన్నారులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నారు. పిల్లల విషయంలో దేనికి రాజీ పడకుండా సకల సౌకర్యాలు అందిస్తూ శేష స్కూల్ కాదు శేష కుటుంబం అని ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో అనిపించుకున్న విద్యావేత్త శ్రీ బోనబోయిన ఆదిశేషుగారికి..


సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న విద్యార్థులు




సిసి కెమెరాలు ఏర్పాటు చేయరూ..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
కేసుల ఛేదనలో సిసి కెమెరాలు ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. వాటిని దొంగతనాలు, దోపిడీలు జరిగినప్పుడు అవసరమైనప్పుడు మాత్రమే అధికారులు పట్టించుకుంటున్నారు. మిగిలిన సమయాల్లో వాటి జోలికి వెళ్లడం లేదు. గతంలో ఎలాంటి ఆధారాలు లేని కేసులలో సైతం సీసీ కెమెరాలు పరిష్కారం చూపాయి. నింతుల గుర్తింపులో కీలక పాత్ర వ్యవహరించాయి. పోలీసులకు ఆయుధం లాంటి సీసీ కెమెరాలు నేడు మండలంలో ఎక్కడ కనబడడం లేదు. గతంలో ఒకటి రెండు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నేడు వాటికి పూర్తిగా స్వస్తి పలికారు. దీంతో దొంగతనాలు, దోపిడీలు జరిగితే పోలీసులకు కేసులు ఛేదించడం కష్టతరంగా మారింది. ప్రధాన సెంటర్లు అయినటువంటి మైపాడు సెంటర్, ఆరో మైలు పెట్రోల్ బంకు, మైపాడు బీచ్ వంటి దగ్గర సీసీ కెమెరాలు లేకపోవడం గమనార్హం. దీంతో ఇష్టానుసారంగా అక్రమార్కులు చల్లరేగిపోతున్నారు. ముఖ్యంగా పిల్లల అపహరణ, రోడ్డు ప్రమాదాలు, తగాదాలు లాంటి కేసులు, మిస్టరీ కేసు సైతం సీసీ కెమెరాల ఫుటేజీతో సాధ్యమైన సంగతి గతంలో మనం చూశాం. ఏదేమైనా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

నెరవేరిన 30 ఏళ్ల కల..!

కుడితిపాళెం సర్పంచ్ నాయుడు సురేష్


మత్స్యకారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
గత 30 సంవత్సరాల నుంచి మత్స్యకారా కార్డుల కోసం తమ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లగా నిరీక్షిస్తున్న కల వైసీపీ ప్రభుత్వంలో తాను సర్పంచిగా ఉన్న కాలంలో తమ గ్రామ ప్రజల కల నెరవేరిందని కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్ పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామ ప్రజలు మత్స్యకారులుగా గుర్తించాలని ప్రభుత్వాల తిరగని రోజు లేదని వైసిపి అధికారంలోకి రాగానే కొవూరు శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చొరవతో వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కొండూరు అనిల్ బాబు సహాయంతో తమను మత్స్యకారులుగా గుర్తించి 4 1


నాయుడు సురేష్

బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. వాటికి గాను ఒక సంవత్సరంకు 17 లక్షల నుంచి 18 లక్షల లబ్ధి పొందగా మూడు సంవత్సరాలుగాను 54 నుండి 58 లక్షలు గ్రామస్తులు లబ్ధి పొందారున్నారు. అదేవిధంగా సదరుబాట్లకి ఆయిల్ కార్డులు కూడా మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వంలో అధికారులకు డబ్బులు ఇచ్చిన కానీ పని తాను సర్పంచ్ అయిన నెలలోనే మావులూరు శ్రీనివాసుల రెడ్డి తర్వాత తమకలను సహకారం చేసుకున్నారన్నారు. 169 మంది మత్స్యకారులతో మత్స్యకార సొసైటీ చేయించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదేవిధంగా తమ గ్రామంలో ముసలారెడ్డిపాలెం, ఎస్టీ కాలనీ, కాకర్ల దిబ్బ, ఎస్సీ కాలనీ, చిన్న సంఘం వంటి ప్రాంతాలలో రోడ్డు పనులు పూర్తి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పుడ్డిపాలెం గ్రామంలో ఏడు లక్షల రూపాయలతో సిసి రోడ్లు పూర్తి చేశామన్నారు. తమ గ్రామానికి సంబంధించిన పల్లి పాలెం లో 38 లక్షలతో సైడ్ డ్రైన్లు వేసేమన్నారు. తమ మండల అధ్యక్షుడు మావులురూ శ్రీనివాసులు రెడ్డి సొంత నిధులతో కాలవ మూల కండ్రిగ లో నీటి కోసం 2.5 లక్షలతో బోరు వేయించరన్నారు. అదేవిధంగా కుడితిపాలెం మెయిన్ సెంటర్ లో 3.5 లక్షలతో కాలువకుతూము ఏర్పాటు చేశారన్నారు. తమ గ్రామానికి నీటి ఎద్దడి ఉండడంతో ఎమ్మెల్యే నల్లపురెడ్డి సహాయంతో ఐదు లక్షలతో ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మించామన్నారు. అదేవిధంగా తమ గ్రామానికి కరెంటు అంతరాయం గా ఉండడంతో 33 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదలలో తమగ్రామం పూర్తిగా ఏడు రోజులు పాటు నీటిలో మునిగి అంధకారంలో ఉంటే తమ మండల నాయకుడు మావులూరి శ్రీనివాసులరెడ్డి సహాయంతో పూర్తిగా ఏడు రోజులు పాటు తమ గ్రామ ప్రజలకు భోజనం, నీరుని అందించిన ఘనత తమ నాయకుడికి దొరుకుతుందన్నారు. తమ గ్రామంలో ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నామని, అందుకు కారకులైన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి, మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసుల రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కేబుల్ బ్రిడ్జితో భయం భయం..!


వంతెనను పట్టుకొని వెళుతున్న వృద్ధుడు


శిగినం సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం పల్లిపాలెం గ్రామ ప్రజలు ప్రమాదకర జీవనాన్ని సాగిస్తున్నారు.అక్కడ బకింగ్ హామ్ కాలువపై ఉన్న కేబుల్ బ్రిడ్జితో మత్స్యకారుల్లో భయం నెలకొంది. మత్స్యకారులు భయం ఎందుకు అనుకుంటున్నారా....

గంగపట్నం పల్లిపాలెం వారణ్యా నగర్‌లో మొత్తం 350 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. అక్కడ ఉన్న మత్స్యకారులు అందరూ సముద్రంలో వేటకి వెళ్లి పూట గడుపుకోవాల్సిందే. అంతేకాదు గ్రామం లో మరణించిన వారిని కననం చేయాలన్నా, సముద్రంకి వేటకు వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోనీ కేబుల్ బ్రిడ్జి పై ప్రయాణం చేయాల్సి ఉంది పల్లెపాలెం గ్రామం వరణ్య నగర్ మత్స్యకారులు. గ్రామంలోని బకింగ్ హామ్ కాలువ పై ఉన్న కేబుల్ బ్రిడ్జి శిథిలావస్థలకు చేరుకొని చాలా ప్రమాదకరంగా ఉంది. బకింగ్ హామ్ కాలువపై మత్స్యకారుల కోసం 2003లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం 20 లక్షల రూపాయలతో ఫిషర్స్ నిధులతో బ్రిడ్జి నిర్మించింది. రెండు సంవత్సరాల క్రితం 2020 లో గ్రామానికి చెరువు తెగి పెద్ద ఎత్తున వరద వచ్చి బ్రిడ్జి కొట్టుకుపోయింది. దీంతో గ్రామంలో ఉన్న మత్స్యకారులందరూ తమకు బ్రిడ్జిని నిర్మించాలని అధికారులని నాయకులను వేడుకున్నారు. దాని గురించి పాలకులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడంతో గ్రామస్తులే దాతల సహాయంతో కేబుల్ బ్రిడ్జి నిర్మించుకొని సముద్రంలో వేటను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆ కేబుల్ బ్రిడ్జి తాళ్లు అన్ని తెగిపోవడంతో శిథిలావస్థికి చేరుకొని ప్రమాదకరంగా మారింది. గ్రామస్తులు ప్రమాదకర బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగిస్తూనే ఉన్నారు. దీనిపై గ్రామస్తులు ప్రమాదం జరగక ముందే కాలువ పై బ్రిడ్జి నిర్మించాలంటూ వేడుకుంటున్నారు.

శిగినం సుబ్రహ్మణ్యం
వైసీపీ నాయకులు పల్లెపాలెం


మా గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినది కానీ నీటి సమస్య ఒకటి, రెండవది బ్రిడ్జి సమస్య ఈ రెండు సమస్యలు తీరాయి అంటే గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటారు.

తమ


వంతెనపై నుంచి వెళుతున్న దృశ్యం

గ్రామ అభివృద్ధికై మండల అధ్యక్షుడు మావులూరు శ్రీనివాసులు రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

11వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా


ఎంఎల్ఏకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం



ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేటర్ గోతం.అరుణ బాలకష్ణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో 11వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆ డివిజన్ కార్పొరేటర్ గోతం.అరుణ బాలకష్ణ అన్నారు. డివిజన్లో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని సిసి రోడ్లు,డ్రైయిన్లు,రింగ్ రోడ్డు, చెరుకు తోట పార్కులు చేస్తున్నామన్నారు. అలానే డివిజన్లో ఎక్కడ పారిశుద్ధ్య లోపం లేకుండా చూస్తున్నామన్నారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామన్నారు.డివిజన్ పరిధిలోని పేద ప్రజలకు ఇంటి నివాస స్థలాలు మంజూరు చేయించి పక్కా గహాలు నిర్మాణాలు దగ్గర ఉండి చేస్తున్నా మన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేశామన్నారు.ఇదే విధంగా మున్ముందు వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.వార్డులో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో నాతో భాగంగా సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, మా పార్టీ నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలు మరువలేనివని తెలిపారు.

అభివృద్ధి ప్రదాత మా ఎంఎల్ఏ: కైలాసం


నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం


కైలాసం శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కొత్తూరు గ్రామ అభివృద్ధి ప్రదాత మా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అని వైసిపి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధులను మా ఎమ్మెల్యే సకాలంలో మంజూరు చేయించి మాకు సహకరిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2వ మోడల్ హోమ్ కొత్తూరు జగనన్న కాలనీలో కట్టించి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్.బి.కె ద్వారా సుమారు నలభై లక్షల విలువ చేసే రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. జగనన్న కాలనీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇల్లు 80 శాతం పూర్తయ్యాయన్నారు. వ్యక్తిగత గహాల మంజూరు లోనూ కొత్తూరు గ్రామం అగ్రభాగంలో ఉందని తెలిపారు. కోటి రూపాయల విలువ చేసే దొరువు స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ఎమ్మెల్యే సహకారంతో నిలబెట్టుకున్నామన్నారు. జిజిఎంపి, సచివాలయం, జలజీవన్ మిషన్, ఎంపిపి గ్రాంట్స్, ఇతర గ్రాంట్స్ తో కలిపి సుమారుగా 1.3 కోట్ల నిధులతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్తూరు పాములవారం పాలెం రోడ్డు నిర్మాణ పనులు ఎన్.ఆర్.ఇ.జిఎస్, ఎంపిపి, 14వ ఆర్థిక సంఘం నిధులతో జరుగుతున్నాయని తెలిపారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు, జగనన్న కాలనీ కాంపౌండ్ వాల్ నిర్మాణం, 1.60 కోట్ల రూపాయలతో 2 ఆర్.బి.కెలు, 2 సచివాలయాలు, 2 హెల్త్ సెంటర్ల నిర్మాణంలో ఉన్నాయన్నారు. 33 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా పైపులైన్లు, బోర్ల నిర్మాణం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ప్రోత్సాహంతో మా తల్లి తండ్రులు జ్ఞాపకార్థం గ్రామ సచివాలయం కు 42 అంకణాల స్థలం ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండేందుకు ప్రతిరోజు ఆహారం వండించి అవసరమైన వారికి ప్రతిరోజూ అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్తులోనూ ముందుకు సాగుతామని తెలిపారు.


ఎంఎల్ఏకు స్థల పత్రాలు అందజేస్తున్న కైలాసం శ్రీనివాసులు

మా భవిష్యత్ మీరే..
మళ్ళీ.. మీరే రావాలి...







ప్రజా సంక్షేమం,
అభివృద్ధిలో దేశంలో మీదే
మొదటిస్థానం ..
పేదల స్వంతింటికల నిజం చేసి
లక్షలాదిమంది కళ్ళల్లో
వెలుగులు నింపిన
కృషీవలుడు మీరు ..
నవరత్నాలు అమలు చేస్తూ..
నాలుగేళ్ళుగా నిరుపేదల
దైవంగా నిలిచారు..
మా భవిష్యత్.. మీరే..
మళ్ళీ.. మళ్ళీ.. మీరే రావాలి..
మీరే కావాలి...
మన ప్రియతమ ముఖ్యమంత్రి
శ్రీ వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
శుభాకాంక్షలు



శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు
ఎం.పి. రాజ్యసభ
వై.ఎస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు
విపిఆర్ ఫౌండర్ చైర్మన్, విపిఆర్ ఫౌండేషన్

వై.ఎస్.ఆర్.సి.పి. - నెల్లూరు జిల్లా.